A-201/Fn



THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
OFFICIAL REPORT

Eighteenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 27th June, 1967.

The House met at Half Past Eight of the Clock.

[Mr. Speaker in the Chair]

ORAL ANSWERS TO QUESTIONS.

81—

AMOUNT SPENT ON TELEPHONE BILLS OF MINISTERS

No. 57-Y. Sri K. Ramanatham (Mudinepalli):-Will the hon. the Chief Minister be pleased to State (a) the amount spent on the telephone bills of each Minister during the Financial year 1966-67 and

(b) the expenditure incurred towards travelling charges of each of the Ministers during 1966-67;

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :-(a) A statement showing the amounts spent by each Minister on the telephone bills during the Financial year 1966-67 is placed on the Table of the House.

(b) A statement showing the expenditure incurred by each Minister towards travelling during 1966-67 is placed on the Table of the House.

Statement showing the amounts spent on the telephone bills and the expenditure incurred towards travelling charges of each of the Ministers during 1966-67 placed on the Table of the House.

(VIDE SHORT NOTICE Q. No. 57-Y)

Minister in charge.	Expenditure iucurred during 1966-67 on telephone bills
1.	2.
	Rs. np.
1. Chief Minister	24,242-33
2. Minister (Civil Supplies)	16,238-30

1		2
3.	Minister (Finance & Industries)	10,087-99
4.	Minister (Cultural Affairs)	4,370-50
5.	Minister (Agriculture)	19,171-85
6.	Minister (Home)	6,410-34
7.	Minister (Health & Medical)	11,220-24
8.	Minister (Panchayati Raj)	10,024-60
9.	Minister (Co-operation)	9,684-35
10.	Minister (Public Works)	8,273-57
11.	Minister (Prohibition)	8,971-54
12.	Minister (Law & Prisons)	11,433-65
13.	Minister (Women Welfare)	9,186-95
14.	Miniter (Labour & Transport)	7,485-17
15.	Minister (Education)	12,145-50
16.	Minister (Municipal Administration)	11,106-07
	Total.—	1,80,052-95

Minister in charge.		Expenditure incurred by the Ministers towards travelling charges during 1966-67
1		2
		Rs.-np.
1.	Chief Minister	15,862-44
2.	Minister (Civil Supplies)	6,830-16
3.	Minister (Finance & Industries)	14,606-58
4.	Minister (Cultural Affairs)	3,488-30
5.	Minister (Agriculturel)	10,723-12
6.	Minister (Home)	3,759-30
7.	Minister (Health & Medical)	2,727-79
8.	Minister (Panchayati Raj)	9,745-10
9.	Minister (Co-operation)	8,225-91
10.	Minister (Public Works)	8,953-39
11.	Minister (Prohibition)	8,350-13
12.	Minister (Law & Prisons)	16,420-82
13.	Minister (Women Welfare)	7,796-06
14.	Minister (Labour & Transport)	2,066-11
15.	Minister (Education)	10,667-56
16.	Minister (Municipal Administration)	11,675-08
	Total.	1,41,897-85

(శ్రీ) కె. రామనాధం :— ఎన్నికలలో పెట్టిన ఖర్చు ఎక్కువ అని టెలిఫోన్ బిల్లు, ట్రావెలింగ్ అలవెన్సులు ప్రభుత్వం తమఅధికారం ఉపయోగించుకుని ఎక్కువగా draw చేసారని అనుకుంటున్నారు. దీనికి సమాధానం ఏమి చెబుతారు ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— ఎలక్షన్లకు నామినేషన్లు వేసిన తరువాత tours అన్నీ పైవేటుగానే లెక్క, Wherever Ministers went they met it from their own pockets.

(శ్రీ) కె. రామనాధం :— ప్రత్యేకించి జనవరి, ఫిబ్రవరి నెలల్లో వివరాలు చెప్పగలరా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— నావద్ద లేవు

(శ్రీ) పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— ఈ T. A. వివరాలు చూస్తే Minister for Labour & Transport సంవత్సరానికి రు. 2,066-11 draw చేస్తే Minister for Municipal Administration రు. 11,675-08 లు draw చేసారు.

Mr. Speaker :— What do all these things show ? It shows that the Minister for Municipal Administration is a very active person.

(Laughter)

Sri P. Subbayya :— Compared to the work-load, the Minister for Labour and Transport must have draw more ... . ఈ విధంగా ఎక్కువ draw చేయడానికి personal గా ఏమైనా తీసుకుని draw చేసారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— " Depending upon tours, Sir "— రేట్సు అందరికీ ఒక్కటే.

(శ్రీ) కె. గోవిందరావు (అనకాపల్లి) :—అనేక మంది మంత్రులు అనేక సందర్భాలలో తిరుపతి వెడుతున్నారు. ఆ ఖర్చును స్వంత account లోనికి మార్పించి ఇందులో నుంచి మినహా యిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—భక్తి ఎక్కువైన కొద్ది తిరుపతి ఎక్కువగా పోతూంటారు.

(శ్రీ) జి లచ్చన్న (సోంపేట) :— టెలిఫోన్ విషయంలో పర్సనల్ కాల్సు మంత్రుల పాకెట్ నుంచి bear చేస్తారు అంటున్నారు, అంటే personal phone public Phone రెండు పెట్టారా ? ఒకే ఫోన్ ఉంటే ఏ విధంగా payment చేస్తారు ? రెండవది, ఇక్కడ ముఖ్యమంత్రిగారి T. A. 15 వేలు అయితే Law and Prisons Minister గారు 16 వేలు draw చేసారు, వారు ముఖ్యమంత్రిగారి కంటె active గా తిరుగుతున్నారని అనుకోవచ్చునా ? లేక జైల్సుకు వెళ్లి అక్కడ చూస్తున్నారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— నేను రామనాధంగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ ఎలక్షన్లకు నామినేషన్లు వేసిన తరువాత మంత్రులు చేసే tours అన్నీ

personal account లోనే అని చెప్పాను. టెలిఫోన్ బిల్లు విషయంలో అదేమీ లేదు. ఎలక్షన్ టూర్సు విషయంలోనే చెప్పాను, ఒక చిన్న విషయం, ఢిల్లీ వంటి మరొక చోటికి మినిస్టర్ immediate call పెడితే four times the ordinary rate చేస్తారు. తమకుకూడా తెలుసు. డిల్లీ 9 minites ordinary rate కంటె 12 times లెక్క వేస్తారు.

(శ్రీ జి. లచ్చన్న :— నా ప్రశ్న అదికాదు. ప్రవేటు కాల్సు, పర్సనల్ కాల్సు ఉంటాయా టెలిఫోన్ బిల్లులో, అంతా public account నుంచే draw చేసారని అనుకోవచ్చునా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మంత్రిగారు పని చేసేటప్పుడు ఇది divide చేయడం కష్టం.

Mr. Speaker :— At what stage does he work as Minister and at what stage as ordinary person ?

(No answer)

(శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపురం) :— టెలిఫోన్ బిల్లుపైన టి. ఏ. లపైన మంత్రులు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. వీటిపై గరిష్ట పరిమితి నిర్ణయించడానికి ఆలోచిస్తారా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— గరిష్ఠ పరిమితి ఏమీ లేదు, ఇది పోయిన సంవత్సరం విషయం, ఈ సంవత్సరం ఇందులోకూడా కొంత saving effect చేయాలని మంత్రులకు చెప్పుతున్నాము. సాధ్యమైనంతవరకు తగ్గించే ప్రయత్నం జరుగుతుంది.

(శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :— నామినేషన్లు తరువాత స్వంత ఖర్చులలో tours జరిపాము అన్నారు. అప్పుడు ప్రభుత్వం లేదా, ప్రభుత్వ పనులు లేవా ? స్వంత ఖర్చు ఎట్లా తీసుకున్నారు ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎలక్షన్ టూర్సులో కూడా ప్రభుత్వ పనులు జరుగుతాయి, అయినా నామినేషన్లు వేసిన తరువాత ఏ మినిస్టర్ ఎక్కడకు వెళ్లినా ఆ tours public account కు తీసుకురాకూడదని అనుకున్నాను.

Mr. Speaker :— Governmet seem to have issued a circular also to that effect.

(శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— గౌరవనీయులైన మంత్రులు పెద్ద కార్లలో travel చేయడం వల్ల పెట్రోలు ఎక్కువ ఖర్చు అవుతోంది. మైలేజి ఎక్కువ వచ్చే కార్లను ఉపయోగిస్తారా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— పెట్రోలు ఎక్కువయితే మంత్రికే దండుగ తప్ప ఏమీ లేదు. మంత్రికి మైలుకు ఇంత అని ఇస్తారు. ఆయన బస్సుమీద నైనా వెళ్ళవచ్చు; సైకిలు మీదనైనా వెళ్ళవచ్చు.

మిస్టర్ స్పీకరు :—బస్సుపై వెడితేరాదు—because he has to certify that he has used a car.

(శ్రీ) జి. సి. వెంకన్న (ఉరవకొండ) —ముఖ్యమంత్రి గారు టి. ఎ. తక్కువ ఖర్చు చేయాలి అంటున్నారు. అది మంచి పద్ధతి కాదేమో, ఇప్పటి పరిస్థితులలో టి. ఏ. విషయం పెద్దగా తీసుకోవలసిన అవసరం లేదు. చేయవలసిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. పబ్లిక్ రిప్రజెంటేషన్లు ఇవ్వడానికి సౌకర్యంగా ఉంటుంది. అందువల్ల T. A. పై కట్టడి పెట్టకుండా పనిచేయడమే ముఖ్యం కాబట్టి cut లేకుండా పెడతారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—వెంకన్నగారు చెప్పిన position కూడా కరక్టే. అవసరమైనప్పుడు T. A. తగ్గించుకోవాలని కాదు, కొంచెం rationalise చేసుకుని ఒక జిల్లాకు వెడితే రెండు రోజులుండి పరిస్థితి చూసుకోవాలి, అవసరమైన tours కూడా తగ్గించుకోవాలని కాదు

(శ్రీ) సి. వి. కె. రావు (కాకినాడ) :—ఇందులో కనిపించేది ఏమిటంటే—T. A. కు 142 వేలు కాగా టెలిఫోన్ బిల్లు 180 వేలు పైగా అయినది ఇది కాకుండా మంత్రులు travel చేసేటప్పుడు ప్రతిచోట మంత్రులు ప్రభుత్వానికి సంబంధించిన అనేక టెలిఫోన్లు ఉపయోగిస్తారు యిటువంటి ఖర్చులను పూర్తిగా తగ్గిస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ట్రావెలింగ్ పూర్తిగా తగ్గించడం ఎట్లా—ఆ question arise కాదు. డెమాక్రసీలో మంత్రులు ప్రజల అవసరాలను కనుక్కోవలసి ఉంటుంది. Public ను meet కావలసి ఉంటుంది. ఇవన్నీ మామూలు—inherent in a democracy. అందులో తగ్గించుకోవడ మంటే అవసరాలను చూస్తూ వీలైనంతవరకు కొంచెం rationalise చేయాలని మాత్రమే.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— ఇప్పుడు ప్రజల అవసరాల గురించి మంత్రులు టూరు చేయాలని అంటున్నారు. ఆ టూరులలో ఎందులకు యెక్కువ డబ్బు ఖర్చు అవుతున్నది. ప్రజలకు తిండిలేదని బాధపడుతున్న యీ రోజులలో విందులను తగ్గించడానికి ప్రయత్నంచేస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— విందులకు టూర్సు కు సంబంధంలేదు. విందులు యిచ్చినా తమలాంటివారు యిచ్చేవే ఉంటాయి.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు :— వారు చెప్పవచ్చుకదా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— అదికూడా చెప్పినాము. పబ్లికు డిన్నర్సు. ప్రైవేస్సింగు అయితేతప్ప సాధ్యమైనంతవరకు పబ్లికు డిన్నర్సుకూడా వద్దని చెప్పినాము.

(శ్రీ) పి. వెంకటరెడ్డి (కనిగిరి) :— మా బేబిల్సుమీద కాగితాలు పెట్టబడలేదు.

మిస్టర్ స్పీకర్ :— ప్రక్కవారి దగ్గరనున్నవి చూడండి.

(శ్రీ) పి. గున్నయ్య (పాతపట్నం) :— అధ్యక్షా, పొదుపు సందర్భంలో 10 శాతము తగ్గిస్తున్నందుకు చాలా సంతోషము. మంత్రివర్గం యే దయినా తగ్గించడానికి ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదా ? ఎంతవరకు తగ్గిస్తారో తెలవిస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— తగ్గింపులు, పెంచింపులు అవసరాలనుబట్టి ఉంటాయి.

(శ్రీ) ఎస్. జగన్నాధం (నరసన్నపేట) :— మొన్న ఏప్రిల్లో శ్రీకాకుళం పైరెయిలక్షనుకు మంత్రులు వచ్చిఉన్నారు. సరాసరి హైద్రాబాదునుంచి సొంత ఖర్చులపైన వచ్చినారా ? లేక కొంతవరకు పబ్లికు ఖర్చుమీద వచ్చి ఆ తరువాత సొంత ఖర్చుమీద వచ్చినారేమో చెప్పగలరా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—(శ్రీ)కాకుళం టూరు చేసినప్పుడు ప్రవేటు ఖర్చు అవుతుంది.

(శ్రీ) జి. లచ్చన్న :— శ్రీకాకుళం హద్దువరకు వచ్చింది పబ్లికు ఖర్చని అర్థం చేసుకోవచ్చా ?

(శ్రీ) కె. బ్రహానందరెడ్డి :— లేదు. టూర్సు ప్రోగ్రామ్సులో యిది ప్రయివేటు, యిది పబ్లిక్సు అని వ్రాసిఉంటుంది. ఉదాహరణకు విశాఖపట్టణంలో పబ్లికు పనిఉంటే అంతవరకు పబ్లికు ఖర్చు అని ఉంటుంది. అక్కడనుంచి (శ్రీ)కాకుళంలో యేమి టూరుచేసినా ప్రయివేటు అని ఉంటుంది.

ABOLITION OF CONFIDENTIAL RECORDS

82.

*908 Q : Sri S. Jagannadham : Will hon. the Chief Minister be pleased to state :-

(a) Whether the Government is contemplating to abolish the system of writing confidential Records of Government employees by the Heads of Departments ; and

(b) If so, when ?

Sri K. Brahmananda Reddy :— (a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ) ఎస్. జగన్నాధం :— కాన్ఫిడెన్షియల్సు అన్నవి పూర్వం బ్రిటిషు వారు ప్రవేశపెట్టారు. వారు యీ దేశానికి ప్రొటెక్షన్ కోసం తెలియకు కను కపెట్టారు. కాని డిపార్టమెంటలు హెడ్సు కాన్ఫిడెన్షియల్సు వ్రాయడంవల్ల దగ్గర చుట్టాలకు ప్రొమోషన్సు రావడంకోసం మంచిగా వ్రాస్తూ యితరులకు చెడ్డగా వ్రాస్తారు. కాబట్టి యీ నాటికైనా కాన్ఫిడెన్షియల్సును అబాలిషు చేయడానికి యెందుకు ప్రయత్నం చేయకూడదు ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ అసెంబ్లీలోనే యీ ప్రశ్న చాలాసార్లు వచ్చింది, అన్సరు చేసినాము. కాన్ఫిడెన్షియల్సులో కొంత యేదయినా అభిమా

నాలకు గాని కోపాలకు గాని తావు ఉండే అవకాశం ఉన్నప్పటికినీ మొత్తంపైన assessment of the efficieny of the Officer చేయడానికి ఉపయోగపడుతుంది. జగన్నాధముగారు చెప్పినట్లు యేదయినా ఒక ఆఫీసరు బంధువులపైన స్నేహితుల పైన యింకొకరిపైన వ్రాసినప్పటికీ ఆ ఆఫీసరు అభిప్రాయాన్ని బట్టే కాకుండా యింకా కొంతమంది ఆఫీసర్ల అసెస్మెంటును బట్టి వారియొక్క అసెస్మెంటు తెలుస్తుంది. మొత్తం రికార్డు, యీ కాన్ఫిడెన్షియల్సు మొత్తం చూసుకుంటున్నప్పుడు కొంతవరకు ఆఫీసరుయొక్క పరిస్థితిని తెలుసుకొనడానికి ఉపయోగపడుంది.

(శ్రీ ఎ. మాధవరావు — యాడ్వర్సుగా వ్రాసినప్పుడు షోకాజు నోటీసు యిచ్చి యెన్నప్లనేషను అడుగకుండానే ప్రోమోషన్సు యిచ్చినప్పుడు కాన్ఫిడెన్షియల్సు చూసి యితరులకు ప్రోమోషన్సు యిస్తున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— లేదు. యాడ్వర్సు రిమార్క్సు ఉన్నప్పుడు ఆఫీసరుకు కమ్యూనికేటు చేస్తున్నారు. యెందుకంటే రెక్టిఫై చేసుకొనడానికి అవకాశం ఉంటుంది. పీరియడికుగా ఉండే యెక్సప్లనేషనుకూడా తెలుసుకొనడానికి అవకాశం ఉంటుంది. రెండు విధాలుగా ఉపయోగపడుతుంది.

(శ్రీ ఎ. మాధవరావు :—అట్లా యిచ్చినవి తమ దగ్గర యెన్ని ఉన్నాయో చెప్పగలరా ?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— ఇప్పుడు నా దగ్గర యేమీలేదు. కొన్ని చూశాను. ఫైల్సులో యాడ్వర్సు రిమార్క్సు వ్రాసినప్పుడు కమ్యూనికేటు చేయబడి సమాధానాలు చెప్పినవి చాలా ఉన్నాయి.

(శ్రీ ఎం. వీ. రామచంద్రారెడ్డి (మైదుకూరు) :— కమ్యూనలు బేసిస్తుపైన విక్టిమైజు చేసినట్లు కంప్లయింట్లు వచ్చినవా ? వాటిమీద యేమి చర్య తీసుకున్నారు ?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—స్పెసిఫిక్కుగా క్వశ్చను వేస్తే సమాధానం చెబుతాను.

(శ్రీ సి.వి.కె. రావు:—అధ్యక్షా ! కాన్ఫిడెన్షియల్సు వ్రాయడంలో యెంప్లాయీయొక్క గుణగణాలను అసెస్మెంటు చేసే విధానం అన్నారు. నిజంగా అదే అయితే హర్షించతగ్గదే. అలా లేదు. లోకంలో జరిగేటటువంటి మోసం తొలగించి ఎంప్లాయీసు యొక్క కేపబిలిటీసును అసెస్సు చేసే మరొక సిస్టం ఆలోచించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా లేదా ? మంత్రుల కాన్ఫిడెన్షియల్సును యెవరు వ్రాస్తారు ?

:మిస్టర్ స్పీకర్ :—పబ్లిక్

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—మా యొక్క కాన్ఫిడెన్సు యీ శాసనసభ మాడాలి, పబ్లికు చూడాలి. శాసనసభ అంటే వారే కాదు. మొత్తం శాసన సభ్యులు మాడాలి. ఆఫీసర్సు యొక్క కాన్ఫిడెన్సు గురించి యింకా యేదయినా సి రనీడు. కె. రావుగారు కమిటిపెడితే సజెస్టు చేస్తే చేయండి, ఆలోచిస్తాము.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా. ఆఫీసర్సుకు కాన్ఫిడెన్షియల్సు తీసివేయము అంటున్నారు. కాని ఆఫీసర్సు మీద నానఫిషియల్సు వ్రాయడం బి. డి. వో. పైన సమితి ప్రెసిడెంటు వ్రాయడం అట్లాంటివి కనీసం అదయినా తీసివేసి డిపార్ట్‌మెంటలు హెడ్డు మాత్రమే వ్రాసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తారా? లేకపోతే దానివల్ల చాలా అన్యాయాలు జరుగుతాయి. ఆఫీసర్సు యిండివిడ్యులుగా తన పవర్సును నిర్వహించలేకపోవడం సర్వే సర్వత్రా జరుగుతున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—సర్వే సర్వత్రా యేమీ లేదండి. ఇది ఆలోచించాము. పరిషత్తు కాన్ఫరెన్సులో ఆలోచించాము. కొంచెం సమితులు జిల్లా పరిషత్తులు పనిచేసుకోవాలనుకొన్నప్పుడు వారికి కొంత అధికారాలు కూడా కలిగి ఉండాలి. అందుకని చెప్పి యిది చెప్పబడింది. మేము చూసినంతవరకు నానఫీషియల్సు బ్రహ్మాండంగా యిష్టం వచ్చినట్లు గీకేసినట్లు లేదు. యేదయినా గీకేస్తే ఆఫీసరు యొక్క ఛేవరులో కొంచెం యేదయినా జరిగిందేమోగాని మరీ వ్యతిరేకంగా ఉండదు. యేదయినా ఒక వేళ అటువంటిది ఒకటి రెండు ఉన్నప్పటికి అతని ప్రీవియసు హిస్టరీ ఏమిటి, సంగతి ఏమిటి, తరవాత ఏమిటి, ఎంత వాల్యూ యివ్వవచ్చు ఎంత యివ్వకూడదు అనేది చూస్తారు.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలో నానఫీషియల్సు అఫీషియల్సు మీద వ్రాయడంలో కొంత హోల్డు ఉంచుకొనడానికని చెప్పారు. అసలు కాన్ఫిడెన్షియల్సు వ్రాయడం గురించి యింతకు ముందు వారు చెప్పిన ఒక ఆన్సరులో ఒక ఆఫీసరుకు అసెసు చేయడానికి జాగ్రత్తగా మంచిచెడ్డలు పరిశీలించడానికిగాని హోల్డు పెట్టుకొనడానికి కాదని చెప్పారు. అయినప్పుడు నానఫీషియల్సుకు ఆ బాధ్యత యిచ్చినప్పుడు అసెస్మెంటు కాకుండా హోల్డు పెట్టుకొనడానికి మాత్రమే ఉపయోగపడుతుంది కాబట్టి. రాజకీయాలకు కూడా వినియోగపడే ప్రమాదం ఉంది కాబట్టి దీనిని రద్దుచేయడానికి ఎందుకు ఆలోచించకూడదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆలోచించడం జరిగింది. బాగా చర్చ చేసిన తరువాతనే ఒప్పుకోవడం జరిగింది. యిది ఏదో హోల్డుకోసమని కాదు. ఇప్పుడు ఆయన పనిచేయాలి. సక్రమంగా పనిచేయాలి. సమితి అధ్యక్షునికి బి. డి. వోకి మధ్య అండర్ స్టాండింగు ఉండాలి. కార్యక్రమాలు జరగాలి కదా? కార్యక్రమాలు జరగడానికి యిటువంటివి ఉండడం మంచిది.

శ్రీ కె ఈశ్వరరెడ్డి (పత్తికొండ):—అధ్యక్షా! కలక్టరీల కాన్ఫిడెన్షియల్సు మంత్రులు వస్తున్నారా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—Heads of Departments వారివి జవరలుగా వస్తాయి.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు నాగిరెడ్డిగారు ఒక ఉద్యోగస్థుని పైన పై ఉద్యోగి కాన్ఫిడెన్షియలు వ్రాయవచ్చును నానఫిషియలు వ్రాస్తే అది బాగులేదనిచెప్పారు. ఆ విధముగా చెప్పడం డెమొక్రటిక్కు

సెటప్పులో నానఫిసియల్సును తగ్గించి మాట్లాడినట్లు అవుతుంది. బి. డి. వో. పైన సమితి ప్రెసిడెంటు కాన్ఫిడెన్సియలు వ్రాస్తే దానిని వెరిఫై చేసే విధానం కరెక్టు కాదు. అది తీసివేసి సమితి అధ్యక్షుడే వ్రాసేటట్లు ప్రభుత్వం ఆలోచన చేస్తుందా అని అడుగుతున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— ఇప్పుడు ఆ ఆలోచన లేదు. ఈ ఆలోచన లేదు. ఉన్నదేమోవున్నది.

PUNITIVE POLICE AT THOOKIVAKKAM

83—

*279 Q.— Sri A. Eswara Reddy (Tirupathi):— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the punitive police stationed at Thookivakkam village, Chandragiri taluk, Chittoor district was withdrawn; and

(b) if not the reasons therefore?

Sri K. Brahmananda Reddy:— (a) Yes, Sir.

(b) Does not arise.

(శ్రీ) ఎస్. జగన్నాధం :—అధ్యక్షా, పోలీసుస్టేషన్సులో టెలిఫోను లేక చాల ఇబ్బంది పడుతున్నారు. ప్రతి పోలీసుస్టేషనుకు టెలిఫోను provide చేయడానికి పూనుకొంటారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది punitive police కి సంబంధించిన ప్రశ్న.

Sri G. Sivaiah (Puttur) :—Government have appointed these police. Is it to protect the public or the T. C. Mills? This is very near Tirupathi at Renigunta. We have reports that police have done much injustice. Is it to protect the public from the T.C. Mills Management or the Management from the public.

Sri K. Brahmananda Reddy :—No, Sir, to maintain public peace and tranquillity.

Sri G. Siviah :—There are many complaints from the public that police is supporting the T.C. Mills Management. Has he received them.

Sri K. Brahmananda Reddy: The hon. Member may kindly send them on. There is no reason for police to support out of the way anybody. Their duty is to maintain peace and tranquillity.

ISSUE OF POLICIES BY THE ANDHRA PRADESH LIFE INSURANCE DEPARTMENT

84—

*55 [G] Q.— Sri Ch. Rajeshwara Rao (Siricilla):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Andhra Pradesh Life Insurance Department is not issuing the Policies to the employees regularly and taking a long time;

(b) the number of policies pending issue by the Department for over three months from the date of acceptance of the proposal; and

(c) the steps contemplated by the Department to expedite the policies to the employees?

Sri K. Brahmananda Reddy:— (a) Yes, Sir.

As against the normal of 5000 proposals per annum the Insurance Department got 26155 proposals from 9-6-1965 to end of February, 1967 The Department is not adequately staffed to meet this rush of proposals and hence the delay in issuing the policies.

(b) 18,000

(c) The staff is working overtime and durring the holidays for the quick disposal of cases.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, చాల delay అవుతున్నదని మంత్రిగారు చెబుతున్నారు. ఆ delay ని తగ్గించడానికి staff ని పెంచిస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి .—వారు కష్టపడి పనిచేస్తున్నారు. డిపార్టుమెంటువారు అడిగితే తప్పక consider చేస్తాము.

(శ్రీ) పి. సుబ్బయ్య :—అధ్యక్షా, బడ్జెటు స్పీచ్‌లో రాష్ట్ర జీవిత భీమా పథకములో సాలుసరి ప్రీమియమ్ 7. 70 లక్షలు అని, గడచిన సంవత్సరములో 12, 261 ప్రపోజల్సును వేకరించగలిగారని చెప్పివున్నారు Proposals ఎక్కువ గాపోవడానికి గాని, insure చేయడానికి గాని చాల delay అవుతున్నది. కాబట్టి staff ని అదనముగా నియమించేదానికి పూనుకొంటారా?

Sri K. Brahmananda Reddy.—I have answered previously, Sir. If the department asks for it, certainly we will do it.

†Electricity Grid System Between Andhra And Madras

†86—

*62 Q.— Sri P. Subbaiah:— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the grid system of electricity between Madras and Andhra has materialised ; and

(b) if not, the reasons for the delay?

Sri K. Brahmananda Reddy:— (a) No, Sir;

(b) The delay is mainly due to financial grounds. Little provision that could be made has to be spent on more urgent line between Upper Sileru and Simhachalam.

† Q. No. 85 Not put And Answered. Hence included under Written Answers to Questions

(శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఇదిపోయిన సంవత్సరం చాల చర్చనీయాంశముగా తయారైనది. Leakages ని తగ్గించి electricity ని supply చేయడానికి grid system చాల ఉపయోగపడుతుందని భావించాము Funds కొరత అనేది చూపించకుండా grid systemని తీసుకునివస్తే ఉపయోగముగావుంటుంది. మనకువున్న electricity ని జాగ్రత్తగా consume చేసి రైతాంగానికి ఇవ్వడానికి వీలుంటుంది. నైవేలి పవరు మనకు రావలసిన కోటా గురించి కేంద్రాన్ని అడుగుతామని demand చేస్తామని చెప్పారు. అది ఏమయినదో చెబుతారా?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—అది consider చేశాము. We felt highest priority for upper Sileru, Gazulavaka and Simhachalam. ఇవ్వాలని అనుకొన్నాము, Grid మంచిదే అనుకోండి. ప్రస్తుతానికి sufficient supply వుంది. మందురోజులలో చూడవచ్చు. నైవేలి పవరు విషయము తమకు తెలియనిదికాదు. మన case కేంద్రప్రభుత్వము దగ్గరవుంది వారు ఏమీ చెప్పడంలేదు. Because it is an All-India Project there, that we are entitled to a shared, is obvious.

NAGARJUNASAGAR CANAL

87—

*56 (A) Q.—Sri G. Satyanarayana Rao [Put by Sri P. Subbiah]:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Nagarjunasagar Canal will irrigate the lands of Khammam district;

(b) if so in which year, the said canal would irrigate the lands of Khammam district?

Sri K. Brahmananda Reddy :—(a) Yes, Sir.

(b) This will depend on the funds that could be provided from year to year for expenditure on Nagarjunasagar Canals during IV Plan period.

(శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ రోజు పేపర్సులో నాగార్జునసాగర్ రెండవ దశకు స్వస్తి ....

Mr. Speaker :—The hon. Member may raise the issue under Rule 74. I have also gone through the whole thing. That has nothing to do with us. I have seen the statement of the Public Works Minister of Mysore.

(శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజక్టు alignments మారుతున్నవి. ఎందుకు? రెండవ దశకు అభ్యంతరము వచ్చినది కాబట్టి alignments మారుతున్నవి. ఖమ్మం జిల్లాలోను, కర్నూలు జిల్లాలోని మార్కాపురం, నెల్లూరు జిల్లాలోని పొదిలి, దర్శిప్రాంతాలకు ఈ alignment వల్ల కాల్వలు కుదించబడుతున్నవి అని వార్త వచ్చినది. అది నిజమా?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—ఆ information నాకు ఏమీ లేదు. Canals కు డబ్బు ఎంత provide చేదాము, లేదు అనే విషయము ఖమ్మం జిల్లాకు [illegible]

నంతవరకు బ్లాక్స్ 14, 15, 17, 18, 19, 20, 21 ఇవన్నీ include అయివున్నవా అని క్వశ్చను. అవి include అయివున్నవని చెప్పాను. కుదింపు చేసినట్లు, bits అక్కడక్కడేమైన technical గా re-alignment చేశారేమో కాని మొత్తము పైన re-alignment చేశారనే సమాచారం నాకు లేదు.

(శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, తమరు వచ్చినప్పుడు మెమోరాండము యిచ్చారు. C.Es ని కలుసుకొంటే 10 కోట్లు పొదువు అవుతుందని, తద్వారా వారు shorten చేయడానికి వీలుగా వుందని, re-alignment చేస్తున్నట్లు వార్తలు వచ్చినవి ? అవి నిజమా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Debate లో raise చేస్తే సమాచారము ఏమైనవుంటే తెప్పిస్తాను.

(శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—అధ్యక్షా, మార్కాపురం తాలూకా త్రిపురాంతకం దగ్గరనుంచి గుండ్లకమ్మ దాటవలసిన దానిని, ఈ నాడు వినుకొండ తాలూకా తంగిరాల దగ్గర అలెవెల్సు తీస్తున్నందువల్ల దర్శి తాలూకాలో కనిసము 20 గ్రామాలు, వినుకొండ తాలూకాలో కొన్ని గ్రామాలు, మార్కాపురం తాలూకాలో కొన్ని గ్రామాలు వీటికి ఏమాత్రము నాగార్జునసాగర్ నీరు అందే పరిస్థితి లేదని తెలుస్తున్నది.

Sri K. Brahmananda Reddy :—I will find out, Sir. I will take information and let know the correct information in the matter.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—అధ్యక్షా, Alignment మార్పుచేయడము జరుగుతున్నది. దానికి కారణము డబ్బు లేదని చెబుతున్నారు. Contour canals ని కొన్నిచోట్ల maintain చేసి ....

మిస్టర్ స్పీకర్ :—గోపాలకృష్ణయ్యగారు, ముఖ్యమంత్రిగారికి ఈ విషయము ఏమి తెలిసినట్లులేదు, మీరు debate లో raise చేస్తే ఎక్కడెక్కడ realignement చేయిదలచుకొన్నారో he has promised to get the full information ఎక్కడెక్కడ realignment జరుగుచున్నదో వివరాలు ఇవ్వండి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది question of policy అధ్యక్షా. Details ఇవ్వాలని అన్నారు ఇస్తాము. వివరాలు ఇచ్చేటప్పటికి ఏమి సమస్య వస్తుంది అంటే personal గా ఇది బాగా లేదని అక్కడ చేశారు అని personal influenee పనిచేసినట్లుగా కన్పిస్తుంది ఎక్కువ ప్రాంతము సాగుకావడానికి చేస్తున్నారు అంటే మాకు ఇబ్బంది లేదు. peronal consideration తో alignments జరుగుతున్నవి. అవన్నీ తీసుకుని వస్తే personalities వస్తాయి. Personalities ని తీసుకుని రావడము మాకు ఇష్టము లేదు. ఎక్కువ ఏరియాకు నీరు వచ్చేదానికి ప్రయత్నముచేస్తే చాలు.

Sri K. Brahmananda Reddy :—I will get the correct information and give it to all Members.

(శ్రీ కె. బుచ్చిరాయుడు:— మనదేశంలో ఎక్కడ కరువు వున్నా మన రాష్ట్రం నుండి ధాన్యం సప్లయి చేస్తున్నాము. మన అవసరములు కాకుండా

తరుగు రాష్ట్రాల అవసరాలను కూడా చూస్తున్నాము. కనుక నాగార్జున సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రాజెక్టుగా కాక నేషనల్ ప్రాజెక్టుగా దీనుకోడానికి కేంద్రం మీద ప్రెషర్ తీసుకు రావడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— ఇదివరకే వారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుండి షుమారు 25 కోట్ల రూపాయలు అదనంగా సహాయం చేసిన సంగతి తమకు తెలుసు. ఇప్పుడు కూడా ఈ మూడు సంవత్సరాలలో పూర్తి అయ్యేదానికి మనం వార్మల్‌గా బడ్జెటు ప్రొవిజన్‌లో పెట్టుకొన్నదానికంటే ఎంత డబ్బు కొరత పడుతుందో అది చేస్తే పరిగా ప్లాన్ చేస్తామని, మూడు సంవత్సరాలలో ప్రాజెక్టు మొదటి దశ పూర్తి అయి దాని బెనిఫిటు ఎన్‌జాయ్‌చేయడానికి అవకాశం వుంటుందని రెండు సార్లు ఢిల్లీ వెళ్ళినప్పుడు చెప్పాను. దానిప్రకారం వారికి ఉత్తరం వ్రాశాను. వారి సింపతిటిక్ కన్సిడరేషనులలో వుందని భావిస్తున్నాను.

(శ్రీ) బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి):— నాగార్జునసాగర్ కాలువ నీరు ఈ సంవత్సరం జులై నుండి వదులుతామన్నారు. ఎన్నిపేల ఎకరాలకు నీరు ఇస్తారండి ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— షుమారు 6 లక్షలు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— ముఖ్యమంత్రిగారు బెంగుళూరు వెళ్లి మాట్లాడిన ఉపన్యాసాన్ని ఆధారం చేసుకొని మైసూరు ఇరిగేషను మినిష్టరు ఫస్టు వాటర్ వచ్చేదానికి కూడా మేము అభ్యంతరంగా వున్నామని అప్పుడు చెప్పారు. నిన్న హిందూ పేపర్‌లో ఒక ఇన్ఫర్మేషన్ వచ్చింది.....

Mr Speaker :—He may raise it as a separate issue. He cannot do justice to that during question hour. He may raise it as a separate issue. I will give him whatever time he wants.

Sri Vavilala Gopalakrishnayya:— That is all right, Sir. Thank you very much.

PATTADAR'S PASS BOOK

88—

* 57 (X) Q.—Sri A. Madhava Rao :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether the Government has decided to withdraw the Pattadars' Pass Book and introduce in its place a revised Pass Book called the Land Revenue Pass Book;

(b) the reasons for the delay to supply the revised Pass Book to all ryots in the State at an early date; and

(c) the steps taken by the Government for the speedy supply of the same ?

The Minister for Revenue and Civil Supplies (Sri V.B. Raju):— (a) Yes, Sir.

(b) & (c) Pending formulation of the future land revenue policy of the Government consequent on the judgment of the Supreme Court, invalidating the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision Act 1962, in the month of February 1967 the printing and supply of Land Revenue Pass Books has been held up temporarily. As the Land-Revenue Policy of the Government has since been enunciated, instructions will be issued to the Board of Revenue and the District Collectors to take special steps for the printing and supply of the Pass Books.

(శ్రీ) ఎ. మాధవరావు:— ఇంతకు ముందు పాస్ బుక్సు అడిగితే లేవని అంటున్నారు. జాయింటు పట్టాలుగా వుండి ఎక్స్‌క్లూజివ్ పొజిషను వున్నప్పటికీ అది వ్రాయకుండా పట్టా నెంబరు మాత్రం వేసి ఇస్తున్నారు. ఇట్లా కాకుండా ఎక్స్‌క్లూజివ్ పొజిషను కూడ నోట్ చేయాలని ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా?

(శ్రీ) వి. బి. రాజు:— ఈ విషయంలో ఇదివరకు శాసనసభ్యులు కూర్చుని చర్చించి కొన్ని మార్పులు సూచించారు. 24 లక్షల పుస్తకాలు ప్రింటు చేయబడితే 4 లక్షల పుస్తకాలు పంచబడ్డాయి. మిగిలి 20 లక్షల పుస్తకాలు పంచే ముందు విశ్వనాథంగారు ఇంకా కొందరు గౌరవసభ్యులు కొన్ని మార్పులు చేశారు. పుస్తకం పేరు కూడా పట్టాదార్ పాస్ బుక్కును లాండు రెవెన్యూ పాస్ బుకు అని కూడా మార్చారు. ఆ 20 లక్షల పుస్తకాలు వృధా కాకుండా వాటిపై కాగితం అచ్చు వేయించాలని ఆలోచిస్తున్నాము. మళ్లీ ఇప్పుడు ఇంకా మార్పులు చేయాలంటే ఏమి చేయాలో తెలియడంలేదు.

(శ్రీ) ఎ. మాధవరావు:—జాయింటు పట్టాలో వుండి ఎక్స్‌క్లూజివ్ పొజిషన్ వున్నప్పటికీ అది రికార్డు చేయకుండా జాయింట్ అని వ్రాస్తున్నారు. కనుక అట్లా వ్రాయకూడదని ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా?

(శ్రీ) వి. బి. రాజు:— కాలంలో మార్పు చేయాలంటే ప్రింటు చేయాలి. కాలం మార్చకుండా చేయగల్గితే ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వవచ్చు.

(శ్రీ) ఆర్. సత్యనారాయణ రాజు:— పాస్‌బుక్సు సాలుగైదు సంవత్సరాల నుండి గ్రామాధికారులు రైతాంగానికి సక్రమంగా ఇవ్వడంలేదని అనేక ఫిర్యాదులు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఫలానా తేదీలోగా అందరకూ ఇవ్వకపోతే చర్యలు తీసుకొంటామని గ్రామాధికారులకు ఆదేశాలు పంపిస్తారా?

(శ్రీ) వి. బి. రాజు:— ఇది గ్రామాధికారుల లోపంకాదు. ప్రభుత్వం నుండే, రెవిన్యూ బోర్డు నుండే ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వబడ్డాయి. మార్పు చేయాలి కనుక పుస్తకాలను ఇవ్వడం ఆపాలని ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం వల్లనే అవి ఆపు చేయబడ్డాయి.

ఒక గౌ. సభ్యుడు:— పాస్ బుక్సు ఇచ్చేవరకు అచ్చు రసీదులు ఇస్తామని గత మూడు సంవత్సరాలుగా చెబుతున్నారు. కాని అచ్చు రసీదులు ఇవ్వకుండా సాదాకాగితాల మీద ఇస్తున్నారు. దానిమీద సర్వే నెంబరు కాని, ఎంత చెల్లించేది కాని, ఏ ఫసలికి చెల్లించేది కాని ఏమీ వుండదు. ఇవి ప్రభుత్వ

దృష్టికి వచ్చాయా, లేపు పాస్ బుక్స్ ఇచ్చేటప్పుడు వాటిని కూడా నోటు చేయిస్తారా ?

(శ్రీ వి. బి. రాజు:— కొంపారరి రసీదులు ఇస్తే అవన్నీ పాస్ బుకులో ఎంటర్ అవుతాయి. కొంపారరి రసీదు ఇచ్చినంత మాత్రాన శిస్తు ఇవ్వలేదని కాదు.

ఒక గౌ. సభ్యుడు:— ఈ సంవత్సరం ఇంత చెల్లించాడు అని వుంటుంది కాని అది బకాయో, ఏ సంవత్సరందో ఏమీ వుండదు.

(శ్రీ వి. బి. రాజు :— మా దృష్టికి తెచ్చారు కనుక అవి దృష్టిలో పెట్టుకొంటాము.

(శ్రీ పి. సుబ్బయ్య :— మొట్టమొదట కొంపారరి రసీదులు ఇస్తారు, తరువాత పాస్ బుక్స్‌లో ఎంటర్ చేస్తారు. కాని అది అమలు జరగడంలేదు. ఒక జి. ఓ. కూడా ఇస్యూ చేశారు. పాస్ బుక్స్‌లో రెవెన్యూ ఎంటర్ చేయాలని, చేయకపోతే రెవిన్యూ ఇవ్వనక్కరలేదని, తహశిల్దారుకు తెలియపరిస్తే చాలునని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. అది ఏమైంది ? రెడ్డొచ్చె మొదలెత్తుకోమన్నట్లున్నది.

(శ్రీ వి. బి రాజు :— మొదలెత్తుకోవడంలేదు, రెడ్డి రావడంలేదు. రసీదుల్లో ఏవి ఎంటర్ చేస్తున్నారో, ఏమి చేయడంలేదో అని ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇప్పుడు తీసుకువచ్చారు కనుక్కొంటాను.

(శ్రీ సి. వి. కె. రావు:— రెడ్డొచ్చె మొదలాడు అనే మాట రికార్డు తొలగించాలని కోరుతున్నాను. అది పార్లమెంటరీ కాదు.

Mr. Speaker :— He gets all kinds of doubts.

(శ్రీ జి. సి. వెంకన్న :— జాయింట్ పట్టాలు స్పిల్ట్ చేస్తామన్నారు. అది ఏమి ఆలోచిస్తున్నారు ?

(శ్రీ వి. బి. రాజు :— జాయింట్ పట్టాలు స్పిల్ట్ చేసే కార్యక్రమం మొదలైనది. మూడు సంవత్సరాలలో పూర్తి కావాలని ప్రభుత్వ దృష్టిలో వుంది.

(శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— పాస్ బుక్ ఏర్పాటు చేసినప్పుడు అందులో లాండ్ వాల్యుయేషన్, ఎంకంబ్రెన్స్ నోట్ చేసే ఏర్పాటు చేస్తే అవి బ్యాంకులో ప్రొడ్యూస్ చేసి రైతు డైరెక్టుగా లోన్ తీసుకోటానికి ఉపయోగపడుతుంది కనుక అవి నోట్ చేయటానికి ఆలోచిస్తారా ?

(శ్రీ వి. బి. రాజు :— ఇందులో 24 కాలమ్స్ వున్నాయి. సమయం వుంటే ఆ కాలమ్స్ అన్నీ చదువుతాను. లేకపోతే పాస్ బుక్ ఇక్కడ పెడతాను. కాని సభ్యులు సూచనలిస్తే మార్చడం కష్టం అవుతుంది. ముందు ఇలా పోనిస్తే తరువాత చూసుకోవచ్చు. ముందు మొదలు అయితే మంచిది కాదా.

ఒక గౌ. సభ్యుడు :— జాయింట్ పట్టాల విభజన సందర్భంలో తహసిల్దారు నియమించడం జరిగిందా, జరిగితే ఎప్పుడు పూర్తి అవుతుంది ?

(శ్రీ) వి. బి. రాజు :— మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ఇప్పుడే చెప్పాను.

ఒక గౌ. సభ్యుడు :— తమ స్వలాభం పోతుందని కరణాలు పాస్ బుక్స్‌లో కరెక్ట్‌గా ఫిలప్ చేయకుండా రెఫ్యూజ్ చేస్తున్నట్లు వింటున్నాము. అటువంటివారిపై చర్య తీసుకొంటారా ?

(శ్రీ) వి. బి. రాజు :— అటువంటి ఇష్ఫర్మేషన్ ప్రభుత్వ దృష్టికి రాలేదు.

ఒక గౌ. సభ్యుడు :— జాయింట్ పట్టాలు విభజన చేసి శిస్తువసూలు చేయకపోతే ఏ పట్టేదారు ఎంత చెల్లిస్తున్నాడు అనేదే తెలియదు. నలుగురైదు గురు పట్టేదార్లు వుంటే పాస్‌బుక్ ఎవరికి ఇస్తారో నెంబర్ ఏవిధంగా నోట్‌చేసి వసూలు చేస్తారో తెలియదు. అందుకని .....

మిస్టర్ స్పీకర్ :— అందుకే స్పిల్ట్‌చేసి డివైడ్ చేయాలనుకొంటున్నారు.

(శ్రీ) ఎ. మాధవరావు :— సాదా రసీదులిచ్చి వసూలు చేసిన డబ్బును మునసబులు మిస్‌ఎప్రోప్రియేట్ చేస్తే మాకు సంబంధంలేదంటున్నారు. ఆ విషయం గురించి మంత్రిగారు ఏమైనా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వదలచుకొన్నారా ?

(శ్రీ) వి. బి. రాజు :— మాధవరావుగారు స్పెసిఫిక్‌గా ఏదైనా మాదృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొంటాము.

FREE MOVEMENT OF FOODGRAINS WITHIN THE STATE

89—

*471 Q.— Sri Y. Venkata Rao (Vemur) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

whether the Government propose to abolish all restrictions on the inter district movement of foodgrains and promote free flow within the State while at the same time sealing off the borders of the State completely and very effectively ?

Sri V. B. Raju :—There are restrictions on movement of paddy and rice and their products other than 'husk and bran' from one block to another within the 15 blocks formed for this purpose within the State. Movement of millets and pulses other than Bengal Gram and (Products of Bengal Gram) is free within the State. There is no proposal at the movement to remove the existing restrictions on the movement of paddy and rice within the State.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— 15 బ్లాక్స్ అన్నారు. అవి ఏవో తెలియదు. గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా కలసి ఒక బ్లాకేనా ?

(శ్రీ) వి. బి. రాజు :— గుంటూరు వేరు, నెల్లూరు వేరు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— జిల్లాల్లో ఇంటర్ మోమెంట్ లేదా? రెండు మూడు రకాల చెక్‌పోస్ట్స్ ఒకటి సేల్స్‌టాక్స్ వారిది, రెండు ఫుడ్

క్రైయిన్స్ వారిది. వీరు ప్రతి లారిని, బండిని అవుతున్నారు. దీని విషయం అధికారుల నోటీసుకు తీసుకువచ్చాము. మినిష్టరుగారి దృష్టికి తీసుకువచ్చాము.

(శ్రీ వి. బి. రాజు :— బ్లాక్ లెవల్‌లో ఏమి రిస్ట్రిక్షన్ వుండదు, వుండ కూడదు. ఎక్కడైనావుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే సీరియస్‌గా ఆలో చిస్తాము అని చెప్పడం జరిగింది.

(శ్రీ కె. బుచ్చిరాయుడు :— వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, విశాఖ పట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు తీసుకువెళ్ళేటప్పుడు రెండు మూడు కుంచాలు తీసుకువెళ్లినా రైల్వే పోలీసులు పట్టుకొని వారే తీసుకొంటున్నారు. మన ప్రభుత్వం ఆ రైల్వే పోలీసులు అటువంటి మిస్‌ఫీఫ్ చేయకుండా చూస్తారా ?

(శ్రీ వి. బి. రాజు :— వెస్ట్ గోదావరి నుండి ఈస్ట్ గోదావరికి తీసుకు పోవడానికి వీలులేదు. తమ అవసరం కోసం నెత్తిమీద పెట్టుకొనే చిన్న మూట తీసుకువెడితే ఎవరూ ఆపరూ. ఈస్ట్ గోదావరి, విశాఖపట్టం, శ్రీకాకుళం మధ్యలో ఏమీ ఆటంకాలు లేవు.

(శ్రీ జి. సి. వెంకన్న :— జోన్స్ ఏర్పాటు చేసేటప్పుడు కనీసం రాయల సీమను ఒకే జోన్ చేయవలసిందని మెమొరాండములు ఇచ్చాము. దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచించింది ?

(శ్రీ వి. బి. రాజు :— దీనిపై ప్రభుత్వానికి రిప్రజెంటేషన్స్ వచ్చాయి. వాటిని బాగా పరిశీలించడం జరిగింది. రాయలసీమలోని నాలుగు జిల్లాలను ఒక జోన్‌గా చేయడానికి అభ్యంతరం లేదు కాని బార్డర్ డిస్ట్రిక్ట్స్ కావడం వల్ల అక్కడున్నించి చాలావరకు స్మగుల్ అవుతున్నాయి అనే భయంతో ఇంకా మార్పు చేయడానికి వెనకాముందు అడుతున్నాము.

(శ్రీ సి. సుబ్బారాయుడు (తాడపత్రి) :— రాయలసీమనంతా ఒక జోన్ చేయాలనే రిప్రజెంటేషన్ వచ్చిందన్నారు. అసలు రాయలసీమ జిల్లాలు వడ్లకు, బియ్యానికి తరుగుగా వున్న జిల్లాలు, కర్నూలు జిల్లాలో నంద్యాల తాలుకాలో బస్తా 40 రూపాయలు వుంటే అనంతపురంలో 60 రూపాయలు వుంది. బోర్డర్ దాటి పోతోందంటే గట్టి చర్యలు తీసుకోవాలి కాని ఒక చోట 40 రూ. అమ్మేది మరోచోట 60 రూ. అమ్మితే ఎలా ?

(శ్రీ వి. బి. రాజు :— ధరలలో భేదము వుంది. అనంతపురం జిల్లాలో కొంత ఇబ్బంది వుంది. అనంతపురంకు ప్రత్యేకంగా కృష్ణాజిల్లా నుండి బియ్యం పంపించడం జరుగుచున్నది. బార్డర్ నుండి పోకుండా గట్టి చర్యలు ఎంతగా తీసుకొన్నా నీళ్లు ప్రవహించినట్లు ఎట్లాగో పోతున్నాయి. రాష్ట్రంలో వున్న పరిస్థితి వల్ల కాస్త ఇబ్బందిగా వుంది రాయలసీమ విషయం పునఃపరిశీలన చేస్తాము.

(శ్రీ ఆర్. సుబ్బారెడ్డి (ప్రొద్దుటూరు) :— ప్రొక్యూర్‌మెంటు [illegible] వాడకందార్లు, చిన్న చిన్న వ్యాపారస్థులు తెచ్చుకొన్న బియ్యాన్ని ప్రొక్యూర్ చేస్తునట్లు ఫిర్యాదులు వచ్చాయి. ప్రత్యేకంగా

గ్రెయిన్స్ కాక ఇతర వస్తువులకు సంబంధించి వ్యాపారం చేసే వారి ఇండ్లను తనిఖీ చేసి పోలీసులను వెంటతీసుకువెళ్లి ఇండ్లను సోదా చేయించి స్వాధీనం చేసుకొంటున్నారు. దీనిగురించి ఏమి చెబుతారు?

(శ్రీ) వి. బి. రాజు :— మరల మరల గట్టిగా సమాధానం చెబుతున్నాను. వాడకందారులను, చిన్న చిన్న స్టాకిస్ట్స్‌ను, చిన్న చిన్న ప్రొడ్యూసర్స్‌ను—వీరిని ముట్టుకోకూడదు, అవి పాజిటివ్ గా అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. పరిమితి కంటె ఎక్కువ వున్న ప్రొడ్యూసర్స్, డీలర్స్ నుండి తీసుకోవాలి కాని పరిమితికి లోబడి వున్న వారిని ముట్టుకోకూడదని ప్రభుత్వం తాఖీదులివ్వడం జరిగింది.

(శ్రీ) పి. వెంకటరెడ్డి (కనిగిరి) :— బోర్డర్స్ దాటిపోకుండా కట్టుదిట్టాలు చేసినా మధ్యలో కూడా చెక్‌పోస్టులు పెడుతున్నారు. కావలి, నాయుడుపేట వెల్లూరు దగ్గర మధ్యలో చెక్‌పోస్టులు పెట్టివందువల్ల వారికి కొంత ముట్టచెబితే తప్ప లారిని, బండిని పోనివ్వరు. దీనిని గురించి ఆలోచిస్తారా?

(శ్రీ) వి. బి. రాజు :— సివిల్ సప్లైస్ చెక్‌పోస్టులు డిస్ట్రిక్ట్ మధ్యలో వుండకూడదని ప్రభుత్వ ఆర్డర్ వుంది. ఏ అధికారి అయినా అటువంటిదిపెట్టి బాధ కల్గిస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే గట్టి చర్య తీసుకోబడుతుంది.

(శ్రీ) సి. వి. కె రావు :—ఇంటర్ డిస్ట్రిక్ట్ మూవ్‌మెంటుతో రిస్ట్రిక్షన్స్, ప్రిన్సిపల్స్ చాలా అధ్వాన్నంగా వుండటం వల్ల సర్ ప్లస్ జిల్లాలు డిఫిసిట్ జిల్లాలుగా, డెఫిసిట్ జిల్లాలు బ్లాక్ మార్కెట్ సెంటర్స్‌గా తయారవుతున్నాయి. మంత్రిగారు కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి ఇప్పుడు వున్న ఈ మాడ్ గేమ్ ఆఫ్ రూల్స్‌ను ఆపుదల చేస్తారా లేదాఅని సూటిగా అడుగుతున్నాను, ప్రజల ఇక్కట్లు తీవ్రంగా వున్నాయి కాబట్టి అడుగుతున్నాను.

(శ్రీ) వి. బి. రాజు :— ఈ ఎక్విజిషన్ మంచిది కాదు, మాడ్ గేమ్ కాదు. ఇది ఆహార విషయం. దీన్నిపై ప్రభుత్వ మీద పెద్ద భాద్యత వుంది. మెరకను త్రవ్వి పల్లాన్ని పూడ్చాలి. ఎక్కడి పర్ ప్లస్ వున్నదో అక్కడ్నుంచి తెచ్చి లేని చోట ఇవ్వాలి. విమ్యం తరుగు రాష్ట్రాలకు కూడ పోవలసివుంది. మనకు అక్కడ్నుంచి గోధుమలు, మైలో పిండి వస్తున్నది. ఇవాళ కొత్తగా పెట్టింది కాదు. ఇంకా కొన్ని లోపాలు వుంటున్నాయి. By and large things have been satisfactary in Andhra Pradesh.

(శ్రీ) కె. గోవిందరావు :—ఈస్ట్ గోదావరి నుండి విశాఖపట్టణం, శ్రీకాకుళంకు ఫ్రీ మూవ్‌మెంట్ ఎలౌచేసిన తరువాత రెవెన్యూబోర్డు మెంబరుగారి ధాన్యం అమ్ముడు పోయే వరకూ ఏ గొడవా లేకుండా అది అయినతరువాత అనేక అబ్‌స్ట్రక్షన్స్ కలుగచేస్తున్నారని అనేకసార్లు మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చాము. ఇప్పటికైనా చర్య తీసుకొంటారా?

(శ్రీ) వి. బి. రాజు :— రెవెన్యూబోర్డు మెంబరుగారి విషయం నాకు తెలియదు గోవిందరావుగారు నా దృష్టికి తీసుకురాలేదు, మిగిలిన విషయాల్లో ఇబ్బందులున్నా యన్నారు, అవి పరిశీలన చేస్తాను.

INAM LANDS IN MANNARPOLUR

90—

* 374 Q.—Sri P. Venkata Subbaiah (Sullurpet) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the extent of land shown as inam lands in Mannarpolur village accounts in Sullurpet Taluk, Nellore District to the Endowment Board on 23-11-1937;

(b) the number of inams shown as being owned by Sri Alaghumannar Krishnaswami Temple in the said village;

(c) whether the entire village consists of inams; and

(d) whether there are any other inams there ?

Sri V. B. Raju :—(a) Acs. 44.09 cents.

(b) Twenty two inams.

(c) The answer is in the affirmative.

(d) The answers is in the negative.

NON-AVAILABILITY OF WHEAT AT ONGOLE

91—

* 285 Q.—Sri A. Easwara Reddy :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether wheat is not available at Ongole in Guntur district since two months in open market; and

(b) if so, the reasons therefor?

Sri V. B. Raju :—(a) Wheat was not available in Ongole market only in the month of March 1967 but it was available in April.

(b) The dealer who was appointed for distribution did not lift the stock in March from Guntur.

(శ్రీ పి. సుబ్బయ్య :— మన రాష్ట్రంలోని సర్ప్లస్ యితర రాష్ట్రాలకు పంపుతున్నారు. అలాపంపుతూ మనం ఒక డిమాండ్ పెట్టాము. గోధుమలు మైలో, శనగపప్పు ఎక్కువ కోటా యివ్వమని కేంద్రాన్ని అడిగాము. అది ఏమైంది.

(శ్రీ వి. బి. రాజు :— రెండు లక్షల టన్నులు గోధుమలు మైలో యివ్వాలని అన్నాము. 85 వేల టన్నులు వరకు వచ్చినట్లు లెక్కలుఉన్నాయి. Bengal gram 80 వేలు టన్నులు సప్లయి చేయాలని కోరాము. పది వేల టన్నులు allotment అయింది. Movement సరిగా లేనందున ఆలస్యం అవుతున్నది. పంజాబు రాజస్థాన్ నుంచి Bengal gram రావాలి. నిన్ననే despatch అయినట్లు వచ్చింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఒంగోలులో ఒక నెల కోటా..అది మార్చి నెలది—గోధుమలు యివ్వలేదు. ఆడీలరు తీసుకోలేదు. దీని వలన బ్లాక్ మార్కెటులో ధరలు పెరగడానికి అవకాశం కలుగుతోంది. ఏమి చర్య తీసుకొన్నారు ?.

(శ్రీ) వి. బి. రాజు :— ఆడీలర్‌ను వెంటనే తీసివేసి, అతని లైసెన్సును రద్దు చేయుట జరిగింది.

ఒక గౌరవ సభ్యుడు :— అసలే బియ్యం సరిగా సప్లయి కావడంలేదు. గోధుమలు నెల నుంచి లేదు. అందుచేత ఎక్కువగా గోధుమలు సప్లయి చేయిస్తారా ?

(శ్రీ) వి. బి. రాజు :— ఒక నెలకు పూర్వం కొంత కష్టముగా ఉంది. ఇప్పుడు బాగానేఉంది. ఇప్పుడు మరల సూయజ్ కెనాలు బ్లాకేడ్ అయింది. ఈ నెల మళ్లీ యిబ్బందిగా ఉంటుంది.

SUPPLY OF AMERICAN JOWAR AND RED JOWAR TO ALLUR TALUK

92—

* 358 Q.—Sri D. Govinda Dass (Alur) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

whether the Government will consider to supply American Jowar, and Red Jowar (Milo) at the rate of 200 bags per day for the poor people in Aluru taluk, Kurnool district, in view of the fact that out of a population of one lakh in Aluru Constituency 75% have to purchase the grains for their daily needs?

Sri V. B. Raju :—Milo has been allotted to Kurnool District in April and May 1967. Collector, Kurnool will naturally make arrangements to have it sold in needy areas in Kurnool District.

కర్నూలు జిల్లాకు మైలో ఏప్రిల్, మే నెలలో యివ్వడం జరిగింది. కర్నూలు జిల్లా కలెక్టరు ఆలూరుకు పంపిఉండవచ్చు.

(శ్రీ) డి. గోవిందదాస్ :— అదిఉామ ప్రాంతము. అక్కడ కలెక్టరులేడు. బీద ప్రజలు బాధపడుతున్నారు. ప్రజల కష్టాలు ఆలోచించి, సప్లయిచేశామని గాక, రెండు వందల బస్తాలు అయితేగాని సరిపోదు.

(శ్రీ) వి. బి. రాజు :— ఇప్పుడు కలెక్టరు ఉన్నారు. ఆలూరులో మిల్లెట్సు ఉత్పత్తి ఎక్కువగా ఉంది. 1966-67 పంట చాలా ఎక్కువగాఉంది. ఆలూరు తాలూకాకు పదివేల టన్నులుకావాలి. కాని 69,700 టన్నులు ఉత్పత్తి అయింది. 59 వేల టన్నులు సర్‌ప్లస్ ఉందని అగ్రికల్చరర్ డిపార్టుమెంటు నుంచి వచ్చించి.

(శ్రీ) డి. గోవిందదాస్ :—పండించడానికిఉంది. కొనుగోలుకు మార్కెట్టులో లేదు. ధాన్యం ఉండవచ్చు. అమ్మేవారు ఉండవద్దా ?

(శ్రీ వి. బి. రాజు :— ఈ మా ప్రాంతాల గురించి మొదట ఆలోచించాలి. కర్నూలు జిల్లాకు మే నెలలో వెయ్యి టన్నుల మైలో పంపడం జరిగింది.

ఒక గౌరవ సభ్యుడు :— మా ప్రాంతంలో ఎకరానికి 25, 30 బస్తాలు పండుతున్నది. ఆ జొన్నలు కొనడానికి ఎవరూ రావడంలేదు. మేము సప్లయి చేస్తాము. దాని గురించి మంత్రిగారు ఆలోచిస్తారా ?

(శ్రీ వి. బి. రాజు :— ఇంతవరకు అటువంటి అడ్డంకులు ఉన్నాయి. తెలంగాణా ప్రాంతానికి రావడానికి ఇదివరలో అడ్డంకులు ఉండేవి. ఒక నెల రోజుల క్రితము దానిని తీసివేశాము. తెలంగాణాకు తెప్పించుకోవడానికి అవకాశం ఉంది.

(శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :— ఏజన్సీ ప్రాంతంలో ప్రజలు రెండు రోజులకు ఒకసారి తింటున్నారు. అందుచేత జొన్నలు గోధుమలు ఉచితముగా యివ్వడానికి ఆలోచిస్తారా ?

(శ్రీ వి. బి. రాజు :— అటువంటి కార్యక్రమం యిప్పుడు ఏమిలేదు.

RATION SHOPS IN NALGONDA DISTRICT

93—

* 55-(C) Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) the number of ration shops opened in Nalgonda district during 1966-67;

(b) the number of shops functioning therein;

(c) the number of shops to which ration has been supplied; and

(d) the monthwise quota allotted to Nalgonda district by the Government from the Food Corporation of India?

Sri V. B. Raju :—(a), (b) and (c): There is no statutory rationing in Nalgonda district. There are no ration shops or fair price shops in that district. As it is a non-statutory rationed area, there are 401 grain depots owned and run by licensed dealers including Co-operatives in that district, 74 in the urban areas and 327 in the rural areas. Foodgrains are supplied to these dealers by the Collector, Nalgonda.

(d) The Government allotted the following quotas of rice to Nalgonda district through the Food Corporation of India during the current crop year.

Month.	Quota of rice allotted in tons.
January, 1967.	1,500
February, 1967.	1,000
March, 1967.	1,000

(శ్రీ వి. బి. రాజు :—నల్లగొండ జిల్లాకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉంది. పనత్‌నగర్ గోడౌను నుంచి తీసుకోవచ్చునని చెప్పడం జరిగింది.

ఒక గౌరవ సభ్యుడు :— ధాన్యం సప్లయి కాకపోతే చేస్తామని అంటున్నారు. కాని వెయ్యి టన్నులు వ్రాస్తే మూడు వందల టన్నులు సప్లయి చేయడం జరుగుతోంది. కనీసం వరంగల్లు, ఖమ్మం నల్లగొండ జిల్లాలను ఒక జోన్‌గా చేస్తారా ?

(శ్రీ) వి. బి. రాజు :— అధ్యక్షా ! నాకు తెలిసిన వెంటనే, సనత్‌నగర్ గోడౌను నుంచి తీసుకోవచ్చునని కలెక్టరుకు చెప్పడం జరిగింది.

CHECK-POST AT PUNGANUR

94—

* 57 (T) Q.— Sri T. C. Rajan (Palamaner) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

whether Government has any proposal to remove the check-post which is existing in the heart of Punganur town as it is causing much inconvenience to ryots who are having land under Pungamma tank, because this check-post is just on the tank bund and the ryots who are living in Nanasahebpet are put to much inconvenience to transport their produce which they they use to get from their own land?

Sri V. B. Raju :— No, Sir.

(శ్రీ) టి. సి. రాజన్ :— ఈ చెక్ పోస్టు. పుంగనూరు పట్టణం మధ్యలో ఉన్నది. చిత్తూరు జిల్లా మధ్యలో ఉండకూడదని మంత్రిగారు చెప్పారు. ఇది పుంగనూరుపట్టణం మధ్యలోఉన్నది. అందుచేత ఈ Check Post ను తీసివేస్తారా ? తీసివేయుట అవసరం. రైతులు అక్కడ నుంచి ఏమితీసుకొని పోవలెనన్న కష్టపడుతున్నారు. ధాన్యం తీసుకొనిపోవలెనన్నా ఆ Check Post ద్వారా తీసుకొనిపోవాలి. దీని గురించి మంత్రిగారు ఆలోచిస్తారా ?

(శ్రీ) వి. బి. రాజు :—అధ్యక్షా ! నేను యిందాక మనవి చేసాను. అది border దగ్గర వున్నది. ఆ border దగ్గర వున్నందువల్ల check post విధిలేక పెట్టవలసి వచ్చింది

(శ్రీ) టి. సి. రాజన్ :— అది border కాదు అధ్యక్షా. Border లో రెండు check posts వున్నాయి యిది కాకుండా. 12 మైళ్ళు అవుతుందండి అక్కడ నుంచి. Border లో కూడా check post వున్నది.

(శ్రీ) వి. బి. రాజు :— అధ్యక్షా ! Border కు 12 మైళ్ళ దూరం smuggler కు పెద్ద దూరం కూడా కాదు. ఈ smugglerకు మొదట హైదరాబాదు నుంచి chase చేయవలసి వుంటుంది. చాలా యిబ్బందులు వున్నాయి. కొత్తగా యిబ్బందులు వున్న మాట నిజమేను. ఇవి అన్ని కూడా—Border Check posts—విషయంలో పునరాలోచన జరుగుతున్నది. ఇందాక ఒక సభ్యులు చెప్పినట్లు వేరే వేరే.....

మిస్టర్ స్పీకర్ :—Place ఏమైనా Change చేయడానికి వీలావుంటుందేమో.

(శ్రీ) వి. బి. రాజు :—అదే నేనూ ఆనుకొనుచున్నది.

(శ్రీ) టి. సి. రాజన్ :—అది town మధ్యలో వున్నది అధ్యక్షా !

I. T. I. For Girls in Chittoor District

95—

* 388 Q.— Sri T. C. Rajan :— Will the hon. Minister for Information, Public Relations and Labour be pleased to state:

(a) whether there is any proposal with the Government to start Industrial Training Institute for girls in Chittoor district; and

(b) if so, when?

The Minister for Information Public Relations and Labour (Sri Konda Lakshman Bapuji) :— (a) No. Sir.

(b) Does not arise.

(ఎ) లేదండి.

(బి) ఉద్భవించదండి.

(శ్రీ) టి. సి. రాజన్ :— అధ్యక్షా ! S. S. L. C. fail అయిన వాళ్ళు, pass అయిన అమ్మాయిలు వున్నారే వారికి ఒక్క teacher course తప్పితే వేరే విధానం అంటూ ఏమీ లేదు. ఆ మాదిరి Industrial Training School అయినా పెడితే వారికి కొంత, స్వయంగా బ్రతకడానికి వీలు వుంటుంది కాబట్టి ఆ ఆలోచన ప్రభుత్వం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కొండాలక్ష్మణ్ బాపూజీ :— I.T.Is girls కొరకు వుండాలనే అభిప్రాయం గవర్నమెంటుకు కూడా వున్నదండి. కాని ఆ proposal యిప్పుడు ఏమీ లేదు.

Khadi Board

96—

* 924 Q.— S. Jagannadham :— Will the hon. Minister for Industries be pleased to state:

(a) the panel of names of the Khadi Board;

(b) the name of the Chairman of the Board; and

(c) what is the basis for such appointment?

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :— (a) (b) The following are the names of the Chairman and Members of the Andhra Pradesh Khadi and Village Industries Board.

(1)	Sri Bhattam Sreeramamurthy.	Chairman.
(2)	Sri P. V. Rajeswar Rao,	Member.
(3)	Sri Nooti Radhakrishniah Chetty.	,,
(4)	Sr D. Sreerama Reddy.	,,
(5)	Financial Advisor (Industries)	,,

(6) Additional Director of Industries (Rural) ,,

(7) Sri Sanda Narayanappa. Member-Secretary.

(c) The Chairman and members of the Andhra Pradesh Khadi and Village Industries Board are appointed in exercise of the powers conferred under Section 3 of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1948 as amended by the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Act, 1962.

శ్రీ ఎస్. జగన్నాధం :—అధ్యక్షా ! ఈ Boardలో యింకా legal advisors and chartered accountants యింకా అటువంటి employees ఏమైనా వున్నారాండి ? వుంటే ఎవర్ని వేసారు ? ఏ basis మీద వేశారు ? వారి remuneration ఏమైనా వున్నదా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :— Legal advisers కు సంబంధించిన భోగట్టా లేదు అధ్యక్షా ! వారు ప్రత్యేకంగా అడిగితే చెబుతాను. ప్రత్యేకం Constitution of the Board అడిగారు. I will have to find out and give.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా ! The basis of such appointment అంటే వారు యేదో ఒక memo చదివారు. ఆ memo. లో కాంగ్రెసు పార్టీ తరఫున ఎన్నికల్లో ఓడిపోయిన వాళ్ళను మాత్రమే దాంట్లో appoint చేయాలని ఏమైనా rule వున్నదాండి ?

మిస్టర్ స్పీకర్ :—ఎన్నికల్లో ఓడి పోయిన వాళ్ళు దేనికీ పనికిరారనా మీ ఉద్దేశం.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :—అధ్యక్షా, చాలా రోజుల నుండి తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామోద్యోగులు అందరూ సమ్మె చేస్తున్నారు. ఇందులో పటేల్ పట్వారీలే కాకుండా గ్రామాలలో పని చేస్తున్నటువంటి సుముఖరీలు అనబడేవారు ఉన్నారు. అటువంటివారు ప్రతి గ్రామంలో 6, 7, 10 మంది వరకు ఉంటారు. వారంతా సమ్మె చేస్తున్నారు. వారి కోర్కెలు ఏమిటో, అవి ఎంతవరకు న్యాయసమ్మతమైనవో నేను తిరిగి మీ దృష్టికి తేవలసిన అవసరం లేదు. వాస్తవ పరిస్థితి ఏమిటంటే యీనాడు మొత్తం గ్రామాలలో ఒక విధంగా పరిపాలన-గ్రామ స్థాయిలో నిల్చిపోవటం, స్థంభించిపోవటం జరిగింది. గ్రామాలలో రైతులు పటేల్ పట్వారీలవద్ద తమకు అవసరమైన రికార్డ్స్ సేకరించే విషయంలోగాని, ఇంకా ఇతర సహాయాలు పొందవలసిన విషయంలోగాని, వాటిని వారు నిరాకరిస్తున్నారు. ఈ వతందారీ సిస్టమ్ గురించి ఏదో ఒక నిర్ణయం చేయాలని మేము చాలా కాలంనుండి చెబుతున్నాము. మనమంతాకూడ దానిని గురించి ఆలోచిస్తున్నాము. సుప్రీమ్ కోర్టు నిర్ణయం దృష్ట్యా యీ హెరిడిటరీ సిస్టమ్ వనికిరాదనేది మనకందరకూ తెల్సున్నది. అది చాలా వాస్తవమైనది. అందులో సాంఘికన్యాయంకూడ ఉంది. అయితే ఇంతకుముందే చాలాకాలం క్రిందట 53, 54 సం. ఆ ప్రాంతంలో ఇప్పటి రెవిన్యూ మినిస్టర్ గారే అపుడు ఒక చిత్తు చట్టాన్ని యీ వతందారీ సిస్టమును

అబాలిష్ చేస్తూ గ్రామీణ పద్ధతిలో ఈ విలేజ్ ఆఫీసర్స్ సిస్టమ్‌ను కొత్త పద్ధతిలో నడిపించటానికి తయారు చేసినట్లు జ్ఞాపకం. ఈ పటంచారీ సిస్టమ్‌వల్ల, యీ హెరిడిటరీ సిస్టమ్‌వల్ల గ్రామాలలో కొంత వెస్టెడ్ ఇంటరెస్ట్ పాతుకొనిపోవటం వల్ల గ్రామాలలో రైతులకు, ప్రజలకు న్యాయం జరగకుండా ఉండటం అందరికి తెలుసు. ప్రభుత్వం ఆ సిస్టమ్ ఎబాలిష్ చేసి, దాని స్థానే ఒక డెమాక్రటిక్ ఇన్‌స్టిట్యూషనో ఒక సర్వీసు సిస్టమో ఏర్పాటుచేసి, దానిద్వారా గ్రామస్థాయిలో ప్రభుత్వం పరిపాలన ఇంప్రూవ్ చేసే ప్రయత్నం చేస్తుందా అంటే అందుకు స్టెప్స్ ప్రభుత్వం తీసుకోవటంలేదు. ఈ పటందారీ సిస్టమ్‌ను అట్లాగే కంటిన్యూ చేస్తున్నది. ఒక పటందారు చనిపోయిన తర్వాత అతని కొడుకులకు పటనులు సంక్రమించటం అన్నదికూడ ఇపుడు నిల్చిపోయింది. ఆ గ్రామాలలో ప్రభుత్వం వేరే ఉద్యోగస్థులను నియమిస్తున్నది. ఆ ఉద్యోగులను ప్రభుత్వం మింజానిబ్ సర్కార్ అంటారు. వారికి ఇచ్చే జీతం ఎక్కువ. కాని యీ పటంచార్లకు ఇచ్చే జీతం తక్కువ. దీనివల్ల అనేక ఎనామలీస్ రావటంవల్ల గ్రామాలలో ఒక పద్ధతి లేకుండాపోవటం జరుగుతున్నది. ఈ సిస్టమ్ ఎపుడు మారుస్తారు? ఎపుడు దీనిని పునర్‌వ్యవస్థీకరించి గ్రామాలలో రైతులకు ప్రజలకు నవ్యమైన ఏర్పాట్లు చేస్తారనే విషయం ప్రజలందరిని ఆకర్షిస్తోంది. ఈ పరిస్థితిలో జీతాల సమస్య కూడ ఉంది. అనేక వ్యత్యాసాలు జీతాల్లో వస్తున్నాయి. వారి భవిష్యత్ గురించి ఒకటి నిర్ణయించాలి. వారికి జీతాలు ఎట్లా ఇస్తారు? అసలు ఇస్తారా, ఇవ్వరా? ఇవన్నీ ఫ్యూడల్‌గా తేల్చుకోవటంవల్ల గ్రామస్థాయిలో పరిపాలనకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. అనేక ఇతర అవకతవకలవల్ల గ్రామ పరిపాలన మీద ప్రజలకు విశ్వాసం లేకుండా ఉంది. గ్రామ పరిపాలనలో తాము భాగ స్వాములమని అందులో తమ పాత్ర నిర్వహించాలనే విశ్వాసాన్నికూడ ప్రజలు కోల్పోతున్నారు. ఈ పటందారీ సిస్టమ్ సమస్యను ఒకసారి అంతిమంగా పరిష్కారం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. అందులో కొంత పైకాన్షియల్ కమిట్‌మెంట్ ఉంటే, సాధకబాధకాలు ఉంటే అవన్నీ జాగ్రత్తగా ఆలోచించి చేయవచ్చును. ఏ పద్ధతిన పరిష్కారం చేస్తాము ఎన్ని instalments పెడతాము అనేది ఆలోచించాలి. అసలు అది లేకుండా చేసే పద్ధతి ఏమైన ఉంటే మాకేమి అభ్యంతరము లేదు. అది చాల అవసరం కూడ. ప్రభుత్వం ఎలాటి నిర్ణయం లేకుండా, ఈ పద్ధతిని కొనసాగించడం వల్ల మున్సూరులు, సింకోలుగా ఉన్న చిన్న ఉద్యోగులు జీతాలు లేకుండా బాధపడుతున్నారు. Administration సాగక పోవడం వల్ల సామాన్య రైతుకు బాధగా ఉన్నది. పటందారులు కూడ మేము ఉన్నామా, పోయినామా, మా గతి ఏమిటి అనే గందరగోళంలో ఉన్నారు. ఇన్ని విధాలుగా ఈ గందరగోళాన్ని యిలాగా

వ్యాపింప చేయడానికి ప్రభుత్వం దోహదం చేయకుండా దీనిని అంతిమంగా పరిష్కారం చేయడానికి పెంటనే ఒక నిర్ణయం చేసుకోవాలి. Democratic administration కు యిది పునాది. ఈ పునాది స్థాయిని సవ్యంగా పునర్వ్యవస్థీకరించక పోయినట్లయితే పై structures అన్నీ నిష్ఫలం అవుతాయని మళ్ళీ ఒకసారి నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, తెలంగాణా రీజియన్‌లో వతందారులు ఏప్రిల్ 11 వ తేదీ నుంచి సమ్మెచేస్తున్నారు. They are on pen down strike. వారి సంస్థయొక్క ప్రతినిధులను జూన్ 15 వ తేదీన ఆహ్వానించి నేను వారితో చర్చలు జరిపాను. నిన్నకూడ సుదీర్ఘమైన చర్చలు జరిగినాయి. వారు సమ్మె చేయక ముందు వారి కోరికలు ఈ విధంగా తెలియజేశారు.

(1) That immediate decision on the abolition or otherwise of the vatandari system should be taken; if the vatandari system is abolished, they may be paid compensation.

(2) That the responsibilities of vatandars may be consolidated and codified.

(3) That the scale remuneration on land revenue may be increased.

(4) That the neeradies and setsendhis be paid a consolidated remuneration of Rs. 50 per month.

(5) That the scale remuneration should be paid consequent on the striking down by the Supreme Court of the Additional Assessment Act.

(6) That they may be paid additional remuneration for the special work arising out of the Supreme Court's Judgement striking down the Additional Assessment Act.

(7) That the pay of village munsiffs in Bhadrachalam taluk of Khammam district should be enhanced;

(8) That a Joint Staff Council at State level should be formed for village officers.

ఈ 8 కోరికలు తీర్చక పోయినట్లయితే సమ్మె చేస్తాము అని చెప్పారు. సమ్మె చేస్తూ ఉన్నారు. దీనికి చాల సుదీర్ఘమైన చరిత్ర ఉన్నది. 1960 లో ఆంధ్ర ప్రాంతంలో గ్రామ ఉద్యోగుల నియామకం విషయంలో వంశ పారంపరంగా వచ్చే పద్ధతి constitution కు విరుద్ధం అని కోర్టు తీర్పునం అయిన తరువాత ప్రభుత్వం ఒకనిర్ణయం తీసుకున్నది. తెలంగాణాలో కూడ వతందారీ system ఉన్నచోట hereditary పద్ధతి ఉండడానికి వీలులేదు అని, అది Law యొక్క opinion తీసుకొని, అధికారులకు ఉత్తర్వులు యిచ్చినది. భవిష్యత్

లో ఎక్కడైనా గాని స్థానం ఖాళీ అయినట్లయితే దానిని temporary గా పర్చాటు చేయవలసిందే గాని permanent గా చేయవద్దు అని కొన్ని ఆర్డర్లు కలెక్టరులకు యివ్వబడ్డాయి. ఆంధ్రప్రాంతంలోఉన్న ఒక case మీద Supreme Court Judgement వచ్చిన తరువాత, యిక్కడ High Court లో ఒక case లో తెలంగాణాలో ఉన్న వతందారీ system లో దీనికి ఒక నూతన స్వరూపం ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో ఉన్నట్లు కాకుండా యిది ఒక ఉద్యోగివే కాదు. It has an element of property a'so. It is property cum office అని ఒక జడ్జిగారు వారి యొక్క అభిప్రాయం యిచ్చారు. గాని అది ఒక కోర్టు నిర్ణయం కాదు It was an incidental opinion. Obieter dicta ప్రభుత్వం దానిని పరిశీలించింది. ఇది ఒక జడ్జి గారి opinion. ఈ విధంగా వారియొక్క interpretation ఉన్నది. ఎంతవరకైతే కోర్టు నిర్ణయం కాదో అంతవరకు దానిని మనం పాటించ వలసిన అవసరం లేదు. కోర్టు opinion వచ్చేంతవరకు ఆంధ్ర ప్రాంతంలో ఏ విధంగా hereditary పద్ధతి రద్దు చేయబడిందో అదే విధంగా తెలంగాణాలో క్రొత్తగా ఖాళీ అయిన స్థానంలో నియమించే పంద ర్భంలో hereditary పద్ధతి అనుసరించకుండా, ఎందుకంటే అది శాసనానికి, constitution కు విరుద్ధం అయింది అనే మాట రాకుండా ఉండడం కోసం uniform గానే అక్కడ ఇక్కడ కూడ ఒక పద్ధతి అనుసరింప బడుతూ వచ్చింది. కనుక ఈ విషయం వరకు ఏ మాత్రం అనుమానం ఉండకూడదు. Hereditary పద్ధతి అనేది యింక ఉండదు. కాని వతందారీలో element of property అన్నప్పుడు వతందారీ రద్దు చేస్తున్నప్పుడు, జమిందారీ, జాగీరుదారి రద్దు చేసినప్పుడు compensation యిచ్చినట్లుగా యిది కూడ ఒక property అయినట్లయితే దీనికి compensation యివ్వవలెనని అనేమాటే గాని hereditary పద్ధతి విషయంలో మటుకు ప్రభుత్వం ప్రత్యేకంగా యింక నిర్ణయం తీసుకోవలసిన అవసరం లేదు. 1960 మంచి యిప్పటి వరకు అనేక చర్చలు అనేక orders వీటన్నిటిలో hereditary పద్ధతి ఉండ కూడదని వచ్చినది. కనుక యిది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అంటే—వతందారీ రద్దు చేస్తే compensation యివ్వవలెనని కోర్టు నిర్ణయం ఎంతవరకు రాదో అంతవరకు చేయడానికి వీలులేదు. కోర్టు నిర్ణయం ఎట్లా రావాలి అనే విషయంకూడ ఉన్నది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు constitution క్రింద High Court కు ఏదైన ఒక matter refer చేసి దాని మీద opinion తీసుకునే అవకాశం లేదు. President of India. Supreme Court కు refer చేసి అభిప్రాయం తెచ్చుకోవచ్చు గాని High Court, Supreme Court కు రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విషయం పంపించి అభిప్రాయం తీసుకొనే అవకాశం లేదు. అందుచేత ప్రభుత్వం కోర్టుకు పోలేదు. ఈ విషయం కూడ వతందారీ సంఘం వారు చర్చిస్తున్నప్పుడు నేను వారితో శషివిషయంగా చెప్పినాను. ఏదైన on it decision వచ్చినట్లయితే ప్రభుత్వంతప్పకుండా శిరసావహిస్తుంది. దానిలో ఆ నుమానంలేదు. దీనిని మీరు చేసే పుడే ప్రభుత్వంమీదనెట్టి లాభంలేదు అని

చెప్పాను. Compensating the Vatandari, when it is abolition అనే విషయం దీనికి సంబంధించి ఉన్నది అనుకోండి. ఈ లోపల యింకో పని జరగవలసి యున్నది. ఆంధ్రప్రదేశ్ లో గ్రామ ఉద్యోగులను నియమించే శాసనం, యిక్కడ ఉండే గస్తీలు, వెనక వచ్చిన regulations repeal కావలసి ఉన్నాయి. అవి యింకా statute మీద ఉన్నాయి. అవి అమలులోకి రాకపోవచ్చు. అది వేరే సంగతి. దానిమీద ఆధారపడి యివ్వాళ ఉద్యోగ నియామకం కాకపోవచ్చు. ఇంకా statute మీద ఉన్నాయి శాసనబద్ధంగా వాటిని తీసివేయవలసిన అవసరం ఉన్నది. వాటిని repeal చేసిన తరువాత ఏమి జరగవలెననే విషయంపై Law opinion తీసుకున్నప్పుడు—మళ్ళీ వేరే ఒక శాసనము చేయవలసిన అవసరం లేదు. Constitution లో Article 309 క్రింద rules of appointment, rules of discipline and conditions అనే దాని మీద rules తయారు చేసి ఆ rules ప్రకారం గ్రామోద్యోగులను నియమించవచ్చు. మళ్ళీ వేరే ఒక శాసనం చేయ వలసిన అవసరం లేదు అన్నారు. ఆ rules తయారు అయినాయి. Revenue Board వారు ఆ rules పరిశీలించారు. కలెక్టర్ల అభిప్రాయాలు కూడ తీసుకో బడినాయి. ఈ rules ను సిన్ననే రాయలసీమ, ఆంధ్ర తెలంగాణా, ఈ మూడు భాగాలలో ఉన్న వతందారుల సంఘాల ప్రతినిధులందరు రెండు మూడు గంటలు నాతో చర్చించారు. ఆ rules, Revenue Board first member తో కూడ గ్రామోద్యోగుల సంఘం వారు చర్చించి ఏవైన మార్పులు చేయవలసిన అవసరం ఉండి సూచన యిచ్చినట్లయితే ప్రభుత్వం అప్పుడు పరిశీలిస్తుందని నేను వారితో చెప్పినాను. వారు ఒప్పుకున్నారు. Article 309 క్రింద చేయబడిన rules ను, future లో వాళ్ళయొక్క appoint ment కోసం, యిప్పుడు గ్రామ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రెవెన్యూ బోర్డువారు చర్చిస్తారు. తరువాత ప్రభుత్వం దగ్గరకు వస్తాయి. వచ్చిన తరువాత దాని విషయం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. కనుక hereditary system, యిక ముందు నియా మకం చేసే విషయం నేను మనవిచేసి ఉన్నాను. రాజేశ్వరరావుగారు చెప్పి నట్లు temporary appointments చేయడంలో కొంత అనిశ్చయమైన పరిస్థితిపై కొంతమందికి చాల హృదయావేదన ఉన్నది. బాధ ఉన్నది. గ్రామ administration లో కొంత లోపం జరుగుతున్న మాట నిజమే. కాని దీనిని ఎక్కువ కాలం ఉండనివ్వకుండా వచ్చే మూడు నెలల కాలంలో ఈ rules విషయంలో ఒక తుది నిర్ణయం తీసుకోబడుతుంది.

గ్రామ పరిపాలనా వ్యవస్థ ఎట్లా వుండాలనేది పెద్ద సమస్య. వెనుక ప్రభుత్వం నియమించిన ఉన్నితన్ కమిటీ వారి సూచనలు వున్నాయి. Rules of appointment, regulations and conditions of Service ఆ విషయంలో గ్రామోద్యోగుల సంఘాలతో ప్రభుత్వం సంప్రదించి ఒక నిర్ణయానికి వచ్చింది. ఆ సంఘాలు వ్యతిరేకించాయి. వాటివల్ల రిట్రెంచ్ మెంట్ అవుతుంది. నిరుద్యోగ సమస్య వస్తుంది కాబట్టి ఆ సంఘాల సలహా పాటించి నిరుద్యోగ సమస్య రాకుండా

అప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉన్నితన్ కమిటీ రికమెండేషన్స్ యీ సందర్భంలో ఒప్పుకోవద్దు, ఉన్న వ్యవస్థ యిట్లాగే వుండాలని ఆ ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఆ నిర్ణయం ఇంతవరకు మారలేదు, అట్లాగే వుంది. పంచాయతి అడ్మినిస్ట్రేషనుకు గ్రామోద్యోగులకు ఏ మి సంబధం వు ండా లి—ఓలేజ్ లెవెల్ వర్కర్సుకు గ్రామోద్యోగులకు ఏమి సంబంధం వుండాలి ఇవన్నీ కలపాలా—గ్రూపింగ్ చేయాలా అనేది చాలా పెద్ద సమస్య. ప్రభుత్వం డిటెయిల్డ్‌గా పరిశీలిస్తున్నది. ఒక నిర్ణయానికి వచ్చినప్పుడు యీ శాసనసభలో ప్రభుత్వం పాలసీ స్టేట్ మెంటు చేయడానికి తయారుగా వున్నది. దానిమీద నిర్ణయం రాలేదు. ఈ విషయాలు గ్రామోద్యోగులకు కూడ నిన్న నేను చెప్పాను. ఇందులో ఎవ్వరూ ఆందోళన పడవలసిన పనిలేదు. అందరినీ సంప్రదించిన మీదటనే భవిష్యత్తులో యీ వ్యవస్థ ఎట్లా వుండాలనే నిర్ణయం జరుగుతుంది. ఇన్ని వందల ఏండ్ల నుంచి వస్తున్న యీ వ్యవస్థను ఒక్కసారే జమీందార్లను, జాగీర్దార్లను, పెద్ద పెద్ద భూస్వాములను రద్దుచేయడం సులభం అయింది కాని యీ వ్యవస్థను రద్దు చేయడం కాదు అసలు, దీనిని పునర్నిర్మాణం చేయాలి. ఇందులో ఏకాభిప్రాయం రానంతవరకు We can't afford to actually make experiments and commit mistakes. కనుక కొంతకాలం పట్టుతుంది, గ్రామోద్యోగుల సంఘాలతోకూడ యీ విషయం చెప్పాను. ఈవేళ వారు సమ్మెను విరమిస్తున్నారనే నేను అనుకున్నాను. వారు నిన్న సాయంత్రం అటువంటి భావమే నాకు యిచ్చి వెళ్లారు. వారు విరమించారో లేదో నాకు తెలియదు. ఒకటి, అర, పత్రికలు విరమించారని వ్రాశాయి. ఇప్పుడు లచ్చన్న గారు మెమొరాండం కూడ తీసుకుని యిచ్చారు కాబట్టి విరమించనట్లు తెలుస్తోంది. కాని నిన్న నేను వారికి చాలా నచ్చ చెప్పాను. ఇంకొక సూచన వుంది. Rules and responsibilities of Vatandars may be consolidated. రూల్సు తయారైనవి. ఆ సంఘాలతో చర్చలు జరుగుతాయి. The scale of remuneration on land revenue may be increased. ఇది కష్టమైన విషయమని చెప్పాను. ఒకటి డబ్బు లేకపోవడం, రెండవది విచిత్రమైన విషయమేమంటే—అక్కడకంటె ఇక్కడి గ్రామోద్యోగికి తక్కువ జీతం వస్తోంది ఆంధ్ర ప్రాంతములో కరణానికి మొత్తం 53 రు. లు వస్తుంది. ఇక్కడ పట్వారీకి 25 రు. లు కి. ఎ. క్రింద వస్తుంది. 20-25 రు. ల మధ్య కమిషను వస్తుంది ఏరకేజిన. అది వసూళ్ళమీద ఆధారపడి వుంటుంది. వీరికి ఆంధ్రప్రాంతంవారికంటె 4-5 రు. లు తక్కువ వస్తుందని నా అంచనా. పరేల్స్ విషయంకూడ వుంది. ఇక్కడ ఉద్యోగులు మూడుమంది వున్నారు. పట్వారీ, మాలీ పరేల్, పోలీస్ పరేల్ అని వున్నారు. అక్కడ ఒక కరణం, మునసబు—ఇద్దరు వున్నారు. ఇక్కడ మంది ఎక్కువ వున్నారు. అక్కడ జీతం ఎక్కువ వుంది. గ్రామాధికారులు, విలేజి సర్వెంట్స్ మొత్తం కలిపితే తెలంగాణా ప్రాంతములో 53 వేల 798 మంది వున్నారు. దాదాపు 54 వేల మంది వున్నారు. ఆంధ్ర ప్రాంతము

ఇంత పెద్దది, గ్రామాల సంఖ్య ఇక్కడ 10 వేల 578 వుంటే అక్కడ 15 వేల 200 గ్రామాలు వున్నాయి. అంటే 50 పర్సంటు ఎక్కువన్నమాట. ఇక్కడ దాదాపు 54 వేలమంది ఉద్యోగులు వుంటే అక్కడ 57 వేల మంది వున్నారు. ఇక్కడి సంఖ్య ఎక్కువ వున్నది, మొత్తం ఖర్చు ఎక్కువ అవుతోంది జీతాలు ఎక్కువ చేస్తే యింకా ఎక్కువ ఖర్చు అవుతుంది. ఆ విషయంకూడ చెప్పాను. ఇప్పటి ఆర్థిక పరిస్థితులలో ఇప్పుడు ఎక్కువ చేయడానికి అవకాశంలేదు. ప్రభుత్వోద్యోగులకు డి. ఎ. ఎక్కువ చేసేటప్పుడే గ్రామాధికారులకుకూడ 8 రూ. లు ఎక్కువ చేశారు. కనుక ప్రత్యేకంగా ఇప్పుడు ఎక్కువ చేసే అవకాశం లేదని కూడ వారికి నచ్చపరిచేటట్లుగానే చెప్పగలిగాను. కాని, చివరకు ఏమవుతుందో లచ్చన్నగారుకూడ వారికి సలహా యిస్తే మంచిది. ఇది డబ్బు విషయం. సమ్మె వల్ల సాధించబడేదికాదు. స్కేలు విషయం వుంది. అసలు యీ వ్యవస్థ పునర్నిర్మాణం విషయం దృష్టిలో వుంది—అసలు స్కేలు వుండాలా, వుండకూడదా అని ఆలోచిస్తున్నప్పుడు—అందరూ ప్రభుత్వోద్యోగులయితే జీతాల మీదే వుంటారు కదా—స్కేలు అనేమాట భవిష్యత్తులోకూడ రాదుకదా—యీ సంధ్యాకాలంలో యీ నిర్ణయం అయ్యేలోపల స్కేలు ఇంక్రీజ్ చేయడంకూడ మంచిదికాదనికూడ చెప్పాను. విలేజి సర్వెంట్సుకు 50 రూ. లు చేయాలన్నారు. విలేజి సర్వెంట్సుకు ఇక్కడ తక్కువ వస్తున్నది. ఆంధ్రప్రాంతములో వారికి 40 రూ. లు వస్తున్నది. ఇక్కడ సేత్‌సింధీలకు 80 రు లు వస్తున్నది. పది రూపాయలలేడా వున్నమాట నిజమే. కాని, ఇక్కడ జనం ఎక్కువ వున్నారు. రెండు ప్రాంతాలు కలిపిచూస్తే మూడున్నర కోట్ల రూపాయలు గ్రామోద్యోగులు, గ్రామ సర్వెంట్స్ జీతాల నిమిత్తం ఖర్చు అవుతోంది. అది ఎక్కువ అవుతుంది కాని తగ్గదు. సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత భూమి శిస్తు వసూలు చేయడం లేదు, ఎంతవరకు భూమిశిస్తు వసూలుచేయడం లేదో అంతవరకు ఆ గ్రామోద్యోగులకు స్కేలు—కమిషనుకూడ రాదు. ఆ విషయం ప్రభుత్వం తప్పకుండా పరిశీలన చేస్తుంది. ఇప్పుడు వసూలు చేయకపోయినా వారికి డబ్బు ఏవిధంగా ముట్టాలనే విషయం పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దీనిని సానుభూతితో ఆలోచించే అవకాశం వుందనికూడ చెప్పాను. అడిమినల్ వర్క్ విషయం వుంది. సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత 5 సం. ల కాతాలు తిరగవేసి రిసైట్ చేయాలంటే ఎక్కువ వర్కు వుంది, దానికి ఏమిటి అంటే నేను ఒక్కటే చెప్పాను. మంత్రికీ, కలెక్టరుకూ, గ్రామాధికారికీ, వీరి ముగ్గురికీ వర్కింగ్ అవర్స్ లేవు, క్వాంటమ్ ఆఫ్ వర్క్ లేదు. వారు 24 గంటలూ పని చెయ్యాలి. ఏ పని యిచ్చినా చేయాలి. మంత్రులు, కలెక్టరులు, గ్రామాధికారులూ—ఒకే విధంగా వున్నారు అంటే వారు నక్క ఎక్కడ, నాగలోకం ఎక్కడ ఆన్నారు. గ్రామాధికారులకు వర్కింగ్ అవర్స్ గాని, వర్క్‌లోడ్ కాని లేదు. గ్రామంలో ప్లేగు వచ్చినా, కలరా వచ్చినా,

ఎవరైనా చచ్చినా, దెవం కటాక్షించినా, కటాక్షించకపోయినా గ్రామాధికారినే అడగాలి. అట్లాగే మంత్రినికూడ శాసనసభలో ప్రశ్నలు వేయాలి. ఆ విధంగానే కలెక్టరునుకూడ. అందువల్ల పనిచెప్పినప్పుడల్లా నాకు రూపాయి యిస్తావా లేదా అనడం మంచి పద్ధతికాదు అని నేను సవినయంగా చెప్పాను. గ్రామాధికారి ఉద్యోగం ఎక్కువ గౌరవానికి సంబంధించినది, జీవితంకోసం కూడ కాదు అని చెప్పాను. దేశంలో చాలమంది జీతం తీసుకోకుండా మంత్రిగా పని చేయడానికి తయారుగా వున్నారు. చాలమంది గ్రామాధికారులు కూడ జీతం లేకుండాకూడ పనిచేయడానికి తయారుగా వున్నవారున్నారు కాబట్టి దీనిని జీతానికి ముడిపెట్టవద్దు, ఒక స్టేటస్, గౌరవం వుందని చెప్పాను. చారిత్రకంగా వచ్చిన విషయంకూడ చెప్పాను వారికి. భద్రాచలం తాలూకాలో విలేజి మున్సిఫ్స్ పై విషయం ప్రత్యేకంగా పరిశీలించబడుతోంది ఒక నిర్ణయం యింకా తీసుకోలేదు. తీసుకోడం జరుగుతుంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఎట్ స్టేట్ లెవల్ అన్నారు. దానిని యిదివరకు ప్రభుత్వం రద్దు చేసింది. స్టేటు లెవెలులో జాయింట్ స్టాఫ్ కౌన్సిలు కావాలని చెప్పారు. వారిని బోర్డు మెంబరుతో కూర్చుని ఆలోచించమన్నాను. వారంతా ఒప్పుకుంటే ప్రభుత్వం మళ్లా పునరాలోచన చేయడానికి తయారుగా వుందని నేను చెప్పాను. వారు ఆలోచిస్తామన్నారు. రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా గ్రామాలలో ఒక స్థంభన వచ్చింది. వేదవారికి భూములు యీ సంవత్సరాంతం లోపలే పంచుతామనే కార్యక్రమం కుంటుపడడానికి యీ సమ్మె కారణం అయింది. తొందరగా వారు సమ్మె విరమించి, కాంప్రమైజ్ అయితే ప్రజల అవసరాలు తీర్చడానికికూడ ముందుకు వస్తారని నేను అశిస్తున్నాను. వారు తప్పనివరిగా సమ్మె విరమిస్తారనే విశ్వాసం నాకు వుంది.

(Mr. Dy. Speaker in the Chair)

(శ్రీ) జి. లచ్చన్న:— రివెన్యూ మంత్రిగారు దీర్ఘమైన ప్రకటన చేశారు. చాల వివరాలు చెప్పారు. మంత్రిగారు వారి ప్రతినిధులతో చర్చించిన మాట నిజమే. తొమ్మిది జిల్లాల నుంచి పదివేలమంది పాదయాత్రతో వచ్చి ప్రదర్శన చేస్తూంటే బాధ్యతాయుతులైన మంత్రిగారు వెళ్ళి వారికి సమాధానం చెబితే బాగుంటుందని నా మనవి. అందుకు మంత్రిగారు ఆలోచిస్తారా?

(శ్రీ) వి. బి. రాజు:— అటువంటిది మంచి సాంప్రదాయం అవునో కాదో నాకు తెలియదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఇక్కడ వచ్చి పిటిషన్ ఇచ్చారు. సభకు సంబంధించినది అంతే, వెళ్ళి మాట్లాడం మంత్రిగారిపై ఆధారపడిఉంటుంది.

(శ్రీ) జి. లచ్చన్న:— అది మంచి సాంప్రదాయం.

(శ్రీ) వి. బి. రాజు:— ఇక్కడ సభలో పని ఉంది కదా.

(శ్రీ) జి. లచ్చన్న :— మంత్రిగారు వస్తామంటే ఎంత సేపయినా కూర్చుంటారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మంత్రిగారు దీర్ఘమైనప్రకటన ఇచ్చారు. డిస్కషన్ అవసరమనుకుంటే అది వేరే విషయం.

(శ్రీ) సి. వి. కె. రావు:— ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. మంత్రిగారు అన్నీ ఒప్పుకుంటూ పట్టి చేయి చూపిస్తున్నారు. ఈ విషయం వారి ప్రతినిధులతోను ప్రతిపక్ష సభ్యులతోను చర్చిస్తారా? తమరు డైరెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— నేనేమీ డైరెక్షన్ ఇచ్చేది లేదు. మంత్రిగారి ఇష్టంపై ఆధారపడ్డ విషయం. Clarifications కాని డిస్కషన్ కాని allow చేస్తే ఇది question hour అవుతుంది.

(శ్రీ) కె. గోవిందరావు:— దానికి precedent కూడా ఉంది. వెనుక additional assesment పై పెద్ద demonstration జరిగినప్పుడు సంజీవరెడ్డి గారు అక్కడకు వెళ్లి చెప్పడం జరిగింది. ఆ సాంప్రదాయం ఉంది.

Mr Deputy speaker:— I cannot direct him.

(శ్రీ) సి. వి. కె. రావు:— తమరు మంత్రిగారిని కోరితే వారు అంగీకరిస్తారు.

Sri Ch. Rajeshwararao:— Small clarification sir, మంత్రిగారు స్టేటుమెంటులో సమ్మె కాలంలో జీతాల గురించి ఏమీ చెప్పలేదు. నిలిపివేయాలని ఆర్డర్లు వెళ్లినట్లున్నది.

(శ్రీ) వి. బి. రాజు:— సమ్మె విరమించిన తరువాత ఆలోచించబడుతుంది; ముందుగా ఆలోచించరు.

(శ్రీ) సి. వి. కె. రావు:— మంత్రిగారు threat చేస్తున్నారు అనుకోవాలి. సమ్మె అనేది ప్రజాస్వామిక విధానంలో మార్గమైనది. సమ్మె విరమిస్తే తప్ప చర్య తీసుకోము అంటే Law and order issue చేయదలచుకున్నారా? ఈ విషయంలో తమరు guidance ఇవ్వాలని కోరుతున్నాను.

re:- Refusal of the Government to sanction additional grants to the Osmania University for the years, 1966-67 and 1967-68.

(శ్రీ) బి. రత్నసభాపతి (రాజంపేట):— ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థిక పరిస్థితి గురించి మనకు తెలుసు. 23 వ తారీఖు హిందూపత్రికలో వివరంగా

ప్రచురించారు. ఈరోజు అక్కడ 78 లక్షల deficit ఉన్నది. 1966–67 లో 40 లక్షల deficit ఉండడం వల్ల ఇతరుల నుంచి అప్పుతీసుకున్నారు. 1967–68లో 88 లక్షల వరకు deficit ఉంది. ఈ విషయమై పెద్ద చరిత్ర ఉంది. 1947 వ సంవత్సరం వరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వ విద్యాశాఖలో ఒక భాగంగా ఉంటూ వచ్చింది. తరువాత ఉస్మానియా యూనివర్సిటీ ఆటోనమస్ యూనిట్ అయినది. 1949 నుంచి బ్లాకుగ్రాంట్లు ఇవ్వడం జరుగుతోంది. ఒక సంవత్సరం హెచ్చుగా ఇవ్వడం, ఒక సంవత్సరం తక్కువగా ఇవ్వడం ఇతర కారణాలను బట్టి జరుగుతూ వచ్చింది. 1961 సం॥ము వరకు ఆ పరిస్థితి కొనసాగుతున్నది. 1961 వ సంవత్సరంలో ఒక నిర్దిష్టమైన విధానం అనుసరించి 1966 వరకు 5 సంవత్సరాలు సంవత్సరానికి 69 లక్షలు చొప్పున బ్లాక్ గ్రాంటు ఇవ్వాలని తీర్మానానికి వచ్చారు. ఆ విధంగా 5 సంవత్సరాలు ఇవ్వవలసిఉంది. 1–4–66 నుంచి సిటీ కాలేజి గవర్నమెంటు తీసుకున్నది. అగ్రికల్చర్ యూనివర్సిటీ స్థాపించడం వల్ల అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీలు అందులోనికిపోయాయి. అందువల్ల 69 లక్షలను 62 లక్షల 12 వేలకు తగ్గించారు. దీనినిబట్టి ఒకటి అర్థంఅవుతుంది. ఈ బ్లాక్ గ్రాంటు యూనివర్సిటీకి అక్కడఉండే number of faculties, number of units బట్టి ఇచ్చారని అర్థం అవుతుంది. అయిదు సంవత్సరాల period పూర్తిగా జరుగక మునుపే 1–4–64 లో ఈ తగ్గింపు జరిగింది. 1966 వరకు ఈ ప్రకారం జరిగింది. తరువాత 1966 లో ఈ system expire అయిన తరువాత refixation కు అప్లికేషన్ పెట్టుకున్నారు. మూడవ పంచవర్ష ప్రణాళిక బట్టి యు. జి. సి. క్రింద ఆవుదల చేయడం వల్ల pay scales పెంచడము వల్ల 82 లక్షలు వరకు ఎక్కువగా కావాలని కోరారు. కేవలం యూనివర్సిటీవారు అడగడమే కాదు ప్రభుత్వం కూడా ఒక team ను పంపారు వారు స్క్రూటినైజ్ చేసి ఎంత aid అవసరమో పరిశీలన చేయాలని పంపారు. డిప్యూటీ సెక్రటరీ ఫైనాన్షియల్ అడ్వయిజర్ స్క్రూటినైజ్ చేశారు. వారు 102 లక్షలు అడిగితే 92 లక్షలు ఇవ్వాలని team వారు recomend చేశారు. ఈ రికమెండేషన్ పై తీర్మానం చేయక పూర్వమే మరల గవర్నమెంటువారు employees కు D. A. and other allowances increase చేశారు. దీని ఫలితంగా వారు కూడా increase చేయవలసి వచ్చింది. దీనివల్ల 8 లక్షలకు పైగా అవసరాలు ఎక్కువ కావడం, 82 లక్షలు, 8 లక్షలు, అంతకుముందు ప్రభుత్వం ఇచ్చే 62 లక్షలు — మొత్తం 102 లక్షలు గ్రాంటు కావాలని అడిగారు. దానిపై తీర్మానం కాకపూర్వమే అనేక ఇబ్బందులు వచ్చాయి. ప్రభుత్వం తీర్మానం చేయకపోవడం జరిగింది. 1966–67లో యూనివర్సిటీ బడ్జెటును 150 లక్షలు వరకు తయారుచేసుకున్నారు. అందులో గవర్నమెంటు ఇచ్చింది 62 లక్షలు మాత్రమే. 40 లక్షలు పైగా వారి resources నుంచే చేకూర్చుకోవలసివచ్చింది. వారికి ఏ రకంగా చూచినా addi-

tional resources లేవని ప్రభుత్వానికి తెలుసు. 82 లక్షలలో 9 లక్షలు budget equalization and contingency funds నుంచి తీసుకున్నారు 6 లక్షలు students deposits నుంచి తీసుకున్నారు. Students deposits లోని ప్రతి నయాపైసా తిరిగి ఇవ్వవలసిఉంది. అత్యవసరమైన పరిస్థితి ఇది. వారు ఇవ్వకపోతే గోల జరుగుతుందని మనకు తెలుసు. 17 లక్షలు foundation grant లోని interest నుంచి తీసుకున్నారు. ఎట్లాగో గడిపారు. 1967-68 వచ్చింది. వారి current budget 172 లక్షల వరకు పెరిగింది. ఎన్నో రకాలుగా గవర్నమెంటు ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. వారు 112 లక్షలు బ్లాక్ గ్రాంటు కావాలని అడుగుతున్నారు. గవర్నమెంటు 74 లక్షలు శాంక్షన్ చేశారు. వారి income అంతా కలిపితే 88 లక్షల deficit ఉంది. ఈ సంవత్సరం 88 లక్షలు. పోయిన సంవత్సరం మిగతా resources నుంచి అప్పు తెచ్చుకున్నది 40 లక్షలు—మొత్తం 78 లక్షలు deficit లో ఉన్నది. ముక్తసరిగా చెప్పాలంటే ఆగస్టునెలలో వారి బడ్జెటు ఆదాయము ప్రభుత్వం యిచ్చిన గ్రాంటు చెబుతున్నాను. మన ప్రభుత్వం గ్రాంటులు నెలనెలకు యిస్తున్నది గాని క్వార్టరుకు యివ్వడం లేదు. వారి యెస్టిమేటెడు యెక్సు పెండిచరు 14 లక్షలు. మనం యిచ్చే బ్లాకు గ్రాంటు 6 లక్షలు. వారి ఆదాయము 4 లక్షలు. ఈ పది లక్షలు పోనూ మిగిలినది 4 లక్షలు డిఫిసిటు కనిపిస్తుంది. ఆగస్టులో ఆ 4 లక్షల లోటును భర్తీ చేయకపోతే వచ్చే పరిణామాలు మంత్రిగారికి తెలుసును. జీతాలు లేకుండా కాలేజీలు యూనివర్సిటీ మూయవలసి వస్తుంది యెక్కువ ఫెకల్టీసున్నాయి. వాటికి యిబ్బంది కలుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో గవర్నమెంటు రెండు సలహాలు యిచ్చింది యూనివర్సిటీ ట్యూషను ఫీజు, యెగ్జామినేషను ఫీజు 20 శాతము పెంచాలనేది ఒకటి. ఇటువంటి పరిస్థితులలో ఒక విషయం ఆలోచించాలి. ఈ పది సంవత్సరాలలో యిప్పటికి రెండు తడవలు యెగ్జామినేషను ఫీజు, ట్యూషను ఫీజు పెంచారు. ఈ రోజు ఉన్న యిబ్బంది పరిస్థితులలో ఆర్థిక పరిస్థితి యే విధముగా ఉన్నదో అందరికి తెలుసును. ఆదాయము యే విధముగా తగ్గుతుందో తెలుసును. ఇటువంటి పరిస్థితులలో ట్యూషను ఫీజు యెగ్జామినేషను ఫీజు యెక్కువచేస్తే దానికి యే విధమయిన పరిణామాలు వస్తాయో ఆలోచించవలసిన విషయము. యెప్పటి కప్పుడు యెన్నో విధాల బాధలు పెడుతున్న ప్రభుత్వం అన్నివర్గాల వారికి విద్య ఉచితముగా అందుబాటులో ఉండాలని ఆదేశములు చేస్తున్న రోజులలో ఎడ్యుకేషను కాన్‌స్టిట్యూషనల్‌గా అయేటట్లు చేసే విధముగా చదవగలరో ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత సీనియరు అఫీషియల్స్ను తమ జీతాలలో 10 తగ్గించుకోవాలని చెప్పారు. ఈ రెండు సలహాలు పాటించినప్పటికి 66-67 లో 40 లక్షలు లోటు పూడుతుందా ? ఈ సంవత్సరం 88 లక్షలు లోటు పూడుతుందా ? ప్రత్యేకంగా ఆగస్టులో యెదుర్కొనవలసిన సమస్యలు క్రిటికలుగా ఉంటాయి కాబట్టి ప్రభుత్వం పునరాలోచన చేసి ఆర్థిక సహాయం చేయవలసినదని కోరుతున్నాను.

re : Refusal of the Government to sanction additional grants to the Osmania University for the years 1966-67 and 1967-68.

The Minister for Education (Sri T. V. Raghavulu) :—Sir, As regards the matter given notice of by the Member, I would like to make the following statement :

An increase of Rs. 20 lakhs in the regular Block Grant of Osmania University was sanctioned by Government with effect from 1961-62 for a period of 5 years. This was done to enable the University to meet its commitments on account of the stoppage of grants from the University Grants Commission relating to Second Plan Schemes. This increase of the Block Grants will also leave reasonable margin for the University to meet its other normal increase in expenditure including revision of pay scales of its employees although the Government need not, in principle, undertake the responsibility for making any special grants to the Osmania University for revision of pay scales.

The total grant being provided in the normal budget every year since 1961-62 to 1967-68, i.e., including the additional grant of Rs. 20 lakhs, referred to above is Rs. 62,12,100. This year, i.e., 1967-68, after effecting a 10 percent cut due to over all economy, the Government have sanctioned a total block grant of Rs. 55,90,890 and have ordered the release of the amount in equal monthly instalments.

The question of increasing the Block Grants of the three Universities with effect from 1966—67 consequent on the stoppage of assistance from the University Grants Commission at the end of the Third Five Year Plan period was under active consideration of the Government. A decision has also been taken recently to sanction the following additional Block grant to the Universities as follows :

Osmania University	Rs. 18.77 lakhs
Andhra University	Rs. 9.98 lakhs
S. V. University	Rs. 5.60 lakhs

It is proposed to sanction the above amounts from the contingency fund.

(శ్రీ వి. రత్నసభాపతి :—ఆయన యిచ్చిన వివరాలు నేను చెప్పినవి ఒకటే. ఆగస్టు నెలలో 4 లక్షలు లోటు ఉంది. ప్రభుత్వం యిచ్చిన 12 లక్షలు చాలవు. ఇంకా 4 లక్షలు లోటు ఉంది.

Mr. Deputy Speaker :—What about the Rs. 4 lakhs deficit he has pointed out. Are you going to consider the deficit that they are facing with.

(శ్రీ వి. రత్నసభాపతి :—ఆగస్టులో లోటు భర్తీ చేయవలసిన్ గురించి మంత్రిగారు చెప్పాలి.

The entire administration of the University will collapse.

Calling attention to matter of urgent public importance :

re : Refusal of the Government to sanction additional grants to the Osmania University for the years 1966-67 and 1967-68.

(శ్రీ) టి. వి. రాఘవులు :—యూనివర్సిటీ దృష్టిలో వారు చెప్పారు. ఇన్కం 20% పెంచు చేసే విషయం గౌరవ సభ్యులు ప్రస్తావించారు. యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను యివ్వవలసిన గ్రాంటు యివ్వని కారణంవల్ల వచ్చే లోటును పూర్తి చేసే విషయం ఆలోచిస్తున్నాము.

Still it is under consideration. To the extent possible, we are prepared to go to the rescue of the University.

(శ్రీ) బి. రత్నసభాపతి :— దానిగురించి కాదు. That is a separate issue. 4 లక్షల లోటు వస్తుంది. దానిని పూర్తి చేయాలి. The present position is in the month of August, they are in a deficit of Rs. 4 lakhs, It is an immediate issue they have to face. If that Rs. 4 lakhs is not provided almost immediately, they face a grim prospect of closing the University. How to make good that amount, that is the issue. The matter referred to by the hon. Minister has been existing for the last 1 1/2 years. The problem facing the University now is the Rs. 4 lakhs deficit. They have asked for it. This problem has arisen because of the increase they had effected in the pay scales of the Government employees and accordingly the University had to raise the pay scales of its employees and the deficit is due to that.

Sri T. V. Raghavulu :—Sir, the deficit is not peculiar to the Osmania University alone. It is true of other Universities also. As I have just now read, even this release of monthly instalments is from the contingency fund.

Mr. Deputy Speaker :—His problem has not been answered. The point is, how to meet the deficit of Rs. 4 lakhs in the month of August ?

(శ్రీ) టి. వి. రాఘవులు :—అధ్యక్షా. ఇప్పుడు మన ఆర్థిక పరిస్థితులుకూడా మనం ఆలోచించుకోవాలి. ఇప్పుడిచ్చినటువంటి డబ్బు కంటింజెంటు ఫండునుంచి యిచ్చారు. యెందుకంటే బడ్జెట్ పాసు చేసుకున్న తరువాత గాని యెంత యివ్వగలమనే న్యాయమైన నిర్ణయం చేయడానికి వీలుండదు. కాని ఆలోచన మాత్రం చేస్తాము. హామీ యివ్వలేను.

(శ్రీ) బి. రత్నసభాపతి :— నేను యిచ్చిన స్టాటిస్టిక్సే వారు కూడా యిచ్చారు. సమస్యకు పరిష్కారమార్గం సూచించ లేదు. If it is not confined to Osmania University, I would welcome the other Universities to get the same treatment, and I am not objecting to it. What is the difference between my statement, and his statement? Let him clarify; Sir.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— ఆగస్టులో వచ్చే లోటుగురించి ఆలోచనలో ఉంది.

re : Delay in the p blication of with held results of S. S. L. C. and H. S. C. Examinations·

(శ్రీ) బి. రత్నసభాపతి :— తరువాత ఆలోచిస్తారు. A decision has to be taken not in isolation but in conformity with the ovesarll picture. కనీసం యెంతలోపల ఆలోచన పూర్తి చేసుకొని నిర్ణయానికి వస్తారో అదయినా చెప్పగలరా ? Ray of hope నా కనిపిస్తుంది.

(శ్రీ) టి. వి. రాఘవులు :— తగినంత త్వరలో ఆలోచిస్తాము. As far as possible.

(శ్రీ) బి. రత్నసభాపతి : — లిమిటు ఉండాలి. Does he want to wait till the administration of the University collapses.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :—సాధ్యమైనంతత్వరలో అని యీ విధముగానే జవాబులు వస్తుంటాయి. He can expect that much only, in answer.

Sri B. Rathnasabhapathi :— God alone must save us.

re :— Delay in the publication of with held results of S. S. L. C· and H. S. C· Examinations.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, మొదట తమకు ధన్యవాదాలు సమర్పించాలి. ఎందుకంటే ఇంతకు ముందు జరిగిన call attention motion లో అనేక clarifications కు అవకాశము యిచ్చారు. మంచి precedent కాబట్టి తమకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. Results publish చేస్తున్నారు. S. S. L. C. Higher Secondary వీటి results publish చేస్తున్నారు. Examinations అయిపోయిన దానికి, results publish చేసే దానికి చాల gap వుంటున్నది. Higher studies కు వెళ్ళాలి అంటే చాల ఇబ్బందిగా వుంటున్నది Higher Secondary results మొన్నటి వరకు రాలేదు. ఇప్పటికి కొన్ని results రాలేదు. Appreciation of fine arts అదే దానికి సంబంధించిన marks ఇంకా రాలేదట. S. S. L. C results చాలా late గా వస్తున్నవి. ఫలానా తేదీలోగా పబ్లికేషన్సు పెట్టుకోవాలని యూనివర్సిటీ వారు అంటారు. క్రైపు క్రైటింగు సినిమా అపరేటర్సు వగైరా కోర్సులువున్నవి. 3, 4 సంవత్సరాలైనా వారికి సర్టిఫికెట్సు రావడములేదు. ఇక ముందు result marks త్వరగా అయినా కాలేజీలు open చేయకుండా రావాలి. కాలేజీలు open చేసిన తరువాత results publish చేయడమువల్ల seats అయి పోయే పరిస్థితి ఏర్పడు తుంది. ఇక ముందు అయినా pass అయిన వారికి సర్టిఫికెట్సు మార్కులు త్వరగా వచ్చేటట్లు, marks రాకుండా కాలేజీలు ప్రారంభించకుండా వుండేటట్లు చూడవలసి వుంటుంది. ఈ సంవత్సరము ఇది glaring గా జరిగింది యూనివర్సిటీ notification చేస్తే దానికి extension ఇచ్చి results వచ్చే దానికి పరీక్ష అయిన దానికి gap తక్కువగా వుండేటట్లు చూడాలని కోరుతున్నాను.

(శ్రీ) వి. సుబ్బయ్య:— అధ్యక్షా, Examination Board కు యీ ఇబ్బందులో కాని results ని publish చేయడములో చాల delay జరుగుతోంది.

అన్నింటిలో కాదు కొన్ని cases లో delay avoid చేయవచ్చు. Age తక్కువ అయిన విద్యార్థికి age condone చేస్తూ సర్టిఫికెటు resnlts publish చేయడానికి ముందుగానే తెప్పించుకోవచ్చు. అన్ని results తో పాటు ఈ result ప్రకటించవచ్చు. అది note down చేసుకోవాలి. ఏ సెంటరులో అయినా malpractices జరిగితే దానికి మార్గము mal pratcices Board ని ముందుగానే set upచేయవచ్చు. Examination results publish చేయడానికి ముందు set up చేస్తున్నారు. 15,16 సంవత్సరాలు వయస్సు వున్న చిన్న పిల్లలు పేపరు పైన నంబరు వేయడానికి బదులు పొరపాటున పేరు వ్రాశారు అను కోండి. పేరు వ్రాసినందుకు apology తీసుకోడానికి with hold చేస్తున్నారు దానివల్ల ఆ results తరువాత వస్తుంది. దానివల్ల కాలేజీలో సీటు సంపాదించుకొనడము కష్టముగా వుంటున్నది, Examination Board ఇలాంటి చిన్న విషయాలలో అయినా results ని ఆపుదలచేయకుండా, withhold చేయకుండా వుండడానికి మంత్రిగారు డైరెక్షను ఇవ్వాలి. మంత్రిగారు వివరంగా స్టేటుమెంటు చేస్తామని అన్నారు. వివరముగా స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాను

Sri T. V. Raghavulu :—According to the scheme of S. S. L. C. Examination approved by Government, the examinations are to be commenced from the third week of March and the practice has been to start the examination round about 15th March every year. The results of the Examinations are to be announced by the first week of June. This year also the Examinations were originally scheduled to commence from 14–3–1967. But due to public agitation this year the work of schools was badly dislocated due to strikes in connection with the Steel Plant agitation etc. and due to General Elections, the Examinations were postponed to 3–4–1967 and they actually concluded on 12–4–1967. In view of the postponement, the results could be normally released only by the last week of June. But special efforts were made at every stage to despatch the scripts to the Examiners, obtain the marks from them, tabulate them soon and to release the results without delay to avoid hardship to students. It was with great difficulty that the results could announced on 16th and 17th June 1967 by which time marks were still due from certain Examiners. Instead of keeping all the results pending the results of the bulk of the candidates were released. At the time of originally publishing the results of the S. S. L. C. Examination, the results in respect of 95 centres had to be with held for want of marks. Subsequently marks were received in respect of some more schools and the results have been released and certificates despatched to the concerned schools. Results have to be struck in respect of 17 schools involving 572 S. S. L. C. students. In respect of 464 S. S. L. C. students who are private candidates, results have yet to be struck. The examiners concerned are being reminded telegraphically every alternate day for the marks. The results of another 33 candidates have been withheld for suspected malpractices and the matter is under investigation.

In respect of the higher secondary Examination (Andhra) the marks have since been received and the results have also been fina-

lised in all cases and the results have been communicated to the concerned schools. In the case of 78 students results have been withheld for suspected malpractices and the matter is under Investigation.

The Director of Technical Education, anticipating the late publication of the S. S. L. C., H. S. C. results has already fixed 10-7-1967 as the last date for receipt of applications for admission into Polytechnic schools in the State. As regards the Junior Polytechnic schools VIII class is the minimum qualification prescribed for admission. Hence no difficulty in seeking admission is apprehended. However, it is proposed to address the Registrars of the three Universities as well as the Principal, Regional Engineering College, Warangal, to consider the extension of time for the receipt of applications for admission to both technical and non-technical courses. Sir, in this connection. గౌరవ సభ్యులు శ్రీ సుబ్బయ్యగారు పరీక్ష లయిన వెంటనే results వచ్చే ముందే Malpractices Board ను ఎందుకు వేయకూడదు అన్నారు. అది వరకే Malpractices Board వుంది. Malpractice రెండురకాలుగా జరుగుతున్నాయి. పరీక్షలు జరుగుతున్నప్పుడు ఏదైనా లయటనుంచి Material తేవడంగానీ, ఒక పుస్తకం తేవడంగానీ, మరొకరిని చూచి వ్రాయడంగానీ, అది అంతాకూడా అక్కడికక్కడే detect చేస్తే అది ఒక రకమైన Malpractice అండి. అక్కడ detect అవకపోయినా. Answer scripts దిద్దేటప్పుడు internal evidenceను బట్టి అనుమానం వచ్చి Malpractice లో indulge అయివుంటాడు అనేటువంటి అనుమానంమీద withhold చేసే cases కొన్నుండి. ఈ రెండు రకాలైన Malpractices వుండటానికి అవకాశంవుంది. వాటిని సాధ్యమైనంత తొందరగా విచారణచేసి ఏ మాత్రం అవకాశం వున్నా — benefit of doubt పిల్లలకుయిస్తూ రిలీజు చేస్తాం తప్ప hardship cause చెయ్యాలనే ఉద్దేశ్యం గవర్నమెంటుకులేదు. Public Examinations పెట్టినప్పుడు అది సక్రమంగా సిర్వహించబడాలని ప్రభుత్వానికి వుంటుంది. అందులో పొరపాటు లేదు. కేవలం announce చెయ్యలేదు. late అయిపోయింది అన్నారు. ఏ ఏ కారణాలవల్ల పరీక్షలు పెట్టటం ఆలస్యం అయిందో తమకు మనవిచేశాను. Technical Courses కి applications రాకముందే last date అయిపోతోందనే భయాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు express చేశారు. దానికిగాను తగినటువంటి సలహాలు Director of Technical Education కు, తరువాత మూడు Universities Registrars కు, Principal, Warangal College కు అభ్యర్థనలు చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను. ఒకటి రెండు రోజులలోనే జరుగుతుందని వారికి నేను గట్టిగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా ! ఒక అంశంపైన చిన్న Clarification– Technical Courses కు applications పైము ఎక్కువ చెయ్యడానికి

కూడా ప్రయత్నం చేస్తాం అన్నారు అది మంచిదే. వందలకొలది విద్యార్థులకు ఈ technical Courses కు apply చెయ్యడానికి ప్రత్యేకమైన బాధ్యత వుంది. Tahsildar గారు nativity Certificate యివ్వడమో లేక M. L. A. nativity certificate యివ్వడమో అని వుందట. కనుక ఆ సందర్భంలో మంత్రిగారు orders వేసినట్లైతే బాగుంటుంది. Tahsildar procurement వల్ల వారికి అందుబాటులో లేరు. M. L. A. లము ఇక్కడ వున్నాం. పిల్లల తల్లిదండ్రులు చాలా బాధపడుతున్నారు. పై విషయాలు దృష్టిలో పెట్టుకొని సదుపాయాలు చెయ్యాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. గోవిందరావు :– కొంతమంది Students పొరపాటున వారి No. వెయ్యడానికిబదులు పేరు వ్రాసినందుకుగాను వారి results withhold చెయ్యడం జరిగింది. అది చాలా చిన్న విషయం. దానికికూడా వారు apology పంపిన తరువాతకూడా delay చెయ్యడం న్యాయంకాదు.

(శ్రీ టి. వి. రాఘవులు :– గౌరవ సభ్యులకు అనుభవం వుందో లేదోగాని కేవలం చిన్న వ్యవహారం University level లో missconduct committee అని ఒకటి వుంది. It is a Committee appointed under the Statue. ఆ Committee లో నేను 15 సం॥ లు పనిచెయ్యడం జరిగింది. సామాన్యంగా copy చేశారా, Malpractice పొనా కాదా ఆలోచించేటప్పుడు చాలా Judicious గా ఆలోచిస్తారు. అంకె వేయకుండా పేరు వ్రాశారని కాదు. పేరు వ్రాయడం కూడా malpractice పౌతుంది. అందుచేత identity తెలుస్తుంది. అయితే S. S. L. C. వరకు అటువంటి బాధ ఏమీలేదండి. అటువంటి పొరపాటువుంటే అంతమాత్రంచేత అది జరిగింది అంటే నేను ఒప్పుకోను. ఏదైనా particular case ఉంటే చెప్పండి. తప్పనిసరిగా examine చేస్తానండి.

(శ్రీ సి. వి. కె. రావు :– Tahsildar Certificate పైన సమాధానం యివ్వడానికివారు ready గా వున్నారండి.

(శ్రీ టి.వి. రాఘవులు:– Secretary గారిద్వారా instructions యిప్పించడానికి సిద్ధంగా వున్నానండి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :– Malpractice అంటే Copying. Guides కొనుక్కోమని చెపుతాము. Malpractice ఎప్పుడు బయటపడుతుంది అంటే– తప్పును రైటు వ్రాసినప్పుడుకదా ! కానీ గైడ్సులో తప్పులు వ్రాస్తున్నారు. అందరూ చదివింది వ్రాస్తే దాన్ని తప్పు అంటున్నారు. Teacher కు Subject తెలియకుండా యితో Subject చెప్పితే వాని notes వ్రాశాడని వ్రాస్తున్నారు. రెండూ తప్పు అవుతాయి కనుక copy పౌతుంది. అదికూడ కాస్త చూస్తారండి ?

(శ్రీ) టి. వి. రాఘవులు:—నాదగ్గర subjectwise కూడా వున్నాయండి. ఎంతమంది ఏ రకమైన malpractices ఏ ఏ subjects లో చేశారనేది వుంది. Teacher చెప్పిన Notes ను కంఠస్థం చేసి వ్రాస్తే వారు వ్రాసింది copy చేసింది అంటున్నారు. వీరు యదార్థంకూడా చెప్పారు. తప్పుచేసినప్పుడు దొరుకుతారని లెక్కల paper అనుకోండి. రెండు మూళ్ళు అయిదు అని వ్రాస్తే, నా ప్రక్కన వాడు copy చేసేవాడుకూడా యిది వ్రాస్తే దొరుకుతాడు. రెండుమూళ్ళు ఆరు అని వ్రాస్తే యిద్దరు రైటుచేస్తే ఫరవాలేదు. తెలుగులో, సైన్సులో, chemistry లో అదేవిధంగా subjectwise statistics వున్నాయండి. చిన్న పొరపాటుకు ఒక విద్యార్థి future ను debar చేసి పాడు చెయ్యాలనే ఉద్దేశం తో మాత్రం Malpractice Committee అట్లా చెయ్యదు. చాలా తొందరగా చేస్తారు. ఏ మాత్రం scope వున్నా—benefit of doubt వుంటే ఎంతో ఉదారంగా ఆలోచిస్తారు తప్ప కేవలం కక్ష, పగబట్టి చేస్తారని మాత్రం దయచేసి గౌరవసభ్యులు అనుకోవద్దని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, పగబట్టారని అనడంలేదు. చిక్కులు వుంటే ఖండించమని కోరుతున్నాను.

(శ్రీ) పి. సుబ్బయ్య:—కర్నూలు జిల్లా కంభం సెంటరులో దాదాపు 800 మంది విద్యార్థుల results withold చేశారు. Copying may be by individuals but not by centres by all the centres.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—సత్తెనపల్లి High School Notes లో తప్పువుంది. Teachers చెప్పిన దానిలో తప్పువుంది. వాళ్లకు దురుద్దేశ్యం వుందని చెప్పను. వాళ్ళ దురదృష్టం అని చెపుతున్నాను.

Sri T. V. Raghavulu:—If it is brought to my notice Sir, I will be prepared to get it examinded.

POINT OF ORDER

re :- Certain omissions in the Budget Estimates.

(శ్రీ) జి. లచ్చన్న:—అధ్యక్షా, debate ప్రారంభించే ముందు ఒక point of order తెస్తున్నాను. ఏమిటంటే Constitution లోని 202వ ఆర్టకల్ తమరు పరిశీలించితే "The Governor shall, in recpect of every financial year, cause to be laid before the House or Houses of Legislature of the State, a statement of estimated receipts and expenditure of the State for that year, in this part referred to as the 'annual financial statement.'' యిందులో వున్న విషయం యిది. ఆర్థిక మంత్రిగారు present చేసిన Budget లో Estimated figures యివ్వలేదు. కొవిన్యూ గురించి నూతనమైనటువంటి పన్నులు ఈ పద్ధతిలో వేస్తామని ఒక statement చేశారా? Stamp Duty Amendment Bill శాసన సభలో pass అయింది. Government assessment దానికి తక్కువ వుంది. Prohibition Amendment Act లో కూడా చెప్పు పన్నులు పెంచి ఆదాయం పెంచుకోవడానికి ఒక bill House లో ప్రవేశపెట్టవలసివుంది.

Select Committee కి కూడా refer అయింది. తమరు పరిశీలించినట్లైతే మన Budget ప్రతిపాదనలు land revenue మొత్తం ఇంత అని Budget లో land గా చూపించారు. 67–68 కి land revenue విషయంలో ఎలాంటి income చూపించబడలేదు. అందువల్ల అది incomplete అవుతుంది. మీకు యింకా ఏది వస్తుందో తెలియదు. మేము Estimates వేయలేదని తమరు పరిశీలిస్తే May's parliamentary practice లో clear గా చెప్పివున్నారు. The consideration of Finan-cial Statement for the year given by the Chancellor of Exchequer is the most important business of the Committee of Ways and Means. This statement familiarly known as the Budget is made when the Minister has completed the estimate of probable income and expenditure for the financial year and usually after some progress has been made in voting the grants for defence and other public services. In this Statement, the Chancellor of Exchequer conveys his views of the resources of the country and communicates his calculations of probable income and expenditure and declares whether the burdens upon the people are to be increased or diminished." ఇందులో మనవిచేసినటువంటిది ఏమిటంటే–ప్రభుత్వం ఏ ఏ పన్నులు ఏ విధంగా పెంచింది తమీయొక్క ఆదాయం పెంచుకోబోతున్నారో అనే picture స్పష్టంగా Financial Statement లో వుండాలి. అటువంటిది ఇప్పుడు Budget లో లేదు. ఈ సంబంధంలో ప్రభుత్వం ఏఏ వస్తువుల మీద ఎంతెంత డబ్బు రాబట్టుకుంటుందో అనేది పూర్తిగా చెప్పితే Budget ఔతుంది. కొంత భాగం చెప్పి కొంత భాగం విడిచిపెట్టి పూర్తిగా 16 కోట్ల చిల్లర ఉందని ఒక picture చూపించి, False picture మీద ఈ శాసనసభలో vote అనేది తీసుకోవడానికి ప్రయత్నం జరిగితే అది సరియైనది కాదు. Constitution లో చెప్పినదాని ప్రకారం, May's ప్రకారం అయితేనేమి రూల్సులోను కూడా చెప్పబడివుంది. దాని ప్రకారంగా full గా ప్రభుత్వం రాబట్టదలచుకొన్నటువంటి ఆదాయం మొత్తం చెప్పకుండా కొంత భాగం చెప్పి విడిచిపెట్టడం అది సంప్రదాయ విరుద్ధమని, Complete Budget కాదని నేను మనవి చేస్తున్నాను. Complete Budget కాదని దాని మీద చర్చకొనసాగించడం అంత సవ్యమైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— Anticipated revenue అక్కడ ఏమీ లేదుకదా. Revenue and expenditure State కు ఇప్పుడు Budget submit చేసినప్పుడు ఎంత వస్తుందో అనే ఒక్క విషయమే కదా ?

Sri T. Nagi Reddy :– The point is this Sir. There is very important aspect of what Mr. Lachanna has said.

Mr. Deputy Speaker :– Point of order ఎట్లావుంది. వారు చెప్పిన ప్రకారంగా the Government shall respect అని వుంది. దాని ప్రకారంగా Budget discussion కు వీలులేదని ఎట్లా ఔతుంది. అది చెప్పండి.

(శ్రీ) టి. నాగిరెడ్డి :— ఎట్లాగ అంటే సాధారణంగా బడ్జెట్టులు అన్ని, రూల్సును ఆధారంగా చేసుకొని, ప్రజంటుచేయడం జరుగుతుంది. అదిమే

పార్లమెంటరీ సాంప్రదాయంలో ఉన్నదని లచ్చన్నగారు కోట్ చేశారు. బడ్జెట్టు అనేది ఎస్టిమేటెడ్ రెవెన్యూ ఎస్టిమేటెడ్ ఎక్స్పెండిచర్ అనిఉన్నప్పుడే వాస్తవమైన బడ్జెట్టు అనిపించుకొంటుంది. అటువంటి budget picture ఈ Sessionకు యివ్వాలంటే యింతకు ముందు taxation proposals ప్రకారం వచ్చినటువంటి రెవిన్యూ, మనము వేయదలచుకొన్న taxation ప్రపోజల్సు ప్రకారం వచ్చేటటువంటి ఎస్టిమేటెడ్ ఆదాయాన్ని కూడా మనము కనీసము చూపించాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— చూపించకపోతే అది irregular budget ఎలా అవుతుంది ?

(శ్రీ) టి. నాగిరెడ్డి :—చూపించకపోతే irregular budget అవుతుంది. మనం శాసనాలు చేస్తున్నాము. లోటును పూడ్చడానికి Stamp Duty Bill తెస్తున్నాము. Land Revenue Bill తెస్తున్నాము. చెట్లమీద పన్నును పెంచుతున్నాం. కనీసం కొంత ఆదాయం వస్తుందని ఆశిస్తాము. ఈ సంవత్సరం, అంత రాకపోయినా ఇంతవస్తుందని, కొంత deficit ఉంటుంది కాబట్టి దానిని పూడ్చడానికి, మా ప్రపోజల్సు యివి అని ఉంటుంది. లేదా taxation లేదు. Deficit ను పూడ్చడంలేదు. అంటే అది కూడ ఒక రకమైన బడ్జెట్టు అనిపించుకొంటుంది. అధ్యక్షా ! All India Radio లో మంత్రిగారి బడ్జెట్టు ప్రసంగం మీద "నూతన పన్నుల ప్రపోజల్సు లేనటువంటి ఆంధ్ర బడ్జెట్టు" అని Radio వారు announce చేశారు. అతి బ్రహ్మాండమైన నేర్పరితనముతో చెప్పడం జరిగింది. ఇది బడ్జెట్టు ఎలా అనిపించుకొంటుంది ? Last year వేసిన పన్నుల ఆధారంగా ఇంత ఆదాయం వస్తుందని చెప్పుకోవచ్చుకదా ! ఆదాయం చూపక, ఖర్చు మాత్రమే చూపితే అది బడ్జెట్టు ఎలా అవుతుంది ? కనుకనే లోటును పూడ్చడానికి బడ్జెట్టులో మనం చేయవలసిన పన్నుల ప్రపోజల్సు విషయం చెప్పి, దాని ద్వారా వచ్చే estimated revenue ఇంత రావచ్చునని ఆశిస్తాము. ఒక వేళ ఆ deficit ను అలాగా ఉంచదలచుకొంటే—అదీ ఒక పద్ధతే. ఏ కేంద్రం దగ్గరనుంచో grants అడగదలచుకొన్నామని చెప్పవచ్చు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మీరు ప్రొసీజరు లోనికి పోతున్నారు. అది చూపించకపోతే out of order ఎలా అవుతుంది. ఆర్టికల్ 202 ప్రకారం ఎలాగ irregular ?

(శ్రీ) జి. లచ్చన్న :— మనం యిక్కడ full budget చర్చించడానికి ఉన్నాము కాని incomplete budget చర్చించడానికి లేము. పూర్తి బడ్జెట్టు మీదే చర్చ జరగాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఇది incomplete budget ఎలాగ అవుతుంది ?

(శ్రీ) జి. లచ్చన్న :— May's Parliamentary practice ప్రకారం, స్పష్టంగా బడ్జెట్టు అంటే యిలాగఉండాలని చెప్పబడింది. దాని ప్రకారం

ఉన్నదే బడ్జెట్టు అవుతుంది. ఎంత ఆదాయం వస్తుంది ఎంత ఖర్చు పెట్టదలచుకొన్నది స్పష్టంగా చెప్పాలని ఉన్నది. క్రొత్త పన్నులు ఏమి వేస్తున్నారో, దాని వలన ఎంత ఆదాయం రాబట్టదలచుకొన్నది, అంచనాలు యివ్వాలి. అలా యివ్వనప్పుడు అది incomplete budget అవుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— Incomplete మీద discussion చేయ కూడదని ఎక్కడ ఉన్నది?

(శ్రీ) జి. లచ్చన్న :— Article 202 లో.....

Mr. Deputy Speaker :— Let us not go into the merits of how to submit a budget. Article 202 says:

"The Governor shall, in respect of every financial year cause to be laid before the House or Houses of Legislature of the State, a statement of estimated receipts and expenditure....."

(శ్రీ) జి. లచ్చన్న :— Estimates అనేది statement లో ఉండాలి. అలా ఉన్నప్పుడు, మీకు గాని, సభా నాయకులకు గాని ఒక సందేహం కలుగ వచ్చు. ఇంకా బిల్లు ప్యాసు కాలేదు. కాబట్టి, ఎంత వస్తుందో ఎలా చెప్ప గలము అని. అదినిజమే. కాని లోన్సు విషయం ఉన్నది. ఇంకా మార్కెట్టు లోను ప్రకటన చేయలేదు; గత సంవత్సరం కావాలి అన్నది దొరకలేదు అని, ప్రభుత్వ యొక్క పరపతి పడిపోయిందని చెప్పారు. Small savings ద్వారా, Public loans ద్వారా 12 కోట్ల రూపాయలు వస్తుందని చెబుతున్నారు ఆది ఎలా వస్తుందని చెబుతున్నారు? ఒక విధంగా ఎస్టిమేటు వేసుకొని చెప్పారు, అలాగే Land Revenue, Stamp duty, Prohibition వల్ల వచ్చే ఆదాయానికి కూడ చూపించవలసి ఉంది. అది చూపించలేదు. కాబట్టి ఇది incomplete బడ్జెటు అవుతుంది. బడ్జెట్టులో అన్ని figures ఉండాలి. అన్ని figures లేనప్పుడు అది బడ్జెటే కాదు. అటువంటి దానిపై చర్చ ఎలాగ జరపడం అనేదే నా point.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— బడ్జెట్టులో ఆదాయాన్ని ఖర్చును చూపించాలి. Estimated receipts and estimated expenditure ను చూపిస్తారు. బడ్జటకి ఎక్స్‌ప్లనేషన్స్‌లో యిస్తున్నారు. అధ్యక్షా పేజీ 4— ఇంగ్లీషు copy చూడండి. Land Revenue ఉంది. 1965-66 అకౌంటు చేశారు. 1966-67 revised estimates యిచ్చారు. బడ్జెట్టు ఎస్టిమేట్సు 1967-68 కు blank చూపారు. ఈ విషయం బడ్జెట్టు తీసుకొంటే తెలుస్తుంది. ఇది unprecedented. ఇదివరలో ఏదో ఒక figure ఉండేది.

Mr. Deputy Speaker :— Does he therefore feel that it is an incomplete budget?

Sri G. Latchanna :— Sir, it is not a question of incomplete or complete budget. It is not at all a budget.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దీనిలో receipts చూపాలి, expenditure చూపాలి.....

Mr. Deputy Speaker :— Supposing there is a Sales Tax Act which has been passed and tax collected. If the figures are not shown.....

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది వేరు.

Mr. Deputy Speaker :—That is the point.....

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీరు tax వేసిన తరువాత ఎంత వసూలు చేస్తారో తెలుసు. Act ప్రకారం వసూలు చేస్తారు. ఇవీ ఖర్చులు చేస్తారు. బడ్జెట్టు మెమోరాండంలో income and expenditure యిస్తున్నారు. General demands లో ఖర్చులుమాత్రం ఇస్తున్నారు. Revenue expenditure చూచినప్పుడు capital expenditure ఉన్నది. Revenue expenditure కు ఏ ఆదాయాలు వస్తున్నాయి ? అది లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రెవెన్యూ కలెక్టు చేయడానికి ఏ ఆధారం లేనప్పుడు ఎట్లాగ ఊహించడం ? ఎలాగ యిస్తారు ?

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీరు చెప్పిన మాట యదార్థమే. ఒప్పుకొంటాను. బిల్లు తెచ్చారు, బిల్లు పాస్ కాలేదు. కానిదే ఎలాగ assess చేయడం అని అంటున్నారు మీరు. ఏ సంవత్సరం ఎంత వచ్చిందో ఉంది. అందుకే మీరు explanatory memorandum చూస్తే తెలుస్తుంది.

Mr. Deputy Speaker :—Budget estimates for 1967-68..

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు చూడకుండా అడిగితే ఎలాగ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీరు complete చేశారా ?

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు చూస్తేనేగాని నాది complete కాదు.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏముంది దానిలో.

Mr. Deputy Speaker :—Revenue Head blank అని వుంది.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎవరు చెప్పినా అదే చెబుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—1937-68 లో కదా మీరు చూడమంది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అదేకదండి మనం ఇప్పుడు చర్చ చేస్తున్నది. అది blank గా వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—1935-66 ; 66-67 ; 67-68 blank గా వుంది. అదేగా తమరు చెప్పింది.

(శ్రీ ఎ. మాధవరావు :— దానిలో Supreme Court తీర్పు వచ్చిన తరువాత వారు కొట్టివేసినటువంటిది. పాత acts revive అవుతాయని చెప్పారు. పాత acts revive అయినప్పటికి act ప్రకారం ఏ మొత్తం అయితే revenue వసూలు చేసే అధికారాలు వుంటాయి. అధికారం ఇప్పుడుకూడా వుందన్నమాట. Estimates వేసేటప్పుడు అధికారం ప్రకారం వచ్చే మొత్తం ఈ estimates లో చూపించి వుండాలి. అది చూపించకపోవడం తప్పు. Therefore it is an incomplete Budget. రెండు—కొత్త బిల్లు పెట్టాము అని చెప్పనంతవరకు పాత act repealing act వచ్చేవరకు—పాత acts repeal అయితే తప్ప అదివరకటి పాత Acts ప్రకారం ఏ మొత్తం అయితే realize కావాలో—that must be shown as amounts of realisation by the Government. That is not shown there.

(శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— పంచవర్ష ప్రణాళికలు వచ్చిన తరువాత ఈ బడ్జెటుకు యివ్వవలసిన విలువ యివ్వడం లేదని స్పష్టంగా కనపడుతోంది కొన్ని సందర్భాలలో. బడ్జెటుఅంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతవిలువ వుందో, ఎంత ప్రధానమైనదో అది అంతరించుతూ వచ్చింది. Executive responsibility before the legislature అనేటటువంటి principle ఇక్కడ involve అయింది, ప్రజల ప్రతినిధులు ఉండేటటువంటి ఈసభముందు ప్రతి సంగతి, ప్రజల దృష్టికి తీసుకువచ్చే మన ఆదాయం Estimated income ఇంత Estimated expenditure యింత అని చూపించ వలసిఉంది. అలాఅని Constitution లోవుంది. బ్రిటిష్ పార్లమెంటులో ప్రాక్టీసులో కూడా వుందని అనేక సందర్భాలలో రుజువు అయింది. కాబట్టి ఒక సందర్భంలో ఒక సంవత్సరం బడ్జెట్టును ప్రవేశపెట్టినప్పుడు మంత్రిగారు ఏదోఒక పొరపాటున—అంకెల పొరపాటుకాదు. ముఖ్యమైన ఆధాయ వనరులు గా వుండేటటువంటి land revenue విషయంలో కాకుండా tax విషయం blank వుంచారు, బడ్జెట్టుయొక్క complete స్వరూపం రానప్పుడు అది బడ్జెట్టు అనిపించుకోడానికి వీలులేదు. బడ్జెటుకు స్వరూపం రావాలంటే estimated income estimated expenditure వచ్చే సంవత్సరం గురించి సభకు, సభాద్వారా ప్రజలకు కూడా స్పష్టమైన అభిప్రాయం కల్పించవలసిన అవసరంవుంది. అలాంటి పరిస్థితులు ఈనాడులేవు. కాబట్టి It fails to take the shape and the name of the budget for the year అనేది స్పష్టమైన విషయం.

(శ్రీ పి. సుబ్బయ్య :— Annual financial statement అంటే an estimated expenditure and revenue with details. ఇప్పుడు 202 క్రింద estimated expenditure estimated revenue అది అందులో 202 క్రింద. 202 క్రిందనే మన rules కూడాను.రూల్సు క్రిందనే మన బడ్జెటుకూడాను. ఇప్పుడు మనం 202ను satisfy చేస్తున్నామాలేదా, 202ను చెయ్యకపోతే rules ను satisfy చెయ్యనట్లే. బడ్జెట్టు ప్రవేశ పెట్టడానికి భావిలులేదని మనం వించ వలసి వుంటుంది. ఇప్పుడు estimated revenue అనేది ఏదో చెప్పండి. మీరే చెప్పండి.

Mr. Deputy Speaker:—All the receipts that the Government have shown in the financial statement.

Sri P Subbiah:—What about the bills?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఆ బిల్లు Pass అయిన తరువాత include కాతుంది. amount ఎట్లా వేస్తారు.

(శ్రీ) పి. సుబ్బయ్య:—Particulars వుండాలి కదా! Ways and means చూపించాలి కదా

Mr. Deputy Speaker:—Particulars anticipated ఎట్లా వస్తాయి. Bills pas$_s$ కాకుండా.

(శ్రీ) పి. సుబ్బయ్య:—అందుకనీ వాళ్ళు చూపించలేదు అక్కడ. Estimated Revenue లో వాళ్ళు చూపించలేదు. Incom$_e$ కూడా లేదు. అట్లాలేనప్పుడు అది బడ్జెటు ఎట్లా అవుతుంది. Budget should contain a concise statement of an estimated expenditure and revenue. When it debars revenue and expenditure (only particular items, I mean) then, how can it be budget ? So, it does not satisfy the constitutional provision of Article 202 and then it contravenes the rules laid down by the Andhra Pradesh Assembly. There it is not a budge^t.

(శ్రీ) జి. లచ్చన్న:—కందులో మీరు స్పష్టంగా Estimated receipts and expenditure wize fo1 the year ఈ సంవత్సరంకు సంబంధించినంతవరకు ఏఏ పద్దులలో ఎంతెంత ఆదాయం రాబట్ట గలదో వేయబడాలి. అప్పుడు బడ్జెటు complete అవుతుంది. ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసంలోకూడా Page 10 లో స్పష్టంగా చెప్పివున్నారు. The year is expected to clos$_e$ with a cash balance of minus Rs: 16.39 crores without taking into account the additional receipts that are likely to be realised from fresh taxation measures which are being introduced during the current session of the Assembly. False picture ను శాసనసభముందు పెట్టాం అనివారి ఉపన్యాసంలో ఒప్పుకున్నారు. మొత్తం 16.39 నష్టంఅనే picture present చేసి square create చేసి account without taking into account అనివారి ఉపన్యాసంలో చెప్పారు.

Mr. Deputy Speaker: That account it is not given here.

Sri G. Lachanna:–That is why it is not a Budget. No argument is necessary and no evidence is necessary. The hon Chief Minister himself has agreed that he has not taken into account the receipts which are likely to arise. Without any argument or evidence it can be declared that it is not at all a budget.

Sri T. Nagi Reddy :—Always we see budget presentations and we take Parliament as one of our very important centres of democracy where proper budgets are presented. Every time a budget is presented we are informed that the deficit is so much — may be Rs. 16 cro-

res—additional income which we are expecting out of the new taxation proposals is going to be so much. You please go through Mr. Morarji Desai's budget speech either of today or of the previous Finance Ministers' statements in the Parliament wherein the totality of the picture at the end of the year is given to us so that we will be able to discuss the general taxation lines in the budget itself.

(Mr. SPEAKER IN THE CHAIR)

That is the general procedure, Sir, which should take into consideration. That is exactly the type of procedure which is envisaged in the May's Parliamentary Practice which says:—

"In his statement, the Chancellor of Exchequer developes his views of the resources of the country, communicates his calculation of probable income and expenditure and declares whether the burdens upon the people are to be increased or diminished."

"The House must be at liberty to consider the expenditure in relation to the burden of providing necessary revenue"

That means our budget when it declares that there is going to be so much of deficit, must be able to declare to the House that due to taxation proposals which we hope to bring before the House, we hope that we will be able to cover this deficit, the total expenditure whatever the expenditure might be, say Rs. 10 crores or 7 crores or might be fully. That proposal should be here for the House to discuss in toto the financial picture of the State. Otherwise it becomes incomplete financial picture. I want to know what the House is going to discuss in relation to the deficit that has now been presented by the hon. Chief Minister but for which no proposals have been added to here and the House is taken to be blind and that it has nothing to discuss about the deficit Even the May's Parliamentary Practice says "A financial statement should be complete in its picture so that the House discusses fully in general terms before the taxation Bills come for final discussion so that the picture as a whole is discussed. "Since the picture as a whole has not been given by the hon. Chief Minister in his financial statement, quite naturally, Sir, this is incomplete budget and incomplete budget cannot be discussed and if we discuss, it, it will be as incomplete as his statement.

(శ్రీ కె. గోవిందరావు:— ఇప్పుడు వేయవలసిన taxation proposals నుంచి మొత్తం వచ్చే ఆదాయం కాకుండా additional గా నేను యింకో విషయం చెప్పదలచుకున్నాను. Land Revenue ఈ సంవత్సరం ఈ ఫసలీలో వసూలు అయినటువంటిది ఎక్కడకూడా enter చేయలేదు. అసలు 1967-68 లో వసూలు అయినటువంటిది యే account లోకి వస్తుంది? అందులో ఎక్కడాలేదు. It is whole blank. అందుచేత నే ఈ Land revenue వసూలైన మొత్తాన్ని యిందులో వేయక పోవడం చాలా serious irregularity అని నేను అనుకుంటున్నాను. అందుచేత I add to what has been said by other members

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు తమరు budget speech 8th page లో చూడండి. Budget estimates for 1967-68 లో మీరు

వున్నదంటే "The budget estimate for 1967-68 provide for a total revenue of Rs. 171-66 Crores, as against the revised estimate of Rs. 177-43 crores" అని చెప్పారు ఇప్పుడు ఈ 177 దానికి అసలు లెక్క చెప్పలేదు. ఇప్పుడు 171 లో statement of revenue and expenditure on revenue account అని చెప్పారండి. ఇది ఈ explanatory memorandum లో introductory లో 19 వ. పేజీలో వున్నదండి. Table లో వున్నటువంటి revenue మొత్తం కూడారు. దాంట్లో estate duty అన్ని సంవత్సరాలు యిస్తూ వచ్చారు. Land revenue కు last year కూడా యిచ్చారు. 17 కోట్ల 42 లక్షలు యిచ్చారు. కాని యిక్కడ land revenue లో blank యిచ్చారు. దీంట్లో details లో 4th page లో explanation for variations కు సంబంధించి estimates are based on land revenue, item 9, ordinary revenue, sale proceeds... recoveries on account of survey and settlement, rents of Fisheries, Recoveries of over payments, Collection of payments for services rendered, miscellaneous, ordinary refunds వీటన్నింటికి కూడా ప్రతి సంవత్సరం, క్రిందటి సంవత్సరం figures లో 1965-66, 1966-67, 1967-68 వీటన్నింటికి figures యివ్వడం, totals యివ్వడం, gross total, net totals అన్ని కూడా యిచ్చారు. ఒకసారి 14 కోట్లు వచ్చింది. ఒకసారి 15 కోట్లు వచ్చింది. క్రిందటి సంవత్సరం 11 కోట్లు వచ్చింది revised estimate. ఈ సంవత్సరం వచ్చేటప్పటికి blank గా వుంది. అసలు figure లేనేలేదు. అయితే ఎప్పుడైతే blank అయినదో neturally అక్కడ కూడడానికి వచ్చేటప్పుడు blank గానే వుంటుంది. అందువల్ల land revenue వసూలు చేస్తూనే డబ్బు వుండగా ఆ 17 కోట్లు-క్రిందటి సంవత్సరం వచ్చిన account 16-17 కోట్లు- ఎంతో కొంత వస్తున్నది కదా-అది అంతా కూడా account కు కూడా రాకుండా-ఇక వేళ వారు యింకోమాటకూడ చెప్పవచ్చు. Supreme Court Judgment ప్రకారంగా ఈ సంవత్సరానికి మనం Collections చేయడంలేదు పాతవాటికూడా collect చేయడంలేదు అని చెప్పవచ్చు కాని పదిచేయరు land revenue మాత్రంచేయరు. కాని తక్కిన వాటిల్లో recoverirs of payments, fisheries అవి కూడా పోయేది మాత్రంలేదు కదా! అవివచ్చి తీరుతుంది కదా! మరి ఆ figures ను దీంట్లో వేయకుండా, మొత్తం figure లేకుండా, మొత్తం figure ఒక్కటిగా వున్నదని చెప్పి మీరు లెక్క యిస్తే యిది wrong గా వుంటుందో లేక right గా వుంటుందో ఈ receipts ను దృష్టికి తీసుకు వస్తున్నానండి తమరు ఒకసారి చూస్తేనయమండి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—చాలా time ఖర్చు పెట్టారండి. ఇది ఏదో incomplete budget అని, budget కాదు, చర్చించడానికి వీలులేదని. ఏమిటో incomplete నాకు అర్థం కావడంలేదు. ఇప్పుడు వాగిరెడ్డి గారు చెప్పినట్లు అసెంబ్లీ వారికి మనకు ఏమేమి ఎంత ఆదాయం ఎంతలోటు, లేక ఎంత ఖర్చు, పెట్టినాలోటు వుంటే ఎట్లా భర్తీచేసుకుంటారు, అనే ఒక full picture కావాలన్నారు. నిజమే. కాదని ఎవరు అనడంలేదు. నేను budget speech లోనే చెప్పాము last page లో చెప్పాను చూడండి. "A Bill for increasing the rates of stamp duties has already been introduced in the Assembly and my

colleague the Hon'ble Minister for Revenue has also announced the concessions that are proposed to be extended to small farmers in the scheme of new legislation on land revenue. A Bill is already under preparation on these lines and will be introduced shortly. It is expected that these measures will yield sufficient revenues this year to cover a major portion of the overall gap of Rs. 16.39 crores in the estimates." మనకు Supreme Court ద్వారా 2, 3 విధాలు వున్నవి కదా. ఏదైతే Collect చేసారో అది pay చేయాలని, adjust చేసుకోవాలని ఒకటి వున్నది. అదీగాక యిప్పుడు bill పెట్టాం. Bill పెట్టినప్పుడు దాని మీద discussion జరగాలి. దానికి shape రావాలి. యే shape వస్తుందో మనకు తెలియదు. అది శాసనసభ వారి యిష్టం. ఎంత revenue వస్తుందో, ఎట్లా వస్తుందో చూచుకోవలసిన అవసరం వుంటుంది. అందుకనే నేను సునవి చేసేది మీకు ఏమి చెప్పకుండా వుంటే మేము ఏమి చెప్పేవాళ్ళం, ఏమీ చెయ్యలేదయ్య యింత ఆదాయం, యింత ఖర్చు, యింత deficit అని చెప్పేవాళ్ళం ఇంత deficit వున్నది this is proposed to be Covered by additional legislation on of which is enhancement of stamp duty, and the other on the lines of the statement made by the hon. Revenue Minister, a Bill will be introduced shortly. ఆ Bill pass అయిన తరువాత తెలుస్తుంది. మళ్ళీ తరువాత revised estimatesవచ్చినప్పుడు మీకు picture తెలిసిపోతుంది. కాబట్టి దాంట్లో incomplete గాని, చర్చకు భంగంగా వున్నదని కాని, చర్చకు వీలు లేని విషయాలుగాని దీంట్లో లేవండి. మీరు ఈ time అంతా లచ్చన్న గారు తీసుకునే time లో ఖర్చు చేయాలండి.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఇప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్య గారు మనవి చేసారు. Page 4 లో explanatory Memorandum లో land revenue పద్దు క్రింద 1966-67 లో మనకు 11 కోట్ల 17 లక్షలు రూపాయలు వస్తే 1967-68 లో ఏమీ వేయలేదు. అసలు ఎంత వస్తుందని అంచనా. కనీసం minimum ఏదో మనకు వుండాలి కదా అని అడిగారు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—ఎంత వస్తుందో యిప్పుడు మేము చెప్పలేము. ఇప్పుడు bill introduce చేసాము retrospective effect గా. అసలు Supreme Court వారు తీర్పు యిచ్చిన తరువాత-ఇందాకా మాధవరావుగారు కూడా ఒక point raise చేసారు-వెనుక చట్టాలు వున్నాయని ప్రభుత్వం యొక్క అభిప్రాయం కదా దాని revenue ఎందుకు తీసుకోలేదని అది మీరు question చేస్తున్నారుకదా ? మనం Collection అన్ని stop చేస్తిమి. కాబట్టి యిది అన్నీ కొన్ని సమస్యలతో కూడుకున్నటువంటిని. Retrospective legislation దీనికి ముందు వుంది. యిప్పుడు దానికి నేను సమాధానం చెప్పేది-కొన్ని Concessions మనం యిప్పుడు యిస్తున్నాం, ఆ concessions యే shape తీసుకుంటాయో, ఎట్లా వస్తుందో కూడా మనం ఆలోచించాలి కదా ! previous Act అమలులో వున్నా దానికి వర్తించేటటువంటి సందర్భంవుంది. కాబట్టి నేమ మనవిచేసేది మీకు చెప్పాను we expect these sources of revenue from these things,

We have given an idea. మేము ఊరికే చెప్పలేదు. Stamp duty విషయం తెప్పినాం. Land revenue legislation విషయంలో కూడా ప్రభుత్వం యొక్క సంకల్పం మీ ముందు పెట్టినాం. కాబట్టి దాని వైన మీరు ఎంత ఆదాయం వస్తుందో majority of the gap cover చేసుకోవాలనేటటువంటి అభిప్రాయం కూడా చెప్పినాం. కాబట్టి అది incompleteness యే మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ముఖ్యమంత్రిగారు చెప్పినపుడు land revenue విషయంలో Act రాలేదు కనుక ఆ figures యివ్వలేదన్నారు. Adjustments, concessions వస్తే వీనివుతుందన్నారు. Fisheries rents క్రిందటి సంవత్సరము వసూలు చేశారు. అవి యీ Act వలన పోయాయా? ఆ విషయం యెందుకు యివ్వలేదు. Fisheries Act లో మార్పు రాలేదుకదా? సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటులో మార్పురాలేదు కదా? క్రిందటి సంవత్సరం వచ్చింది. ఈ సంవత్సరం యెందుకుగాను వేయలేదు. అంతా blank గా చూపించవలసిన అవసరమేమివచ్చింది.

శ్రీ జి. లచ్చన్న:— ముఖ్యమంత్రిగారు నా ఉపన్యాసంలో సెలవిచ్చారని చెప్పారు. Final అయితే revised stimates చూపిస్తాంకదా అంటున్నారు. Budget అంటే ఎలావుండాలో constitution లో ఒక విధంగా చెప్పింది. ఉపన్యాసంలో సలహాలు, పద్ధతులు, సూచనలు, సూత్రాలు చెపుతారు. కాని figurs విషయం చెప్పరు. అలాంటిfigures చూపించకుండా ఓటుచేసుమంటే ఎలా చేస్తాము. 1967-68 సం. నకు మేము వసూలుచేయడానికి వీలులేదు. Figures చూపించకుండా ఓటు చేయండంటే 1967-68 కి రెవిన్యూ కాతాకు సంబందించి నంతవరకు మేము వసూలు చేయమని శాసన సభకు చెప్పడం అవుతుందా? కాదా? ఈ విదంగా 1967-68 సం. నకు అంకెల విషయంలో అన్నీ సూచనలే. ఉపన్యాసంలో అది అవుతుందో కాదో, అలా చేయాలను కొంటున్నాము, యిలా చేయాలను కొంటున్నామన్నారు. ఆదంతాగాలికి వదలివేయవలసిందే. శాసన సభలోగాని పార్లమెంటులోగాని బడ్జెటు అనేది ఒక సంవత్సరానికి సంబందించినది. ప్రతి ఒక్కవిషయం స్పష్టంగా వుండాలి.

Sri K. Brahmananda Reddy:—The note is for expenditure, Sir The not for note [o Revene

Sri T Nagi Reddy:- There cannot be expenditure without revenue

శ్రీ జి. లచ్చన్న:— రెవిన్యూ లేకుండా expenditure కాదండి. రెవిన్యూ పరిస్థితిని చూసుకొని ఖర్చుకు వోటు యివ్వడానికి వీలుగా శాసనసభ ముందు లెక్కలు పెట్టబడినవి. రెవిన్యూ చూపించకుండా expenditure లెక్కలు యిస్తామంటే.....దాని సంగతి యే విధంగా allow చేస్తారో అది వేరే విషయం. ఇందులో privilege కూడా యిమిడి వుంది. మెజారిటీ వుందని, మీ రేమైనా అనుకొనండని, చెప్పినప్పటికీ వినకుండా యీ Land Revenue

తద్దినం తెచ్చుకొన్నారు. కోర్టులో కూడా యీ ప్రశ్నలన్నీ వస్తాయి. ఈ నష్టానికి సంజీవరెడ్డిగారో లేక బ్రహ్మానందరెడ్డిగారు బాధ్యులో చెప్పలేకుండా వున్నాను. ఆ రోజు Select Committee లో చెప్పాము. House లో చెప్పాము. తప్పని చెప్పినప్పటికీ, మెజారిటీ వుంది కదాఅని తొందరపడి pass చేయించుకొన్నారు. Supreme Court కు వెళ్ళడానికి డెబ్బై లక్షలు ఖర్చు చేశారో మీకే తెలియాలి. ఎన్ని చెప్పినప్పటికీ వినకుండా, అన్నీ అయిన తరువాత మీకు, ఎవరేమి చెప్పాలి? 67—68 సంవత్సరంవరకుగాను కొన్ని Land Revenue పద్దులు వసూలు చేశారాని, అవి ఎందుకుగాను చూపించ లేదని గోవింద రావుగారు అడిగారు, ఉద్యోగస్థులందరకు Set lement చేసిన fees వసూలు చేయాలని orders యిస్తున్నారు. ఇప్పటికీ కొంత వసూలైనది. ఆ విషయం కూడా చూపించకుండా యీ blank budget కు వోటు యివ్వమంటే యే విధంగా వోటు యివ్వాలో పరిశీలన చేయాలి, కనుక యిది మాత్రం Budget కాదని నా మనవి. Constitution లో చెప్పినట్లుగా Budget లేదు కాబట్టి దీనిని చర్చించుటకు వీలులేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— Fisheries rent సంగతి యేమీ చెప్పలేదండీ.

Mr. Speaker :—If I have understood the members correctly, I think the point of order raised is on the ground that since this Financial Statement which we call Budget is not in conformity with Article 202 of the Constitution this should not be allowed. Now, Article 202 says: The Governor shall in respect of every financial year cause to be laid before the House or Houses of Legislature of the Stata a Statement of estimate of receipts and expenditure ." Nobody can be positively certain about the exact income every year; it is only approximate income of the State. So far as this financial statement is concerned, on the day on which the Minister for Finance, i. e., the Chief Minister presented the Budget before the House–so far as Stamp Duty Bill was concerned, I do not know whether it was passed on that day or not–anyhow by the time it was prepared it was still on the anvil of this House. That is one thing. The second thing is–so far as the Land Revenue Bill is concerned, nobody knows in what stage it is now except the statement made by the Minister ior Revenue regarding the policy they intend laying down; he has not made a clear statement as to the lines on which they are going to introduce the Bill and it is not known whether the Government have taken a final decision in thai matter and that Bill is not going to come up before the House; it is only after the demands are passed, not during Budget Session. So it is not possible, unless they take a decision and unless actually the Bill is passed, to estimate the income under that particular head of land revenue So far as that is concerned, under these two heads they were not in a position at this stage to tell the House the approximate income.

Sri T. Nagi Reddy :—May I intervene, Sir. When the Finance Minister in Parliament makes a statement, even before passing of the

Bills, he gives an approximate figure as to how much he is expecting if they are passed.

Mr. Speaker : Supposing they are mentioned in the finacnial statement under these two heads. Will that be all right ?

Sri T. Nagi Reddy : It should not be mentioned in the financial statement. That is a different matter because the budget estimate figures are prepared only on the basis of the existing taxation. The point is without mentioning them in the budget estimates which are prepared, a statement is made as to how much is going to be the expected income out of the bill that they are going to propose.

Mr. Speaker : According to your contention, it comes to this. Supposing the Minister for finance had made mention of that fact in the financial statement saying that under these two heads they expect an income of Rs. 20 crores, would that have been all right ? On the other hand they would not have been justified in making a statement like that because unless they have a clear picture and idea of the income which they expect, there is no point in mentioning.

Sri T. Nagi Reddy : Unless a Bill is passed into an Act, unless the Government has got the legislative authority to go and collect, they cannot mention any figure. So far as the budget is concerned, that is correct. But there is another point-of course the Chief Minister has provided us with a loop-hole for him to pass through very easily-that is, most of the deficit will be covered-something like that he has given. But the point is when a particular Bill is coming up, say, for example the Stamp Duty Bill or the Land Revenue Bill-whatever it is-the general estimated figures is given-not that the Bill will be passed as they have put it before the House. But they would say : "If it were to be passed in such a manner this is what we expect to get and that is how I want to cover." That is generally done.

Mr. Speaker : It won't be proper at all for the Government. Before the Bill is passed either by this House or both the Houses, they will not be justified in making an estimate.

Sri T. Nagi Reddy : It is not a question of that. They say, i. e., the Finance Minister says : ' I am going to propose these Bills to cover this deficit. If as per my proposals these Bills were to be passed. this is the manner in which I want to cover the deficit-Stam Duty is going to glve Rs. 2 cxores, Land Revenue Rs.7 crores and the toddy Tappers Bill is going to give me another crore; yet there will bc a deficit still in existence which for the present I do not propose to cover." That is how any Fiuance makes a statement on the floor of the House-be it in Parliameni or otherwise. Of coursc he (the Chief Minister) made a generai statement I don't say that he has not given us any picture ; he has said that generally-he is going to cover the major portion of the deficit-i. e., by the Stamp Dutiy Bill and the Land Revenue Bill. To that extent it is so. But he ded not tell us as to how the Government can run away with a complte blank and yet ask us to discuss. I am referring to page 4 of the Explanatory Memorandum where in Ordinary Revenue is nil; Sale Proceeds of Waste Lands and Redemption of Land Tax is nil; Reco-

veries on account of Survey and Settlement Charges is nil ; Rents of fisheries is nil; Recoveries of over payments-nil; Collection of payments for services rendered-nil ; Miscellaneous-nil. All these cannot be nil. There must be some thing. We pass only Land Revenue Bill. We are not going to pass any Bill on Sale Proceeds of Waste Lands and Redemption of Land Tax ; we are not passing any new Bill on the Survey and Settlement Charges ; we are not going to pass any Bill on Rents of Fisheries. Are we taking up consideration the Recoveries of overpayments in this Legislature in the form of a Bill and pass it ? Therefore this Budget is not as it should be.

Mr. Speaker —Under those heads, they are not expecting any tangible income.

Sri T. Nagi Reddy :- Under Miscellaneous it is Rs. 162 lakhs; Collection of payments for services rendered is Rs. 65 lakhs. We cannot say it is not tangible income.

Mr. Speaker : But rents on fisheries - how much are you going to get ?

Sri T. Nagi Reddy :- It may be a few lakhs. All the same there are some bigger items.

Sri K. Brahamananda Reddy :- In the Budget Estimates - all these are brought under Miscelleneous - (k), (1) at page 58 of the Budget Estimates.

Sri T. Nagi Reddy :—How can it be brought under Miscellaneous - in which case the Legislature must be informed that these figures are kept blank. Miscellaneous has nothing to do with is to be show here. If the chief Minister is saying that, I would say that Miscellaneous Revenue is there in existence always in the past and this has nothing to do.

Mr Speaker :—In the Budget Estimates 1967-68 under the heading Miscellaneous there is an amount of Rs 39,00,01,000/ .

Sri T. Nagi Reddy :—That 'Miscellaneous' is in existance always every year. It is not a new item. The very fact that this whole item has benn cut off from the budget figures is itself an indication that we not been given the full estimates of the budget properly. At least let them tell us as to what are the amounts under 'Recoveries of over payments' and "Collection of payments for services rendered Within the land revenue items these are smaller item - why have they not been filled here. If the Land Revenue Bill were to come and if the amounts cannot be calculated, I can understand that particular item is kept black - whica is Rs. 15 crores last year; Rs. 12 crores in the previous year and kept blank for the persent. What about other items ? They cannot give blank in the budget explanatory memorandum and ask us to discuss

(శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, దీని మీద ఒక మాట చెప్పుతాను. ఇందులో ఏమిటి ఒక వద్దు pass కానిదే ఆ figures అక్కడ చెప్పుతారు. చెపుతే సమస్య కాదు. Budget అనేది ఏమిటంటే, ఏయే వద్దుల మీద

ఏవిధంగా ఎంతెంత మొత్తము రాబట్టదలచారో ఒక estimate figure చెప్పారు. ఆ estimate figure గురించి వారు అప్పుడే కొన్ని అంచనాలు వేసుకొన్నారు. వేసుకోకపోతే పరవాలేదు, వేసుకొన్నారు. తమకు కావాలంటె, ఇప్పుడు తమకు చెప్పిన దానికి వ్యతిరేకంగా ఇప్పుడు రాబోయే సంవత్సరానికి loans క్రింద 10 కోట్లు public market లో తెస్తాము, Small Savings క్రింద 2 కోట్లు తెచ్చుకొంటాము అని figures ఇచ్చినారు. వాగు speech లోనే announce చేశారు, loans క్రిందటి సారి రాలేదు అంటున్నారు. ఈ ఏడాది loans 10 కోట్లు market లోను, 2 కోట్లు Small Savings లోను తెచ్చుకొంటామని వారు ఒక అంచనా వేసుకున్నారు. ఆలాగె ఒక calculation ప్రతి దానికి ఉండాలి. అప్పుడే వారు కొన్ని proposals మనస్సులో పెట్టుకొన్నారు; వేటి మీద ఎంత రావాలో. కాని బడ్జెట్ లో ఆ figures చెప్పకుండానే ఉపన్యాసములో మేము చెప్పినాము అని చెప్పడం అనేది సరియైనది కాదు.

Mr. Speaker :—There is no point of order. I am ruling out the point of order raised and what has been done is perfectly in conformity with Article 202 of the Constitution.

Sri T. Nagi Reddy :—Sir what do you say about this, viz., can the Government give a blank paper in relation to the Revenue head ? The whole of the land revenue including the other revenues, they have given every year, but not this year.

Mr. Speaker :—It is covered under 'Miscellaneous', according to to Chief Minister.

Sri T. Nagi Reddy :—No, Sir, it cannot be. If that is the statement of the Chief Minister, I would like him to give the details of 'Miscellaneous' wherein these figures also come into existence.

Sir K. Brahamanada Reddy :—We will do that.

Sri T. Nagi Reddy :—Please do it tomorrow.

ANNUAL FINANCIAL STATEMENT [BUDGET] FOR 1967-68

GENERAL DISCUSSION

(శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఈ Budget, ఇప్పుడు point of order లో చర్చించబడిన విషయాలు చూస్తే, నేను 1948 నుంచి శాసన సభలో ఉన్నాను, కాని Budget presentation అనేది, నేను చూచినంతవరకు, నాకు తెలిసినంత వరకు, ఇటువంటి స్వరూపములో, ఇటువంటి భాషలో ఇదివరకూ ఎప్పుడూ జరగలేదు. ఇతర చోట్ల ఏవిధంగా జరిగిందో తెలియదు. మొత్తం మీద, ఇది సరియైనటువంటి బడ్జెట్ కాదు అని నేను స్పష్టంగా చెప్పుతున్నాను. స్పష్టంగా ఏ యే పద్దుల క్రింద ఏవిధంగా ఎంతెంత రాబట్టదలచారు అనేది ఆ figure చెప్పాలి శాసన సభకు. ఆ figure చెప్పకుండా, ఆలాగు చేయదలచుకొన్నాము ఈలాగు చేయదలచుకొన్నాము, ఎంత వస్తుందో చూస్తాము తరువాత మాట్లాడదాము అనేది Budget presentation అని అనిపించుతోంది అని,

with due respect to the chair, నేను చెప్పదలచుకొన్నాను. ముఖ్య మంత్రిగారు తెలియజేసినదాట్లో మనము అనేక నష్టాలలో ఉన్నాము. కష్టాలలో ఉన్నాము కాబట్టి ఎవరు కూడా ఏమీ అనుకుండా, మాకు కావలసిన ఖర్చు పెట్టడానికి అవకాశము కల్పించండి అనే ధోరణి కనిపిస్తున్నది. ఈ Supplementary Budget, Audit Report చూచినట్లయితే, ప్రభుత్వానికి ఎప్పుడూ ఒక ఆచారము అయిపోయినట్లు కనిపిస్తూంది, ఖర్చు పైకము కోరిన దానికంటె మితి మించిన సొమ్ము ఖర్చు పెట్టడం అనేది అలవాటు అయిపోయినది మాకు party majority ఉన్నది, Supplementary Budget తీసుకొని రావచ్చులే అనే ఉద్దేశంతో ఆ విధంగా చేస్తున్నట్లు కనిపిస్తూన్నది. క్రిందటి సంవత్సరం తమకు తెలుసును, 56 కోట్లు Supplementary Budget, మామూలుగా రాబోయే సంవత్సరంలో ఏ పద్దు క్రింద ఎంత ఖర్చు చూపిస్తున్నారో, ఆ సంఖ్యను దాటి పోకుండా జాగ్రత్త పడడం ప్రభుత్వము యొక్క కనీస ధర్మము. ఏదైనా అత్యవసరమైప్పుడు, తప్పని సరిగా ఎక్కువ ఖర్చు పెట్టవలసివచ్చినప్పుడు, అది Supplementary Budget ద్వారా శాసన సభ యొక్క ఆమోదాన్ని పొందడం కావచ్చు అంతేగాని ఏదో ఒక విధంగా ఇప్పుడు చెప్పుదాములే, తరువాత చూసుకోవచ్చు, మాకు సంఖ్యా బలము ఉన్నది గాబట్టి తరువాత pass చేయించుకోవచ్చు అనే ధోరణిలో ఇప్పుడు ఉన్న ప్రభుత్వము నడుస్తున్నది. ముఖ్యంగా గత సంవత్సరానికి సంబంధించినంతవరకు, ఈ ఒక్క Administration క్రిందనే, 10, 92, 635 రూపాయలు excess గా ఖర్చు పెట్టడం జరిగింది. Expenditure ఏమో 80 లక్షల రూపాయలు ఉంటె, సుమారుగా 11 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు పెట్టి ఉన్నారు.

అదేవిధంగా పరిశీలిస్తే public works లో expendeture sanction రు 23,56,00,000 లు ఉంటే exces రు. 9,60,96,000 లు—పవర్ శాంక్షన్ లేనిదే ఖర్చు పెట్టారు. Finance relef క్రింద కూడ అట్లాగే జరిగింది గాని finance పరిస్థితులమ బట్టి అది ఖర్చుపెట్టి యుండవచ్చును. ఇక allot చేసిన మొత్తాలు వినియోగించ కుండా ఉన్నాయంటే ప్రభుత్వం ఎలాంటి ఉదాసీనత వహిస్తోందో పరిశీలించ వచ్చును. ముఖ్యంగా బరిమెల డాం గురించి 1 కోటి 50 లక్షలు వేసుకొన్నా 50 లక్షలు ఖర్చు పెట్టకుండ ఉంచారు Power projects తక్కువ ఉన్నవని ఆందోళన పడుతున్న యీ సమయంలో allot చేసిన డబ్బు కూడ ఖర్చుపెట్టకపోతే ఎంత ఉదాసీనతతో అజాగ్రత్తతో ప్రవర్తిస్తున్నారో కనబడు తుంది. Resettlement of landless agricultural workers గురించి 61 లక్షలు ఖర్చు చేయడానికి శాంక్షను పొందారు గాని 52 లక్షలు మిగిల్చారు. మహమారు 10 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు. Extension of conceessions to all poor students విషయంలో 40 లక్షలు ప్రొవిజన్ చూపించి, 40 లక్షలూ సేవింగ్స్ చూపించారు. దమ్మిడి ఖర్చుచేయలేదు. Schemes for Multiplications and distribution improved paddy seeds గురించి చూస్తే 21 లక్షల 48 వేలు మిగిల్చారు. Land acquisition for house sites. పేద వారికి ఇళ్ల స్థలాల గురించి 30 లక్షలు శాంక్షన్ చేసుకొన్నా 15 లక్షల 24 వేలు మిగిల్చారు

ఖర్చు పెట్టలేదు. సాధారణంగా ఈ వేద జనానికి కావలసిన వసతుల గురించి ఆ విధంగా ఖర్చు పెట్టకుండా మిగిల్చి, వేరే వాటి క్రింద దుబారా చేసి, ఆ పద్దులకు సప్లిమెంటరీ బడ్జెట్టు తెచ్చి దానిని transfer చేసుకునే ఆచారం ప్రభుత్వంలో నాగిపోతోంది. ఖర్చు చెయదలకున్న మొత్తం నష్టంగా బడ్జెట్ ద్వారా శాసన సభ ముందు పెట్టకుండ, ఖర్చు చేస్తామని ఆమోదం పొందిన మొత్తాలు ఖర్చు చేయకుండ, కొన్ని చేయవలసిన దాని కంటే కూడ అదనంగా ఖర్చు చేసి, అధికారం చేతుల్లో ఉన్నది గదా అని యిష్టం వచ్చినట్లు చేసుకునే పద్ధతి నివారింప చేయవలసిన అవసరం ఉన్నది. Deficit గురించి మాట్లాడుతూ ఖర్చులు ఎక్కువగుతున్నవని, ఆదాయం తగ్గుతోంది అని అంటున్నారు. ఈ ఖర్చులకు ఎవరు బాధ్యులు? ఖర్చులు తగ్గించి క్లుప్తముగా పటుత్వముగా ప్రభుత్వ పరిపాలన సాగిద్దామనే ఆలోచనతో ప్రతిమారు కమిటీలు వేయడం ఆచారం అయిపోయినది. ఇదివరకు ఒక Administrative Reform Committee వేశారు; మళ్లీ మొన్న మొన్న ఒక Administrative Reform Committee వేశారు. ఈ కమిటీలో ప్రస్తుతం ఉన్న రెవిన్యూ మంత్రిగారు కూడ ఆనాడు సభ్యులుగా ఉండినారు. ఈ కమిటీ సిఫార్సులు పరిశీలిస్తే పూర్వం ఉన్న Administrative Reforms Committee సిఫార్సులు అమలు పెట్టనక్కరలేదని పై సిఫారసు. ఈ విధంగా అమలు పెట్టండి, ఆవిధంగా పెట్టండి అని కొన్ని సూచనలు చేశారు. మొత్తం డిపార్టుమెంట్సు అన్నీ సెక్రెటేరియట్ లెవెల్‌లో కలిపి సెక్రెటేరియట్ కూడ administrative branches గా scrutinary branches గా చేసుకోవాలని సూచనలు చేశారు. రెవిన్యూబోర్డు అనవసరమని ఎత్తివేయాలని ప్రస్తుతం ఉన్న రెవిన్యూ మినిస్టరు గారు అప్పుడు Reforms Committee లో మెంబరుగా ఉండి ఏకగ్రీవంగా పాస్ చేసి యున్నారు. వాటి మీద శాసన సభలో చర్చలు అయినవి. ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్ణయం లేదు. ఈ విధంగా కమిటీలు వేసుకొనటం జరుగుతోంది గాని ఏ కమిటీ సిఫార్సులూ అమలు పెట్టడం లేదు. కమిటీలు వేయడం అనేది ప్రజల ఆందోళనను, ప్రజల దృష్టికి మరల్చడానికి చేస్తున్న ప్రయత్నాలుగా కనబడుతున్నవి. ఈ అడ్మిని స్ట్రేటివ్ రిఫార్మన్ కమిటీ రిపోర్టుపైన యిదివరకే చర్చలుఅయినవి. అందులో వచ్చిన విమర్శలు, సలహాలు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రతి పక్షం వారు ఎప్పుడూ విమర్శ మాత్రమే చేస్తారని, ఖర్చులు తగ్గించాలంటారని, ప్రభుత్వ పక్షం నుంచి చెప్పడం అలవాటయినది. ఈ ప్రభుత్వానికి ప్రతిపక్షాల మీద విశ్వాసం ఉండి వారి యొక్క సలహా సంప్రదింపులు తప్పకుండ పరిశీలిస్తాము అంటే ఎంతైనా చెప్పవచ్చును. దానికి ప్రభుత్వం కాలాకు బిలరాలు అడిగితే confidential అని, చెప్పడానికి వీలు లేదని, మీకు తోచిన సలహాలు చెప్పండని అంటారు అది సరైనది కాదు. ముమారు 14 కార్పొరేషన్సు మనకు ఉన్నవి. వీటి Annual Reports సంపాదిద్దామని ప్రయత్నించాము—గత రెండు రోజుల నుంచి—సాధ్యం కాలేదు, ఖాదీ బోర్డు అని, లెదర్ బోర్డు అని యిటువంటివి ఉన్నవి. ఇంకా Industrial Finance Corporations నాలుగు ఉన్నవి. అవి ఇరుచుమించు ఒకటే రకమైనవని చెప్తారు.

Small Scale Industrial Developmeut Corporation అని, Industrial Ddvelopment Corporation అని, State Finance Corporation అని, Mining Corporation అని. —యివన్నీ పరిశ్రమల అభివృద్ధి చేయడానికి ఉద్దేశించ బడి అవి ప్రోత్సహించ డానికి ఉద్దేశించ బడిన సంస్థలు. ఇని వారి అనుకూల వర్గానికి పెట్టినందున ఎంతడబ్బు దుర్వినియోగం అవుతోందో వీటన్నిటిని సమీక్షించి ఒకే సంస్థగా తెచ్చి చేయడం మంచిది. — ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ వారు సెక్రటేరియట్ డిపార్ట్మెంట్స్, రెవిన్యూ బోర్డును దృష్టిలోపెట్టుకొని సమన్వయం చేయడం అవసరమని భావించి సిఫార్సులు చేసి యున్నారు; అదే విధంగా చేస్తారా? లేక యీ నాలుగు కార్పొరేషన్స పేరే పెట్టుకొని అందులో నాలాంటి వారికి ఎవరైనా—బాధపడుతున్నాడు అంటే— ఏ మెంబరు గారో లేక చైర్మన్ గారో యిచ్చి, అలవెన్సెస్, కార్లు, ప్రత్యేకంగా బంగళాలు యివన్నీ యిచ్చి— ఈ విధంగా చేసే అదనపు ఖర్చులు తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంచా? ఈ రోజున short notice question క్రింద చెప్పి యున్నారు. భూది బోర్డు గురించి ఎస్టిమేట్సు కమిటీ రిపోర్ట్సు శాసన సభ ముందుకు వచ్చింది. చీటీ లేకుండ, సంతకం లేకుండ, వ్యక్తులకు లక్షలకొలది రూపాయలు యివ్వడం—ప్రతిసన్లయి చేయండని, అది సన్లయి చేయండని, ఇది సన్లయి చేయండని యిచ్చి—అఖరుకు 1 కోటి రూపాయల చిల్లర వరకు రాబట్టుకోడానికి అవకాశం లేక write off పద్దుల క్రింద తీసేయడం— వీటికి ఎవరు భాద్యులు? ప్రభుత్వానికి చేతికి దొరికిన డబ్బు దుబారా ఖర్చులు చేసి డబ్బు అయిపోయిందని, డబ్బు యివ్వండి అని అడగటం ఏమి న్యాయం? ఇంతవరకు మూడు ప్రణాళికలు నడిపారు. ఇప్పుడు నాలుగవ ప్రణాళికలో ఉన్నాము. ఒక్కొక్క ప్రణాళిక లెక్కవేస్తే 620 కోట్లు! మొదట 710 కోట్లు అని వేశారు. స్టేటు గవర్నమెంటు లెక్కలు చూస్తే దగ్గర దగ్గర మొత్తం 8 వేల కోట్లు చిల్లరో ఎంతో ప్రణాళికల క్రింద ఖర్చు. ఈ ప్రణాళికల గురించి కోట్ల రూపాయలు అప్పులు చేసి, ఆ చేసిన అప్పులకు వడ్డీలు తీర్చడానికి కూడ శక్తిలేక వడ్డీలు తీర్చడానికి అప్పులు చేసే దౌర్భాగ్యస్థితి దేశాకి తెచ్చి పెట్టినా మేమే దేశాన్ని పరిపాలించడానికి అర్హులము అని చెప్పుకొనడానికి నైతికంగా హక్కుఉన్నదా అని అడుగుతున్నాను. కాంగ్రెసుపార్టీ ఏనాడో ఆ హక్కును పోగొట్టు కొన్నది. తిండి కొరత గురించి దైవికంగా ఏర్పడిన పరిస్థితులు—వర్షాలు లేక పోవడం వల్ల కలిగిన బాధలకు ప్రభుత్వం ఏ విధంగా బూచీ వడతామని చెప్పవచ్చును. కాని యీ అతివృష్టి అనావృష్టి పరిస్థితులు, ఒకచోట పంటలు ఉండటం, ఒకచోట లేక పోవడం—వీటిని సమన్వయం చేసి పండిన పంటనుంచి అందరికీ అందించే ఏర్పాటు చేస్తున్నారా? మనం ఎన్నికల తరువాత మార్చి సమావేశం అయినప్పుడు ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్ళివచ్చి ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంలో యీ టోన్సువద్దని వాదించానని మొత్తం రాష్ట్రం అంతా ఒకటే టోన్ ఉండాలని పట్టు పట్టానని, ఢిల్లీ వారు వప్పుకున్నారని క్రిందటి సమావేశంలో నివేదించారు. అటు అనంతపురం నుంచి యిటు ఇచ్చాపురం వరకు ఏ అవార్డ పదార్థాలు రవాణా చేసుకున్నా ఎలాంటి ఇబ్బంది

ఉండదు. అని చెప్పి శాసన సభ అయిన వెంటనే ఏ జోనుకు ఆ జోనే అని Food Zones మన రాష్ట్రంలో చిన్న చిన్నవి ఏర్పాటు చేసి check-posts పరిస్థితి ఎక్కువ చేశారు. ఈ నాడు ఆహార పదార్థాలు సరఫరా ప్రజలకు సరిగా లేకుండ ఉండటానికి check-posts వల్ల ప్రతి బాధకాలు కలుగు తున్నవా. లేదా, అత్మ పరిశీలన చేసుకుంటే తెలుస్తుంది. యీనాటి ధరల పెరుగుదలకు నూటికి కనీసం 40 వంతులు యీ check-posts కారణమని వీలు లేని నగ్న సత్యం, మీరు ఏలారీఅయిన పగలు నడిపించకపోవచ్చు. రాత్రులు లారీలు నడుస్తున్నాయి. వాటికి షెడ్యూల్డ్ రేట్స్ మాదిరి ముడుపు చెల్లించే వ్యవహారం చెక్ పోస్టులలో నడుస్తున్నది. ఇక కంట్రోలు లేని ఆహారపదార్థాల విషయం పరిశీలిస్తే పై రాష్ట్రాల నుండి తెప్పించుకొనే శనగపప్పు మొదలైన దినుసుల నుండి మన రాష్ట్రంలో పండే మొక్కజొన్న మొదలైన వాటి వరకు సెంట్రల్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీవారు కొంటున్నధర, అమ్ముతున్న ధర, వారు ఇస్తున్న పర్మిట్స్ ఈ పద్దతులు చూస్తుంటే చాలా ఘోరంగా వుంటున్నాయి. సాధారణంగా బియ్యం సంగతి పదేపదే చెబుతువున్నాము. కేవలం బియ్యమే కాక పేదవారికి కావలసిన చింతపండు, మిర్చి, శనగనూనె, కిరసనూనె—వీటి ధరలు హైదరాబాదులోకాని, జిల్లా ల్లో కాని ఎక్కడ చూసినా మండిపోతున్నాయి. రోజురోజుకు ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడుతున్నదంటే దానికి ఎవరు బాధ్యులు అని అడుగుతున్నాను. ప్రభుత్వానికి ప్రజలు సహకరించడం లేదు అంటున్నారు ఏవిధంగా సహకరించడం లేదు? మీరు పన్ను అడిగితే పన్ను ఎంత అడిగితే అంతా ఇచ్చారు. బుద్ధిదానం అన్నారు, బుద్రదానం అన్నారు, శ్రమదానం అన్నారు. ఏ పని కావాలన్నా కంట్రిబ్యూషన్ ఇవ్వాలంటారు. గత ఏడాది మాత్రం మంచినీటి నూతులకు మాత్రం కంట్రిబ్యూషన్ లేకుండా ఇచ్చారు. శ్మశానాలలో గొయ్యి తవ్వాలన్నా కంట్రిబ్యూషన్ ఇవ్వాలనే నిర్భంధం గల పల్లెటూర్లలో ప్రజలు సహకరించడంలేదు, ఇంకా సహకరించాలంటే పంచుకుతినడానికి సహకరించాలా లేక ప్రజల క్షేమం కొరకు సహకరించాలా అనేది ప్రభుత్వం గమనించాలి, పంచుకుతినడం అనేమాట కాస్త దురుసుగా విమర్శగా కన్పించవచ్చు. ఖాదీబోర్డు లెక్కలు చూసినా, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చర్యలు పరిశీలించినా మీరు బహిరంగంగా విచారణకు పూనుకొంటే పంచుకుతినడం అవునో కాదో రుజువు చేయడానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. మీరు ఎన్నో వర్క్‌షాప్స్ పెట్టించారు. లక్షల రూపాయలు ప్రతి వర్క్ షాపు కు ఖర్చు పెట్టారు. ఆ బిల్డింగులు పాడౌతున్నాయి. మిషినరి పోతున్నది. వాటికి దిక్కూ మొక్కూ లేదు. పబ్లిక్ ధనం దుర్వినియోగం అవుతున్నది. మీకు తెలియకుండా అవుతున్నదని మీరు చెప్పగలరేమో ఆత్మపరిశీలన చేసుకోవలసిందని మనవి చేస్తున్నాను.

ఇక, ఈనాడు ఆర్థిక దుర్భిక్షం వచ్చింది కాబట్టి 10 పర్సంట్ కట్ అంటూ పది, పన్నెండు సంవత్సరాల సర్వీసు వున్నవారిని, పగలు, రాత్రి కష్టించి పనిచేసే వారిని గుమస్తాలను బంట్రోతులను ఇంటికి పంపే ప్రయత్నం ఆవడానికి అవకాశాలు లేవని అనడం ప్రభుత్వానికి న్యాయం కాదు. అవకాశాలు వున్నాయి.

మనమందరం ఒక టేబుల్ వద్ద కూర్చుని ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలు, వివరాలు సంపూర్ణంగా మా ముందు పెడితే తప్పకుండా ప్రతిపక్షాలు సహకరించి వున్న ఇబ్బందులను నివారణ చేయటానికి సిద్ధంగా వున్నవని మనవి చేస్తున్నాను. రత్న సభాపతిగారి కాల్ ఎటెన్షన్‌కు యూనివర్శిటి గురించి చెబుతూ మీ జీతాలు తగ్గించుకొండి, లేకపోతే విద్యార్థుల జీతాలు పెంచి ఎడ్జస్ట్ చేసుకోండి అని చెప్పారు. ఈ రోజు అన్ని డిపార్టుమెంటులలో ఖర్చు తగ్గిస్తూ కాబినెట్ సంఖ్య పెంచవలసిన అవసరం ఎందుకు వచ్చిందో ప్రజలు అర్థం చేసుకోలేకుండా వున్నారు. సభానాయకులకు వ్యక్తిగతంగా రాజకీయాపరాలు వుంటే వుండవచ్చు. అవి ప్రైవేటుగా సర్దుబాటు చేసుకోవచ్చు. మంత్రులు ఎక్కువగా వుంటే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించారా? మంత్రి జీతం 700, 800 రూపాయలేకదా అనవచ్చు. గత సంవత్సరం టెలిఫోన్ బిల్స్‌కు 1 లక్ష 24 వేల రూపాయలు ఐనదని చెప్పారు అందులో ప్రైవేటు ఎంతో, పబ్లిక్ ఎంతో విడదీయలేమని చెప్పారు. ఆ టెలిఫోన్స్ ఎక్కడున్నాయో, ఎవరికో, రామయ్యగారికి, లచ్చన్నగారికి, బుచ్చన్నగారికి ఎల్లన్నగారికి అర్జంట్ కాల్ మినిస్టర్ గారి కాల్ అంటే నాలుగు రెట్లు అదనంగా పడుతూవుంటుంది. ఇవన్నీకూడా గవర్నమెంటు ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన కాల్స్ అని చెబితే దానికి దేవుడే సమాధానం చెప్పాలి. విచారిస్తే మాత్రం దానిలో ఎన్నో ప్రైవేటు కాల్స్ వుంటాయి. రెండు ఫోన్స్ పెట్టుకొని ఒకటి పర్శనల్ అని ఒకటి ఆఫీసు పర్పస్ అని వుంటే ఎవరికీ ఎలాటి అభ్యంతరం వుండదని మీకు మనవి చేస్తున్నాను. ఖర్చు తగ్గించుకోవాలన్నది అన్ని లెవల్స్‌లోనూ వుండాలి. పెద్ద పెద్ద ఉద్యోగులను తగ్గించారా అంటే ఒక్కటీ లెక్కలో లేదు. ఎంతసేపటికి బంట్రోతులే, గుమాస్తాలే కన్పిస్తున్నారు. డెఫిసిట్‌ను సర్దుబాటు చేసుకోడానికి అదనమైన పన్నులు వేయకుండా సర్దుబాటు చేసుకోడానికి సర్వవిధాల అవకాశం వుంది. ప్రభుత్వానికి రిజర్వేషన్స్ లేకుండా తమకున్న పరిస్థితులన్నీ పూర్తిగా స్పష్టంగా టేబుల్ మీద పెడితే ముఖాముఖి చర్చించుకొని సర్దుబాటు చేసుకోటానికి మేము సిద్ధంగావున్నాము. అదనంగా పన్నులువేసే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. రిట్రెంచ్‌మెంట్ లేకుండా, అదనంగా పన్నులు వేయకుండా గవర్నమెంటు చెప్పే లెక్క 171 కోట్లు, ఈ 171 కోట్లతో సంసారం సర్దుకోలేక ప్రణాళిక అనే పిచ్చిభ్రమ ఇంకా మనసులో వుండడం వల్ల జరుగుతున్న పద్ధతి ఇది. ప్రణాళిక అనే పిచ్చిభ్రమ అనే టప్పటికి రాహుపులు గారికి కొంచెం జ్ఞప్తి గగుర్పొడిచింది. వారు కదిలి పోతున్నారు. ప్రభుత్వం మూడు ప్రణాళికలు నడిపించింది. మూడు ప్రణాళికలు నడిపించి ఒక సమస్యను పరిష్కరించలేదు సరికదా ఇంకా అనేక సమస్యలను ఉత్పన్నం చేశారు. కేవలం సమస్యలను ఉత్పన్నం చేయటానికి ప్రణాళికలు పనికి వచ్చాయికాని సమస్యలను పరిష్కరించాము అవి చెప్పడానికి మూడు ప్రణాళికలో ఒక్కటి అయినా చూపించడానికి లేదు, ఈరోజు కూడా నాల్గవప్రణాళికమాట కాగితాల్లోనూ, ఉపన్యాసాల్లోనూ కన్పిస్తోంది కాని ఏ ఏడాది కా ఏడాది నార్మల్ ఎడ్మినిస్ట్రేషన్ నడవటానికే సంసారం సరిపోతున్నది. ప్రజలు కోరిన అప్పును యివ్వడం లేదంటున్నారు. ఎవరిస్తారు? తెచ్చిన అప్పుకు వడ్డీ కట్టడానికి మళ్లీ అప్పు చేసే మని

మీకి పిచ్చివాడు అప్పు ఇవ్వాలి కాని ఇంకెవ్వడూ ఇవ్వడు, తెచ్చిన అప్పులు వడ్డీ కట్టటానికి అప్పు తెస్తున్న గవర్నమెంటుకు అప్పు ఇచ్చారు కాదు అంటే అది అరణ్యరోదనం అవుతుంది. ఈనాడు మనకున్న అప్పులను ఎలా సర్దుబాటు చేసుకొని ఏ విధంగా సంసారం నడుపుకోవాలని ఆలోచించాలి కాని ప్రణాళిక ప్రణాళిక అని అపులులేని పాట పాడటంవల్ల ప్రయోజనం లేదు. అమలులో లేనిది వున్నదని ప్రజలను భ్రమ పెట్టటానికి స్టేట్‌లోనూ, కేంద్రంలోనూ ప్రణాళిక వుందని చెబుతున్నారు. బ్లాక్ అండ్ వైట్‌లో ప్రణాళికలేదు. ఏవో స్పిల్ ఓవర్ స్కీమ్ అంటారు, అసలు ప్రణాళికకు సరిపోయిన వ్యవహారంగా చూసుకొంటే ఇది ప్రణాళిక కాదని మనవిచేస్తున్నాను. లాండ్ రెవెన్యూ గురించి ఒక విషయం చెప్పారు. ఈప్రభుత్వం ఇటువంటి నికృష్టమైన పరిస్థితి వచ్చిందంటే భూమిశిస్తు మీద దురుసుతనంగా, దూరాలోచన లేకుండా, మెజారిటీమీద ఆధారపడి గంతులు వేసినందువల్ల వచ్చిన ప్రమాదం ఇది. ఇప్పటికైనా సర్దుబాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఈ రోజు పత్రికల్లో చూస్తున్నాము, మైసూరు గవర్నమెంటువారు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోడానికి ఏవిధంగా లాండ్ రెవెన్యూ లేకుండా చేయడానికి వీలుంటుందో పరిశీలిస్తామని శాసనసభలో అక్కడి రెవెన్యూ మినిష్టరుగారు ఇచ్చిన స్టేటుమెంటు సంగతి పత్రికల్లో వచ్చింది. అయినదని చెప్పారు. ఎన్నికల సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి, మైసూరు ముఖ్యమంత్రి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి land revenue ఎత్తి వేస్తామంటున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు కామ్‌రాజ్ నాడర్ కూడ land revenue అక్రమమైనది రద్దు చేయవలసిందని Statement యిచ్చారు మీరు ఏమి అంటారు అని పత్రికా విలేఖరులు ముఖ్యమంత్రిగారిని అడిగితే ఎన్నికలు అయిన తరువాత ఆలోచిస్తాము అన్నారు. భాషలో ఒప్పుకున్నారు అని అనడానికి ఆధారము ఏమిలేదు, దాని యొక్క తాత్పర్యం యిది. దానియొక్క ఆలోచన యిది. ఈనాడు దేశంలో ఉన్న భూమిశిస్తు అన్యాయమైనది, రద్దు చేయాలని ఆందోళన దేశంలో నలుమూలల ఉన్నది. కాంగ్రేసేతర ప్రభుత్వాలమాట విడిచి పెట్టండి. ఒరిస్సాలో స్వతంత్ర పార్టి నాయకత్వాన వచ్చిన మిశ్రమ ప్రభుత్వము, కేరళ కమ్యూనిస్టు పార్టి నాయకత్వాన వచ్చిన మిశ్రమ ప్రభుత్వం ఏమి చేస్తున్నదనేది ఈ ప్రభుత్వానికి లెక్కకు అవసరం లేకపోవచ్చు, దానిని తృణీకరించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తరాదిలో దక్షిణాదిలో ఉన్న మద్రాసు, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాలయొక్క పోలికలు మనకు అక్కర లేకపోయినా మన ప్రక్కనే ఉన్న మైసూరు కాంగ్రెసు ప్రభుత్వం చెప్పిన సిద్ధాంతం అయినా అంగీకరించకుండా, అందరు రద్దుచేస్తాము అంటే—రద్దు అయింది, ఈ ప్రభుత్వం తెచ్చి పెడతాము అంటున్నారు. అది మీకు ధర్మమా అని నేను అడుగుతున్నాను. అంతకరకు మరొకటి పరిచయమవకాలంలో ఉండదని మనవి చేస్తున్నాను. ఇది మరొక ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుందని నేను మనవిచేస్తున్నాను. ఇటువంటి అక్రమానికి పూనుకోవడం తప్పు. ప్రభుత్వం ఈ రోజున యుక్తియుక్తంగా సమాధానాలు చెపుతున్నారు. Supreme Court యొక్క statement లో ఆఖరు పేజీలో ఆ order తమరు చదివి చూడండి. ఆఖరు పేజీలో వారు స్పష్టంగా చెప్పారు. Having regard to the circumstances of this case, we think the proper

course is to direct the appellant (The Government of Andhra Pradesh) to set off the excess amount collected towards taxes payable for the subsequent year or years. స్పష్టంగా towards taxes payable for the subsequent year or years" అన్నారు. రాబోయే సంవత్సరాలకు చెల్లించవలసి ఉన్న శిస్తు క్రింద, అక్రమంగా ఈ చట్టం క్రింద వసూలు చేసిన డబ్బు set off చేయనలసిందని స్పష్టంగా Supreme Court order యిస్తే రెవెన్యూ మంత్రిగారు ఏదైర్యంతో ఏ విశ్వాసంతో, గుండె నిబ్బరంతో 1962 నుంచి దీనిని effect లోకి తీసుకువస్తాము, retrospective effect తో బిల్లులు pass చేసే అధికారం శాసనసభలకు ఉన్నాయి కాబట్టి 1962 నుంచి కూడ దీనిని అమలు అయ్యేటట్లుగా ఒక బిల్లు ప్రతిపాదిస్తాము అని చెప్పారో నాకు ఆశ్చర్యంగా ఉన్నది. రెండవది, రెవెన్యూ మంత్రిగారు స్పష్టంగా వారి వారి ఉపన్యాసంలో ఒప్పుకున్నారు. ఎందుకు ఈ బిల్లు క్రొత్తేశారో కారణాలు చెప్పారు. భూమి శిస్తును పెంచాలి అంటే Survey Settlement కావలసిన ధర్మం ఉన్నది. Resurvey, re-settlement వ్యవహారాలు ఏమి జరిపించకుండా అందాజ్‌గా ఆయకట్టులమీద ఆధారపడి minimum, maximum అనే conditions పెట్టి discriminate గా చేయడం తప్పు అని క్రొత్తేశారు అని ఒప్పుకుంటూనే మీరు పెట్టబోయే దానిలో ఏమి చెబుతున్నారు—1962 సంవత్సరానికి ఉన్న తరాలు యావత్తు మేము గుర్తిస్తాము. అవి యథావిధిగా అనుసరిస్తాము అని చెప్పి ఎంత శిస్తు పెంచుకొన్నా చెల్లిపోతుంది అనే భ్రమతో ఈ గవర్నమెంటు ఉన్నది. అవె తప్పు అని నేను ఈ రోజున గవర్నమెంటుకు warning యిస్తున్నాను. అది ఎప్పుడూ చెల్లదు. చెల్లించుకోలేరు. మళ్ళీ ఒక తప్పు చేయకండి. భూమిశిస్తు పెంచాలి అంటే resurvey, resettlement చేసితీరాలి. మొన్న ఒకటి resettlement, resurvey జరిపి ఉన్నారు. High Court తీర్పు యిచ్చిన వెంటనే ఎవరికి తెలియకుండా Special R. D. O. ను వేసుకొని, Special Tahasildar ను వేసి దొంగచాటుగా తెరచాటున ఎక్స్‌పార్టి resurvey, rersettlements చేసుకొని ఉన్నారు, దానిక్రింద 14 లక్షలు, 20 లక్షల రూపాయలు తగలబెట్టి ఉన్నారు. ఇదంతాకూడలుప్తం. ప్రజలకు సేవ చేయడానికి దీనిమీద తగలబెట్టి యిప్పుడు ఆ records అన్నీ మూలకు తోసి వేసారు. అసలు ఆ records చెల్లవు. ఎక్స్‌పార్టీగా పట్టాదారుకు notice యివ్వకుండా resettlement చేయడానికి ఈ ప్రభుత్వానికి, ఏ ప్రభుత్వానికి అధికారంలేదు అని మనవి చేస్తున్నాను. పట్టాదారుకు నోటీసు యివ్వాలి. యిచ్చి resettlement జరగాలి. లేపు ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి దానిఫలితం ఏమిటి? 50% అక్కడ 35% యిక్కడ ఇది discrimination కాదా? అయితే దానికి ఒక కారణం ఉన్నది. తెలంగాణా వారు యిడివరకు ఎక్కువ చెల్లిస్తున్నారు. ఆంధ్రకంటె వీరికి 50% ఎక్కువ భారం అవుతుంది. నిజమే కాని Additional Assessment Act వల్ల భువనగిరి వగైరా ఫంటి కొన్ని ప్రాంతాలలో అదివరకు 20 రూపాయలు చెల్లిస్తున్నవారు 14 రూపాయలకు దిగుబడి అయినారా లేదా? ఆ లెక్కలు పరిశీలించండి. Minimum, Maximum ఆయకట్టు; 50 ఎకరాలలోపు ఆయకట్టు వాళ్ళకు maximum 6 రూపాయలు single crop కు, double crop కు 9 రూపాయలు

యిచ్చినది. ఈయొక్క minimum, maximum పరతులక్రింద 20 రూపాయలకు దిగారు. ప్రభుత్వం పెట్టబోయే బిల్లువల్ల ఏమి అవుతుంది? 1962 వ సంవత్సరానికి వాళ్ళకు ఉండవలసిన శిస్తు వాళ్ళకు వేస్తారు. మళ్ళీపునరుద్ధరింప బడతారు. Promotion వచ్చేస్తుంది. ఆ promotion ప్రకారము 20 రూపాయలు యిచ్చుకోవాలి. 20 రూపాయలమీద 35 రూపాయలు అంటే వారు ఎక్కువ యిచ్చుకుంటున్నారా. తక్కువ యిచ్చుకుంటున్నారా? చాల discrepancics యిందులో ఉన్నాయి. అందువల్ల land revenue అనేది ఆలోచన నుండి విరమించుకోండి. అయితే ప్రభుత్వమునకు ఒక బాధ ఉన్నది. బాధకాదు. తద్దినం కావాలని కొని తెచ్చుకొన్నారు. అసలు ముందు ఈ ప్రభుత్వంలో వారిని తీసుకువెళ్ళి penalise చేయాలి. పట్టుబట్టి ఈ శిస్తు మేము వేసితీరేదే. మాకు అధికారం ఉన్నది అన్నారు. ఎంత మొరపెట్టుకున్నా, అసలు భూమి శిస్తు చట్టమే లేదయ్యా సవరణ ఎక్కడ వచ్చినది అంటే వినిపించుకోలేదు. Original చట్టంలేదయ్యా, దీనికి అమెండ్ మెంట్ ఏమిటి అంటే లెక్కలేదు. మాకు traditional చట్టమే చట్టం అన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడేరు, ఇష్టంవచ్చినట్లు ఉపన్యాసాలు చేశారు. ఎన్నిచేసినా ఆఖరికి ఒక రోజున న్యాయస్థానం రైతుకు ఒక హక్కు ఇచ్చినది. ప్రభుత్వం యివ్వడానికి నిరాకరించారు, తృణీకరించారు. మీరు తిరస్కరిస్తే న్యాయస్థానానికి వెళ్ళి రైతు ఒక హక్కు సంపాదించుకొన్నాడు దానిని మళ్ళీ యిప్పుడు మెజారిటీబలంవల్ల తృణీకరించి తిరిగి ఆయన నెత్తిమీద ఈ అదనమైన పన్ను తెచ్చిపెడతాము అంటే యిది సహించేదికాదు. బాగా ఆలోచించి మంత్రిగారు ఉపన్యాసం చెప్పారు. ప్రకాశంగారు 10 రూపాయల వారిని రక్షించాలని అన్నారు. నాకు యిది అర్ధరాత్రిపూట జ్ఞాపకానికి వచ్చినది. అందుకే 10 రూపాయల వారిని రక్షిస్తున్నాము అన్నారు. ఏ 10 రూపాయలు? మెట్ట పల్లం ఉంటే మెట్టకే, పల్లానికి కాదు. ప్రకాశంగారు ఎప్పుడు చెప్పారు? మన అందరికి తెలిసిన సత్యమే. 1955 లో వారు చెప్పారు. 1955 లో 10 రూపాయలు అని వారు చెపితే బసవరాజుగారు 1967 లోను 10 రూపాయలే అంటున్నారు. ఈ రోజు 10 రూపాయలలోనే రైతు ఉన్నాడని లెక్క చెపుతున్నారు బసవరాజుగారు. ఇది ఏ లెక్క? ఎవరిని మోసగించడానికి? ఈ రైతులు 40 లక్షల మంది ఉన్నారట. మెట్ట 10 రూపాయల లోపు రైతులు 40 లక్షల మందికి లాభిస్తుందని ఉపన్యాసం చెపితే లాభించి పోతుందా? ఎక్కడ ఉన్నారు 40 లక్షలమంది లెక్కచెప్పగలరా? Statement యివ్వగలరా? ఎందుకు యివన్నీ? వేదవాళ్ళను ఉద్ధరిస్తామని వేద వాళ్ళను పీక్కు తినడం. Prohibition Act ఉన్నది. ఒక తప్పుచేసి దిద్దుకోడానికి 10 తప్పులు చేశారు. కొండనాలిక కత్తిరించబోతే ఉన్న నాలిక ఊడిపోయిండి. ఇప్పుడు ప్రభుత్వం చేసిన ప్రొహిబిషన్ చట్టం అలాంటిది. మీరో అరాచకం నిరూపణ చేస్తాము అంటే ఆఖరికి గీతపనివాడు దొరికాడు. గీతపనివాడు లెక్కలు మీకు మనవిచేస్తున్నాను. ఒక తాడిచెట్టు సంవత్సరానికి రెండు మూడొందలు కల్లు యిస్తుంది. మరి ఆ సంవత్సరం వానికి రాదు. వానికి రాకపోతే యీతచెట్లకు పోవాలి. ఈతచెట్టు మూడునెలలవరకు కల్లుయిస్తుంది. ఈతచెట్టు

మూడునెలలు యి స్తే సంవత్సరంలో నాలుగు చెట్లు గీయాలి. ఒక మనిషి 10 చెట్లు ఒకమారు గీయగలుగుతాడు, $10 \times 4 = 40$ చెట్లు, చెట్టుకు 10 రూపాయలు వేస్తున్నారు. ఈతచెట్ల లెక్క మీకు మనవిచేస్తున్నాను. 40 చెట్ల మీద 400 రూపాయలు. ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం భూభాగమందుకు రూ. $2\frac{1}{2}$ యిచ్చుకోవాలి. అంటే 100 రూపాయలు భూభాగమందుకు యిచ్చుకోవాలి. $400 + 100 = 500$ రూపాయలు. నంబరు వేసినవాడికి రూ. $1\frac{1}{4}$ యిచ్చుకోవాలి. ఇవన్నీ లెక్క వేసుకుంటే 600 రూపాయలు ఒక మనిషికి ఖర్చు అవుతుంది. నిరాస్థిపరుడు, దిక్కులేనివాడు, దరిద్రుడు వాడిదగ్గర సంవత్సరానికి 600 రూపాయలు పుచ్చుకొని జుర్రుకొని తింటాము అంటే వీరికి ఏపాపం పట్టదు. ఇంతకంటె దుర్మార్గం మరొకటి ఉంటుందా? ఇది కడుపుమంటతో కూడిన వ్యవహారం. మాగ్జిమం లిమిట్ పెట్టాము, మాగ్జిమం అన్నాము కాని అంత వేస్తామా అంటే—ఎక్కడైనా సందుదొరికితే పన్ను వేయకుండా వదిలిన చరిత్ర మన ప్రభుత్వానికి ఎక్కడైనా వున్నదా? ఇటువంటి ప్రయత్నానికి మాత్రం దిగకండి. ఇపుడున్న సాధకబాధకాలు గురించి మేము మాట్లాడడానికి సిద్ధంగా వున్నాము అని చెబుతున్నాము. అనేక కమిటీలు వేశారు, ఇది కూడ ఒకటి ఎందుకు అని వారు అనవచ్చు. అదీ నిజమే. అనేక ఎక్స్‌పర్ట్స్ కమిటీలు వేశారు. వందన్నర కమిటీల పుస్తకాల ఖర్చులు దండుగ, వాటి సమావేశాలకు టి.ఎ.ల డబ్బులు దండగ కాని ఒక్కటి కూడ అమలులోకి రాలేదు. లాండ్ రెవిన్యూగాని, ప్రొహిబిషన్ అమెండుమెంటు బిల్లుగాని—ఇవన్నీ చాల సీరియస్ మాటర్స్. మేము సర్వవిధాలా ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా వున్నాము. కాని, రైతుల కోర్టుల ద్వారా సంపాదించుకున్న హక్కును భంగపరుస్తామంటే మాత్రం మేము సహించేది లేదు. ఏమైనాసరే—మేము అందులో పెరిష్ అయిపోవచ్చు, వారే గెలవవచ్చు. అది వేరు విషయం. మాకు మెజారిటీ బలం వుంది, ముందుకు సాగిపోతాము అని వారనుకుంటె అనుకోవచ్చు కాని చరిత్ర ఎప్పుడూ ఒకలాగే వుండదు. అది సాగదు, సాగనివ్వము అని మనని చేస్తున్నాను. పది సెంట్లు భూమి వున్న వారి నెత్తి మీద కూడ ఏదో వేస్తామంటే ఎట్లా వేస్తారు అన్యాయంగా? ఇది చాల అక్రమము. దీనిని సర్దుబాటు చేసుకోవలసి వుంటుందని మాత్రం మనవి చేస్తున్నాను. థరల గురించి ఒక విషయం మనవి చేస్తాను. ఈనాడు కేంద్రంలో మొరార్జీదేశాయిగారు నేను కాఫీ గింజల మీద పన్ను వేశాను కాని కాఫీ మీద వేయలేదు, కాఫీ ధర ఎందుకు పెరగాలి అన్నారు. ఆ పార్లమెంటులోనే తాష్కెంట్ సభలో ఒక సభ్యుడు ఎక్కడో పెరిగిందో లేదో కాని మన కాలేటీనులో పెరిగింది, తమరు వచ్చి పుచ్చుకుంటారా అని అడిగారు. దానికి సమాధానం లేదు. థరల పెరుగుదల విషయంలో ప్రభుత్వం ఒకటి గమనించాలి. ఒక వస్తువు మీద పన్ను వేస్తే మిగతావి పెరగకూడదు అనే వాదన తెస్తున్నారు, అది చాల అవసరమైన వాదన, అర్థం లేని వాదన అని మనవి చేస్తున్నాను. ఒక వస్తువు ధర పెంచినప్పుడు, మిగతా వస్తువులు అమ్ముకునే వారు వాటి ధరలు పెంచి అమ్మితేగాని, యీ

వస్తువు కొనలేరు. బజారులో బియ్యం ధర పెరిగినప్పుడు కూరగాయలమ్ముకునే వారు, కట్టెలమ్ముకునే వారు కూడ వాటిని ఎక్కువ ధరలకు అమ్మితేనేగాని, బియ్యం కొనుక్కోలేరు. కాబట్టి ఒక వస్తువు ధర పెరిగినప్పుడు తప్పనిసరిగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నేనిప్పుడే చెబుతున్నాను. ఎన్.జి.ఓ.ల నోటిసు మళ్లా మూడు మాసాలలో వస్తుంది. ధరలు పెరిగి పోతున్నాయి, వారికి వేరే గతి లేదు. ఒక అఫీషియల్ యియర్‌లో రెండుసార్లు పెంచామని మంత్రులే చెబుతున్నారు. 1966 ఏప్రిల్‌లో ఒకసారి పెంచారు 5 కోట్ల రూపాయల వరకు, 1956 జనవరిలో మళ్లా 5 కోట్ల రూపాయల వరకు — పెంచారు. ఒక్క సంవత్సరంలో రెండుసార్లు డి. ఏ యిప్పించిన కీర్తి, ఘనత మన ప్రభుత్వానికే వచ్చింది. మొదట యివ్వము అని చెప్పినా యివ్వక తప్పు లేదు, ధరలు పెరగడంవల్ల, విలేజి ఆఫీసర్స్ సంగతి కూడ అంతే. ఇక్కడ యివ్వడానికి వీలులేదు అంటూవుంటారు, శాసన సభలో యివ్వము అనడం. గదిలోకివెళ్లి యివ్వకతప్పకపోవడం జరుగుతుంది. పరిస్థితులు తీవ్రరూపం దాల్చి, విషరూపానికి వచ్చే వరకు వ్యవహారం సెటిల్ చేయడం వారి జాతకం లోలేదు. మర్యాదగా అడిగిన సమస్య తేల్చడం వారికి అలవాటు లేదు. పరిస్థితి తీవ్రరూపం రావాలి, అప్పుడు తరువ తేలాలి తప్ప ముందుగా ఒక సమస్య కూడ పరిష్కారం చేయలేదు. కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్ విషయం ఇందాక మనవి చేశాను. నాకు తెలిసినంతవరకు మొక్కజొన్నలు 56 రు. లకు డి.ఎం.సి. కే అమ్మాలని ఆర్డర్సు జారీ చేశారు. వారు మాత్రం బెంగాలుకు ఎంతధరకు ఎగుమతి చేసుకుంటున్నారో చెబుతారా? 180 రు. లకు ఎగుమతి చేసుకోవడం లేదా? గవర్నమెంటు చేసిది.—ఇది బ్లాకు మార్కెటు కాదా, సూపరు మార్కెటా? రైతుల దగ్గర క్వింటాల్ 56 రు. లకే కొంటున్నారు, రైతుల డి.ఎం.సి. కే అమ్మాలంటారు. ప్రభుత్వం మాత్రం వారి యిష్టం వచ్చిన వారికి పర్మిట్ యిస్తున్నారు. వారి విశ్వాసపాత్రునికో లేక నమ్మిన బంటుకో ఎక్స్‌పోర్టు చేసుకోమని పర్మిట్స్ యిస్తున్నారు. అతను 180 రు. లకు ఎక్స్‌పోర్టు చేసేది ఎవరిని ఉద్ధరించడానికి? ఈ విధంగా దేశంలో కంట్రోలు లేని వస్తువులు కూడ కంటికి కనబడకుండా చేసేస్తున్నారు మహానుభావులారా? మొన్న వారు ఒక మాటంటే మాగుండె బేజారెత్తింది. వారు మార్కెటులోకి వెళ్లదలచుకున్నాము అంటున్నారు ఆ ఊసు మాత్రం వద్దంటున్నాను. సెంటరులో ఎ.ఐ.సి.సి. లో ఉపన్యాసాలు వచ్చాయి, బాంకు డిపాజిట్స్ మిగిలిపోయాయి, చూచుకోమని, వారు మార్కెటులోకి వెడితే యిక యీ దేశములో ఎవరూ బ్రతకనక్కరలేదు. ఒక వస్తువు కూడ కంటికి కనబడదు, చేత కాని పనికి వెళ్లి జోక్యం పెట్టుకోవడం తప్పు అని మనవి చేస్తున్నాను. ధరలు పెరగడానికి యీ కంట్రోల్సు, పర్మిట్స్, లైసన్సులు ప్రధాన కారణాలు. ఇప్పుడు పంచదార తక్కువ అంటున్నారు. ఉత్పత్తి లెక్కల ప్రకారం తక్కువ; యీ లెక్కలు ఎవరు చెప్పాలి, గ్రామాలలో పండిన పంట లెక్కలు గ్రామకరణంగారు చెప్పాలి. ఆ కరణంగారు ఎంత ప్రాస్తే అంతే. అదే నిజమని మనం ఒప్పుకుంటామా? ఇండి కరువు వుందని ఎవరూ

8 బొగ్గులకంటే ఎక్కువ తినవద్దని స్టాట్యూటరీ రేషనింగు పెట్టారు కదా. 8 బొగ్గులకంటే ఎక్కువ తినకూడదనేది అనుసరించే మంత్రిగారు ఒక్కరున్నారా? నేను స్టాట్యూటరీ రేషనింగ్ పాపులోనే కొనుక్కున్న బియ్యం తింటున్నానని చెప్పగలిగిన మంత్రి ఒక్కరు వున్నారా? దేశాన్ని, మనలను మోసగించుకోవడం ఎందుకు? ఈనాడు దేశంలో బియ్యం దొరకడంలేదా? ధరవు కేవలం డబ్బు లేని దరిద్రుడికి. డబ్బు యిస్తే పంజాబు సన్నాలు, పులావు బియ్యం కూడ బస్తాలు, బస్తాలు సరఫరా కావడం లేదా? మనం డిన్నర్ పార్టీలకు తెచ్చుకొని తింటున్నాము కదా. ఇదంతా కృత్రిమంగా తప్పుడు చెక్కల మీద ఆధారపడి కృత్రిమంగా తయారు చేసిన ఒక ప్లానుమీద వచ్చిన దౌర్భాగ్యం యిది. ఈనాడు ధరలు నిలబడానికని కంట్రోల్సు అంటుంటే బ్లాక్ మార్కెటింగు, లంచాలు వచ్చి ధరలు ఎక్కువ అవుతున్నాయి. ఏ దేశంలో అయినా ధరల స్థిరత్వం వుండాలంటే పన్నుల విధానంలో స్థిరత్వం రావాలి. అంతేగాని, పన్నులలో స్థిరత్వం లేనంతకాలం—పన్నులు పెంచినంతకాలం మనలను పుట్టించిన దేవుడు వచ్చినా ధరలు నిలబడవు, నిలబడతాయంటే అది శుద్ధ మోసమైనమాట, ఆత్మవంచన అయిన మాట అని మనవిచేస్తున్నాను. అదెప్పటికి జరిగేది కాదు. పన్నుల పెరుగుదల ఇప్పుడు బ్రేకింగ్ పాయింటుకు వచ్చింది. ఇంకా సరసమాడి, చెలగాటమాడవద్దు. ఇది చాల ప్రమాదానికి దారి తీస్తుంది. పన్నులలో స్థిరత్వం వుంటే ధరలలో స్థిరత్వం వస్తుంది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఇరిగేషను గురించి చెప్పాలంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టు వుంది. దాని చరిత్ర — మొదట 95 కోట్ల రూపాయలతో పూర్తి అవుతుందన్నారు. ఇప్పుడు 152 కోట్లు అంటున్నారు. అది పూర్తి అయ్యేసరికి ఏ రెండువందల కోట్లో అంటారు. ఇది యిట్లా ఎందుకు వచ్చింది? ఈ 152 కోట్ల లెక్క తప్పా? కాదు, ధరలు పెరిగాయి, జీతాలు పెరిగాయి, భత్యాలు పెరిగాయి. అనుకున్న సైములో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేయకపోవడంవల్ల ఓవర్ హెడ్ ఛార్జస్, మెటీరియల్ ఛార్జస్, దుబారాలు కూడ పెరుగుతున్నాయి. ఇది రేట్ పేయర్స్ తప్పా? హీరాకుడ్ భక్రానంగల్ ప్రాజెక్టుల మాదిరిగా దీనిని నేషనల్ ప్రాజెక్టుగా డిక్లేర్ చేసి గవర్నమెంటు ఆఫ్ ఇండియా నాగార్జునసాగర్ ప్రాజెక్టును కట్టే పరిస్థితి సాధించుకోలేకపోవడం మన ప్రభుత్వం యొక్క చేతకానితనం. అది చేతకాని తనమని ఒప్పుకుంటే తప్పా, వారి ప్రిస్టీజికి లోటా? ఇది చేతకానితనం కాదా? ఇంతకంటె చేతకానితనం మరొకటి వుందా? నేషనల్ ప్రాజెక్టు అని చెబుతున్నారు, అప్పు యిస్తున్నారు అంటారు.. ప్లానుకు పైన అప్పుగా తెచ్చి కట్టుతున్నాము అంటారు. మరి దానికి వడ్డీయో? వడ్డీ గురించి ఒత్తిడి చేస్తున్నారు కదా? నేషనల్ ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి ఖర్చు, వెచ్చం మొత్తమంతా ఇండియా గవర్నమెంటు కాకా క్రింద జరగవలసిందేకాని వడ్డీగాని మరొకటి కాని మనం భరించడమనేది—ఇంతకంటె చేతకానితనం మరొకటి లేదు. ఇప్పటికే కాలాతీతం అయింది. వారు ప్రధాన మంత్రిగారి దృష్టికి తెచ్చారు. ఎడమ కాల్వకు ప్రారంభోత్సవం చేశారు.

చానికెంత ఖర్చయిందో వారికే తెలియాలి. ఆ కాలవ ప్రారంభించినతరువాత కాలవలోకి వచ్చిన నీరంతా ప్రాజెక్టులోకి తిరిగి పోయింది. ఆ షట్టర్సు క్రిందకు దిగమంటే దిగవు, పైకి పొమ్మంటే పోవు. ఎలక్షనుల ముందు ఎగువకాలవ నిర్మించాలంటే—రైతులంతా ఆశపడ్డారు. కాని, ఎగువ కాలవకు నిరు లేదు. పెట్టుబడిమాత్రం గాలిలో కలిసిపోయింది. తొందర తొందరగా చేస్తున్నందు వల్ల వస్తున్న నష్టాలు, దుబారాలు యివి. దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసిందని మనవి చేస్తున్నాను. వంశధార వుంది. వంద సంవత్సరాలకు క్రితం పెట్టింది ఆ వంశధార ప్రాజెక్టు సంగతి. బ్రౌన్ దొరగారు వంద ఏండ్లక్రిందట చెక్కలి, నరసన్నపేట మెట్ట ప్రాంతాలలోవున్న కరువు నివారణకు సింగిడి దగ్గర వంశధార ప్రాజెక్టు కట్టాలని, కాలవ నౌపడాను తీసుకువెళ్లాలని స్కీము తయారుచేశారు. స్వరాజ్యం రాకుముందు ప్రవేశించిన ఉద్యమాలు, సభలు జరిగాయి. స్వరాజ్యం వచ్చాక ప్రతి కాంగ్రెసు మంత్రికూడ వచ్చే సంవత్సరం వంశధార తప్పకుండా వస్తుంది అన్నారు. ఆఖరికి స్వర్గస్థులైన సత్యనారాయణ రాజుగారు, మన సంజీవయ్యగారు-వీరిద్దరూ అక్కడకువచ్చి పునాదిరాళ్లుకూడ వేశారు. పునాదిరాళ్లువేసి నేరెడు వద్దరిగ్యులేటర్ అన్నారు. గొట్టవద్ద రిజర్వాయరు అన్నారు, నేరెడువద్ద పునాదిరాయి వేశారు, తొమ్మిది లక్షలపైగా 12 లక్షలు వరకు ఖర్చులు చేశారు, 6"-8" మధ్య పునాది ఎత్తారు. 1962 ఎన్నికలు వచ్చాయి; వెళ్లిపోయాయి, పునాది రాళ్లుకావు, సమాధి రాళ్లుఅన్నారు మాజీ మంత్రిగారు. సబ్‌డివిజనల్ ఆఫీసర్లు ఉండడానికి కట్టిన ఇండ్లలో oeadworks లోను canalworks కూడా కుక్కలు, నక్కలు ఉంటున్నాయి. దీనికి డబ్బు కొరత వచ్చింది అన్నారు. నాకుతెలిసినంతవరకు—ఇది రెండు భాగాలు అన్నారు. Regulater first stage; రిజర్వాయరు రెండవస్టేజి అంటున్నారు. ఇది ధర్మమైన పనికాదు, అసలు ప్రాజెక్టు ప్రపోజలు పెట్టడమే చెక్కలి, నరసన్నపేట తాలూకాల కొరకు పెట్టారు. రిజర్వాయరు అయితే కాని అక్కడ సాగు కాదు, 25 వేల ఎకరాలు రిగ్యులేటరు వల్ల సాగు ఆవుతుంది అనుకుంటే పాత పట్నం తాలూకాలోని ప్రాంతాలకు సాగు ఆవుతుంది. అందుకు సంతోషం, పూర్తి చేయవలసిందే, డబ్బులేదని వాయిదా వేస్తున్నారు. డిల్లీ గవర్నమెంటులో famine releif works క్రింద కొంత కేటాయించారు. దీనిని famine relief work క్రింద ఎందుకు press చేయకూడదు? వారుఎంతో కొంత ఇస్తే మిగతాది lone క్రింద float చేసి రైతులనుంచి ఆవుపెట్టి ఇస్తామని చెబుతున్నారు. వంశధార కట్టాలనే సంకల్పమేఉంటే, డబ్బులేదనేది కారణమయితే, దానికి సంబందించి lonr float చేయడానికి సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను, డబ్బులేదనే కారణం వల్ల 12 కోట్ల స్కీమును రెండుభాగాలు చేసి రెండుకోట్లకు అమలుచేసి 10 కోట్లకు సంబందించి వెనుకకు నెట్టాలనే ప్రయత్నం అహోర సమస్య పరిష్కరించడానికి ప్రబలమైన ప్రతి బంధకం అవుతుందని మనవిచేస్తున్నాను. దీనికి ప్రయత్నం చేయాలి. పంచాయతీరాజ్ విషయంలోకూడా administrative reforms committee వారు సెక్రటేరియట్, రివెన్యూబోర్డు, డిపార్టుమెంటులు club చేయాలని చెప్పినట్లుగానే, చేయవలసివుంది. పంచాయతీ రాజ్‌లో

superfluoces గా ఒక ప్రక్కతాలూకా ఆఫీసు, మరొక ప్రక్క బ్లాక్ ఆఫీసు ఉంటున్నాయి, రెండూచేసేవి ఒకేరకమైన పనులు, వీటిని ఏర్పాటుచేయడం అవసరమని మనవిచేస్తున్నాను, ఏకం చేసి ప్రజలకు ఉపయోగం అయేట్లు చూడాలి, కాని వేరు వేరుగా ఉంచి పంచాయతీరాజ్‌ను politicalraj గా నడిపే పద్ధతి కట్టిపెట్టాలని మనవి చేస్తున్నాను, మరొక విషయం ఇప్పుడు జీపు ఖరీదు 20 వేలు అయిందనుకోండి. ప్రభుత్వం కొన్నప్పుడు 14-16 లేలు ఖరీదు ఉండేది, లెక్కలు తెప్పించండి. ఒక్కొక్కజీపుకు రిపేర్లు క్రింద సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతున్నదో తెలుస్తుంది. తక్కువలో తక్కువ పది వేలవరకు రిపేర్లుకు అవుతోంది. పెట్రోలు, maintenance ప్రక్కనే పెట్టండి, 14 వేలు ఖరీదు చేసే జీపుకు రిపేర్లు క్రింద సంవత్సరానికి 10 వేలు అవుతున్నది. దీనిని పరిశీలన చేయించండి, ఈ ఖర్చును క్లుప్తపరచడానికి అనేక మార్గాలున్నాయి. ఇక Backward classes గురించి ఒక్కమాట చెప్పాలి, ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంలో సాంఘిక సంక్షేమంగురించి ఎందుకు తొందరవచ్చింది అని ఉద్దేశపడ్డారో ఏమోకాని అసలు ప్రసంగమేలేదు. ఇంతవరకు జరుగుతున్న బడ్జెటు ఉపన్యాసములో ఇటువంటి సంఘటనజరగలేదు. ఈనాడు పాతపద్ధతిలో అలాట్‌మెంట్సు ఉన్నాయి. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకు అలాట్‌మెంటు తగ్గించారు, ఇది న్యాయం కాదని మనవి చేస్తున్నాను. Back ward classes list గురించి మన ముఖ్యమంత్రిగారు సంజీవరెడ్డిగారి time లో ఆర్థిక మంత్రిగా ఉన్నపుడు ఈ లిస్టులను రద్దు చేసారు. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత న్యాయం కాదని భావించారు. భావి చిత్రం జాబితా తయారు చేసారు. ఆ జాబితా తయారుచేసి రిజర్వేషన్లు మరల ఇచ్చాము అన్నారు. ఆ ప్రకారం 40 మంది విద్యార్థులు B. Sc., లను ఇంజనీరింగు కాలేజీలను వదలి transfer certificate తెచ్చుకుని మెడికల్ కాలేజీలలో జేరాగానే Units వల్ల హైకోర్టు తీర్పువల్ల మెడపట్టి గెంట బడ్డారు. తాత్కాలికమైన accommodation అయినా చూపించాలని అన్నీ చూపించలేదు. వారిని త్రిశంకు స్వర్గంలో పెట్టారు. రెండువిధాలుగా నాశనమైవారు. ఇటువంటి 49 మంది వెనుకబడ్డ తరగతుల పిల్లలు నాకు తెలుసు, సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్ళడానికి leave అడిగారు, Leave refuse చేసారు. సుప్రీం కోర్టులో special leave పొందడానికి ఎందుకు చర్యతీసుకోలేదో తెలియదు. ముఖ్యమంత్రిగారిని కలిస్తే ఒకకమిటీని వేస్తాం, social and edcuational backwardness ను పరిశీలన చేసి lists తయారుచేయలేదనే కదా అన్నది. ఒక కమిటీవేస్తే సరిపోదా అని ముఖ్యమంత్రిగారు అన్నారు. సరిపోదు అని నేను అనము, ఇది ఎప్పటికి జరుగుతుంది. ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ విధంగా వెనుకబడిన తరగతుల పిల్లలు బాధపడాలి, ఇందులో ఏదో కులతత్వం ఉండని అంటున్నారు. అది పొరపాటు, మోసము అని మనవి చేయాలి, కావాలని చేసే రాజకీయవత్తుయుక్తి. వెనుకబడిన తనం అనేది అనేక కులాలకు సంబంధించినది. నా కులం గొప్పది, నేను పరిపాలన చేయాలంటే కుల దురహంకారం అవుతుందికాని వారికి చదువు చెప్పించాలని అనడం కులతత్వమంటే అది రాజ

కీ గ కుయుక్తితో ఆడుతున్న కుతంత్రమని విమర్శ చేయవలసి ఉంది. ఈ రోజున సమాజం ఈ పాలసీలో లేదని ఎవరు చెప్పలేరు. యుగయుగాలుగా తర తరాలుగా చదువు నెరుగని వేదవాని బిడ్డను merit పై ఇతర వేదవాని పిల్లలతో పోటీ చేయాలంటే సాధ్యమయేది కాదు. చదువు సంధ్యలు కాని కుటుంబంలోని వేదవానికి ఎందుకు చదువు అని తృణీకరించి అణచడానికి వీలు వస్తుంది తప్ప మరేమీ కాదు. ఒక కమిటీని వేయవద్దును. నాకు అభ్యంతరం లేదు. సుప్రీం కోర్టుకు స్పెషల్ లీవ్‌కు వెళ్ళాలి. ఒక్కొసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ని పరిశీలించండి, అందులోని శివ క్లాజు ప్రకారం స్టేటు గవర్నమెంటు మీద ఇండియా గవర్నమెంటు మీద డైరక్టుగా ఒక obligation ఉంది. వారు ఆర్టికల్ 338 (3) క్రింద backward classes list ను ప్రకటించి తీరాలి అని మనవి చేస్తున్నాను. ఇపుడు తతంగం అంతా ఆర్టికల్ 340 క్రింద జరుగుతున్నది. ఆర్టికల్ 16 (4) లో social and educational back wardness అని నిర్వచనం ఉన్నప్పటికి ఆ list ను ప్రకటించాలని ఆర్టికల్ 338 (3) లో చెప్పారు. Other back ward classes గురించి కూడా, Back ward classes వారి చదువు సంధ్యలకు సాంఘిక అభివృద్ధికి దోహదం చేయాలనే సత్సంకల్పమే ఉంటే వెంటనే సుప్రీం కోర్టుకు వెళ్ళి అప్పీలు చేయాలని మనవి చేస్తున్నాను. Public Realtions ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు చూచుకోగలను. 11 మంది డిప్యూటీ డైరక్టర్లతోను ఇద్దరు జాయింటు డైరక్టర్లతోను పెద్ద establishment తో ఒక ministerial secretariat కు Public relations and Information పేరుతో create చేయడం ఆర్థిక దుర్భిక్షం అంటూన్న సమయంలో మంచిది కాదు. ఆ డిపార్టుమెంటు వేరుగా ఉండి సాధించే ఘనవిజయయాలు లేవు. అందువల్ల దానిని రద్దుచేయడం సర్వ విధాలా మంచిదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇండస్ట్రీస్‌ను గురించి, పోలీసులుగురించి ఒక మాట చెప్పాలని అనుకున్నాను. పోలీసుగురించి అక్కడక్కడ జరుగుతున్న చర్యలనుబట్టి ప్రభుత్వం దానికి యేదయినా చర్య జరపాలంటే జుడీషియలు యంక్వయిరీ వేస్తామని ఆనడం, అటువంటి పద్ధతి కాకుండా ప్రజలలో బాహాటంగా విచారణ జరిపించే పద్ధతి ఉండాలి అప్పుడే సరియైన న్యాయం జరుగుతుంది. డిపార్టుమెంటలు యెంక్వయిరీవల్ల న్యాయం జరగదనే విషయం మీద్వారా సభానాయకులకు ప్రతిపాదిస్తున్నాను. పరిశ్రమలకు సంబంధించినంతవరకు కారీ పరిశ్రమలను గురించి చాలా మాటలు విన్నాము. అనేక ప్రయత్నాలు జరిగాయి. ఆశాభంగాలు జరిగాయి. ఈ రోజున ఒకమాట మాత్రం యీ సందర్భంలో మనవి చేయాలి. ప్రభుత్వం యే ఒక్క పని చేసిన మొత్తం యీ రాష్ట్రంలో ఉన్నటువంటి 20 జిల్లాలకు సంబంధించి యే జిల్లాలో యీ పరిశ్రమలు నెలకొల్పు చేయాలని పరిశీలన చేసి ఉన్నాము రిపోర్టులున్నాయి అంటున్నారు. ప్రభుత్వం పెడుతున్న ఖర్చు ఒకచోట పెడుతున్నారు అన్ని జిల్లాలకు న్యాయం కలిగించేటట్లు చర్యతీసుకునే పద్ధతి యీ ప్రభుత్వంలో ఉండాలి. యే విధముగా అయితే కేంద్ర ప్రభుత్వంతో ఆనాథా ప్రాపితపడికైన ఉండాలని ముఖ్యమంత్రిగారు ఒక న్యాయమైన మాట అన్నారో అదే విధముగా యిక్కడ నేను డెవలప్‌మెంట్సుగాని యెంక్వయిరీలు నెలకొల్పు

ప్లాంటుగాని, పరిశ్రమలకు సంబంధించినంతవరకుగాని మీడియముగాని, మేజరుగాని మైనరుగాని, ప్రతి జిల్లాలో ఆ జిల్లాలోని జనాభా ప్రాతిపదిక మీద పెడుతున్న ఖర్చు అన్ని జిల్లాలకు అందుబాటులో ఉండేటట్లు చేసే కార్యక్రమం తీసుకోవాలి కాని యెక్కడో ఒక స్కీము వేసికొని అది రాష్ట్రం అంతటా దోహదం చేస్తున్నట్లుగా భావించటం, ప్రసంగించడంగాని న్యాయమైన వాదం కాదు. నేను చెప్పిన విషయాలను ప్రభుత్వం స్థూలంగా ఆచరణ యోగ్యమైన విషయాలను పరిశీలించి తగినటువంటి చర్యతీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు ప్రధానంగా పన్నులతోనూ రిప్రెంచిమెంటుతోనూ యిమిడి ఉన్నది. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెటు అని చెప్పడానికి సాహసిస్తున్నాను అయితే యిది ప్రజల బడ్జెటు అని చెప్పడం అంటే ప్రజలను మోసగించడం తప్ప వేరొకటి కాదు. అయితే యివ్వాళ బయట ప్రపంచంలో జరుగుతున్న వాస్తవిక పరిస్థితులను గాని రాజకీయ ఆర్థిక ఒనరులనుగాని యివన్నీ దృష్టిలో పెట్టుకుని తయారు చేసిన బడ్జెటూ అంటే కాదనిమాత్రం చెప్పక తప్పదు. అయితే యిదే సందర్భంలో యివ్వాళ బడ్జెటులో మన రాష్ట్రంలో ప్రధానంగా జరుగుతున్నటువంటి, మొన్నటివరకు తీవ్రమైన ఆందోళన చేస్తున్నటువంటి ప్రధాన సమస్యలనుకూడా బడ్జెటు ప్రసంగంలో యేమాత్రం ప్రస్తావించబడలేదు. ప్రధానంగా విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం గురించిగాని, తుత్తునాగం ఫ్యాక్టరీ విషయం గాని, ఉభయ గోదావరి జిల్లా ప్రజలకు ఉపకరించే గోదావరి బ్యారేజి సమస్య గురించిగాని యేమాత్రంకూడా బడ్జెటు ప్రసంగంలో ప్రస్తావించకపోవడం విచారకరమైన విషయం. దానివల్ల నిరాశ కలిగింది. ఇదే కాకుండా మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన సమస్య తీవ్రమైన సమస్య అధిక ధరల సమస్య. ఈ సమస్య మీద దేశంలో ఉన్నటువంటి సామాన్య ప్రజానీకం మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా కరువు కాటకాలకు గురి అవుతున్న సమస్యమీద ప్రభుత్వం యేమయినా చర్య తీసుకున్నారా అంటే యేమాత్రం తీసుకోలేదు. సుమారు 7-8 సంవత్సరాల క్రితంనుంచి ప్రజలకు దొరుకుతున్న ప్రతి వస్తువు ధరలు పెరిగిపోవడం ముఖ్యంగా బియ్యం, పంచదార, గోధుమ యిటువంటి వస్తువులమీద కంట్రోల్సు పెడితే కంట్రోలు రేటుకి సక్రమంగా రాష్ట్రంలో ప్రజానీకానికి అందిస్తున్నారా అంటే అందించడంలేదు సరికదా అందుబాటులో దొరుకుతున్నవాటిలో అవకతవకలను అరికట్టడానికి ప్రభుత్వం యేమాత్రం చర్యలు తీసుకోవడంలేదు. ప్రధానంగా ధరల సమస్య తీసుకున్నప్పుడు ఉదాహరణకు బియ్యం కిలో 72 పైసలని ప్రకటించారు. అలాగే పంచదార 1-50 అని ప్రకటించారు. ప్రకటించిన రేటుకు బయట మార్కెట్టులో ఉన్నటువంటి రేటుకు యేమయినా భ్రాంతన ఉన్నదా అంటే పంచదార నాలుగున్నర రూపాయలనుంచి 5 వరకు బెజవాడలో అమ్మినట్లు వేవర్లో ప్రకటించారు. ఇవన్నీ యెందుకు జరుగుతున్నాయంటే దేశంలో ఉన్నటువంటి బడా వ్యాపారస్థులు రాష్ట్రంలో ఉన్నటువంటి పట్టణాలలో ఉన్నటువంటి మిల్లు యజమానులు యధేచ్ఛగా స్వేచ్ఛను యిస్తూ బ్లాకు మార్కెట్టును అవినీతిని యేమాత్రం అరికట్టడానికి చర్యలు తీసుకోవడం లేదు.

అయితే యివ్వాళ ఒక ఉదాహరణ చెబుతున్నాను. నరసాపురంలో చిన్న చిన్న డిపోలలో పంచదార గురించిగాని బియ్యం గురించిగాని అక్కడ అడిగితే ఒక విషయం బయటపడింది. ప్రభుత్వం ప్రకటించిన ధరకు 72 పైసలకు మిల్లు యజమానులనుండి లభించేటట్లు చేస్తే తాముకూడా 72 పైసలకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నామని చిన్న వర్తకులు చెప్పడం జరిగింది. ఈ విషయం స్థానికంగా కలెక్టరు దృష్టికి తెచ్చాము. మిల్లు యజమానులు బాహాటంగా చిన్న వర్తకుల దగ్గరనుండి బస్తా ఒక్కంటికి 10 రూపాయలు, 15 రూపాయలు, 20 రూపాయలు అధికంగా రేటు పుచ్చుకుంటున్నారు. అటువంటప్పుడు చిన్న వ్యాపారస్థులు ప్రభుత్వం ప్రకటించిన ధరలకు యివ్వడానికి సావకాశం లేదు. ఈ సందర్భంలో పశ్చిమ బెంగాలులో అతివాద మంత్రివర్గం చేసిన పని గుర్తుకు తెస్తున్నాను. పెద్ద పెద్ద మిల్లు యజమానులను, ధాన్య వ్యాపారస్థులను, గోధుమ వ్యాపారస్థులను బ్లాకు మార్కెట్లు చేస్తున్నవారిని 25 మందిని ఒకేసారి అరెస్టు చేసి నిర్బంధించి వారిదగ్గర ఉన్న సరుకు స్వాధీనం చేసుకున్న సంఘటన నిన్న మొన్న పత్రికలో వచ్చింది. అటువంటి చర్య యెందుకు తీసుకోలేదు? దీనికి గత 20 సంవత్సరములుగా కాంగ్రెసు ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆర్థిక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు కారణమని స్పష్టంగా తెలుస్తున్నది. మిల్లు యజమానులకు ధైర్యంగా చెప్పలేరు. ఎన్నికలలో వసూళ్లు, స్కీములు సేవింగ్సులో వసూళ్లు పట్టణాలలో ఉన్న మిల్లు యజమానులదగ్గరనుండి, భూస్వాములనుండి కాంగ్రెసుపార్టీ చేస్తున్న తరువాత వారిమీద యాక్షను తీసుకుంటారనే ఆశ లేదు. ఆ విషయం 20 సంవత్సరాల పరిపాలనయొక్క అనుభవంలో తేటతెల్లం అవుతోంది. గ్రామాలలో చౌక డిపోలు లేవు. బియ్యం ధర పెరగకుండా ప్రత్యామ్నాయంగా పంటల సమయంలో భూస్వాములవద్ద వారికి నరిపడిన, వారి పాలేర్ల జీతాలకు సరిపడిన ధాన్యంమాత్రం ఉంది తక్కినది రైతులకు న్యాయమైన ధరలకు యిచ్చి సేకరించి స్టోరులో ఉంచుకోవాలి. అవసరమైన సబ్సిడీ అయినా యిచ్చి 60 పైసల రేటుకైనా చౌకడిపోలో అమ్మించాలి. గ్రామాలలో పట్టణాలలో ఈ డిపోలు పెట్టించాలి. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు యీ నాలుగు మాసాలలో సప్లయి చేస్తే కొంతవరకు దీనిని ఆదుకొనడానికి అవకాశం ఉంటుంది. దానికి ప్రత్యామ్నాయముగా వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇళ్ల స్థలాల సమస్య అది చిన్న విషయముగా వుండవచ్చు. స్వాతంత్ర్యము రాకముందు నుంచి ప్రతి మనిషికి వుండడానికి ఇల్లు, తినడానికి తిండి పట్టుకోడానికి బట్ట వుండాలని పదే పదే ఉపన్యాసాలు యిచ్చాము 20 సంవత్సరాల కాంగ్రెసు రాజ్యములో అనుభవములోచూస్తే గ్రామాలలోవున్న నిరుపేదలు, హరిజనులకు ఏమాత్రమైన అవకాశమువున్నదా ఇళ్ల స్థలాల విషయములో అంటే అవకాశములేదని చెప్పవచ్చు, చాల కొద్ది గ్రామాలలో ఆ అవకాశము వుందవేది స్పష్టమవుతోంది. నానియోజకవర్గములో 70, 80 గ్రామాలుంటే 4, 5 గ్రామాలకు మాత్రమే కొన్ని స్థలాలు కేటాయించారు. మిగిలినచోట్ల కేటాయించలేదు పరిశీలిస్తే 70 సంవత్సరాల నుంచి పోరంబోకులలోను, కాల్వగట్లపైన ఇళ్లు కట్టుకొని వుంటూవుంటే వారికి eviction orders ఇచ్చి తొలగించడమూ జరుగు

తున్నది. ఎన్నికలముందు కాంగ్రెసు అభ్యర్థుల ప్రోత్సాహములో స్థానిక అధికారులు గ్రామాలలో "ఇదిగో మీకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నాము" అని గొలుసులు వేసుకొని కొలవడము జరుగుతోంది. మా నియోజకవర్గములో చించినాడ, ఎలమంచిలి, వనుగులంక గ్రామాలలో నాతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి తన తరపునవున్న కొంతమంది అధికారుల సహకారముతో గొలుసులు తీసుకునివచ్చి కొలిచి స్థలాలు ఇస్తున్నాము అన్నారు 2,3 మాసాలలో ఎన్నికలు వస్తున్నవి అనగానే ఎలమంచిలి గ్రామానికి స్థానిక కాంగ్రెసువాదులు ముఖ్యమంత్రిగారిని ఆహ్వానించారు. అక్కడ హరిజన సంఘము పేరుతో సన్మానపత్రాలు చదివించి హరిజనవాడకు ముఖ్యమంత్రిగారిని తీసుకునివచ్చి సన్మానసభను ఏర్పాటుచేశారు. సన్మానానికి సంతోషించ వలసినదే అయితే సన్మానపత్రములో హరిజనులు ఒక విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకునివచ్చారు" అయ్యా, మేము 200 కుటుంబాలు సుమారు 70 సంవత్సరాల క్రితము ఈ పోరంబోకు భూములలో ఇళ్లు కట్టుకొన్నాము. దానికి ఎవరికి ఆభ్యంతరములేదు. పట్టాలకు ధరఖాస్తులు పెట్టుకొంటే అతీగతీలేదు అందుచేత వెంటనే పట్టాలు ఇప్పించాలని మెమోరాండం ఇస్తే వెంటనే వస్తాయని చెప్పారు ఎన్నికలు జరిగి 3 మాసాలు అయినది. అంతకుముందు 2 మాసాలు క్రితము ఇది చెప్పడము జరిగింది మొత్తము 5 మాసాలు అయినా ముఖ్యమంత్రిగారు ఎలమంచిలి వచ్చినపుడు ఏ stage లో కాగితాలువున్నవో అవ్వుతుకూడా అదే stage లో వున్నవని మనవిచేస్తున్నాను. ఎన్నికల ముందువున్న కాంగ్రెస్ మంత్రుల తాపత్రయము ఎన్నికల తరువాత ఏ మాత్రము వుండడములేదు.

చేనేత పారిశ్రామికులు మన రాష్ట్రములో సుమారు 25 లక్షల మంది వున్నారు. వ్యవసాయము తరువాత చేనేతవృత్తి చాల ప్రధానమైనది. ఈ వృత్తి ఆర్థికసంక్షోభములో పడిపోయింది. నూళ్ళకి 70,80 సొసైటీల వరకు మూలపడి పోయినవి. దివాలా తీసినవి. సొసైటీల సహకార సంఘాల ఆఫీసులు కాళాలు వేసుకొని ప్రత్యేక పరిస్థితిని ఎదుర్కొంటున్నది. దీనికి ఏమైన సత్వర చర్యలు తీసుకొన్నారా అంటే లేదు సరి కదా గోరుచుట్టు పైవోకటి పోటు అన్నట్లుగా మరింత నిరాశ కలిగే నిర్ణయాలు చేశారు. సుమారు 12,13 సంవత్సరాల క్రితము చేనేత పారిశ్రామికులకు మిల్లు బట్టతో పోటీకి తట్టుకొనడము సాధ్యము కాదనే కారణముతో rebate system పెట్టారు. మొదలు 3 శాతాలు రిబేటు వుంటే దానిని 10 పైసలకు తగ్గించారు. ఆ 10 పైసలు కూడా ఇవ్వకుండా నిర్ణయము చేశారు. 75 లక్షల వరకు బకాయివుంది. ఇక ముందు ఎట్టి పరిస్థితిలలోను ఇవ్వడము సాధ్యము కాదని చెప్పారు. మొన్న పత్రికలలో దీనికి కారణము వచ్చింది. రిబేటు ద్వారా అనవసరముగా దుబారా ఆవుతోందని చెబుతున్నారు. రిబేటు వల్ల చేనేత రంగములోనే దుబారా అవుతోందా? మొత్తము మన ప్రభుత్వములో వున్న అన్ని శాఖలలోను దుబారా చాల విపరీతముగావుంది. ఆ పరిస్థితి వస్తే మొత్తము ఆంధ్ర మంత్రి వర్గాన్నే రద్దు చేయవలసిన అవసరము వున్నది. రిబేటును రద్దు చేయకుండా చేనేత పారిశ్రామికులకు కాపాడడానికి ప్రభుత్వము సహకారము చేయాలని కోరుతున్నాను.

ఇక సబ్సిడీ. ఇది వరకు సొసైటీ సంఘాలకు 9% కి బ్యాంకులు అప్పు ఇస్తూంటే అందులో 4½% వడ్డీ సహకార సంఘాలు ఇచ్చుకొనడము మిగతా 4½% ప్రభుత్వము వారు సబ్సిడీగా బ్యాంకులకు ఇచ్చే వారు. ఆ సబ్సిడీ పద్ధతిని ఉపసంహరించు కొనడమువల్ల చేనేత పారిశ్రామికులు గతములో యిచ్చుకునే 4½% వడ్డీ కాకుండా మొత్తం 9% చొప్పున కట్టుకోవలసి వుంటుంది. ఈ నెల 29వ తేదీన చేనేత పారిశ్రామికులు రాష్ట్ర వ్యాప్తముగా పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సన్నాహము అవుతున్నారు. అటువంటిది కార్య రూపము దాల్చకుండానే రిబేటు లేదు అనేది ఉపసంహరించు కోవాలని, సబ్సిడీ లేదు అనే ఆర్డరు ఉపసంహరించు కోవాలని మనవి చేస్తున్నాను. ఇదే కనుక కొనసాగితే చేనేత పారిశ్రామికులు ఆకలి మరణాలతో ఆత్మహత్యలకు దిగే పరిస్థితి వుంటుంది. గత్యంతరము లేకనే ఆందోళన చేస్తున్నారు. మొత్తము మీద ఈ బడ్జెటు మన దేశములో వున్న పెద్ద పెద్ద భూస్వాములకు, పెట్టుబడి దారీ వర్గానికి ప్రతి నిధ్యము వహించిన బడ్జెటు అని చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

Sri M. Bootharaja Rao (Madakasira) :—Mr. Speaker, Sir, before I speak on budget, I have got a small representation to make about the nature of business that is being done in this House. Sir, I am a new-comer to this House. So, the representation that I am going to make may look strange, but some how the nature of business that is being done here looks strange to me. I am just making this representation so that it may be considered and necessary action taken. The matter which I wanted to represent is this : I find as a new-comer that in this House while some members never speak some members go on speaking — they do all the talking themselves — and in between these two categories, there are a few people like me who want to speak, but are not given sufficient time. The Speaker's bell rings and so we have to sit down. We are not given sufficient time, unless one is a Leader of the House or a Leader of the party; that seems to be the consideration. Others are not given sufficient time. I wanted to speak last time, but the Speaker's bell rung and I had to sit down. I wish to submit that we come here as peoples' representatives and so everyone of us should be given sufficient time to give expression to his views, irrespecsive of the fact whether one is a Leader of a Party or just an ordinary member and so on.

Speaking about me, Sir, I am peculiarly situated in this House. I represent the Services — not officially, but by reason of my having been a Government Servant. So, I really represent the Services.

Mr. Deputy Speaker :—For your information, generally, we allot 10 minutes for a speaker and normally we do not refuse anybody. If any Member desires that he should have a little longer time, the Speaker does give some more time. Usually, we do that, but as you are a new-comer, I might point out that the Party Leader generally gets more time, because he has to cover a wider field —

Sri M. Bootharaja Rao :—I find that a few people do the whole talking themselves.

Mr. Deputy Speaker :—If everybody were to be given sufficient time, I do not think: the alloted time of Budget will be enough to enable him to cover his view-points. You could have your own selection of points. Without covering all points, you could stress certain points which you feel are most important.

Sri M. Bootharaja Rao :—If I am to understand that I have to make a special request, I shall do so. but otherwise kindly consider. About myself, I want to say how and why I deserve some special consideration. I stand as a representative of the Services, on the one hand, and as a member of the most backwaad and depressed classes, on the other, and thirdly, as a member of the most backward area, i.e., Madakasera taluk of Ananthapur District. So, if democracy requires that these backward factors should be represented, I think, I should be given sufficient time in this House.

Now, coming to the Budget proper, I want to say that this Budget, as already described by many members, is not a peoples' budget, in view of the fact that it does not reflect the peoples' wishes. For your information, I wish to read from Chapter IV of the Constitution of India. It says "that the citizens, men and women equally have the right to an adequate means of livelihood. The State shall within the limits of its economic capacity and development make effective provision for securing the right to work, to education and to public assistance in case of unemployment, old age, sickness and disablement and in other cases of undeserved want. The State shall endeavour to secure by suitable legislation or economic organisation or any other way to all workers, agricultural, industural, or otherwise were work, a living wake and conditions of work ensuing a decent standard of life..... .. etc. etc." These are the Directive Principles of our Constitution, but the budget does not indicate what action the Government is going to take provide employment and food to everybody which are the basic needs of the people. We all know, Sir, and nobody can deny, what are the important requirements of the people. What the poor people want are the three basic necessities, namely, food, clothing and shelter. Unless and untill these three basic necessities are provided, Government have no right or justification for looking after other developmental activiites. I would suggest, Sir, to close all departments and to confine the Government's attention only to those departments which cater to the three basic needs, referred to by me, and if the Government pleads inability to find funds they should tax the rich. In the last interim budget itself, I pointed out that there is enough field for taxing the rich. Let the rich be taxed and let all the luxuries be taxed.

Then, you know the state of affairs about prohibition which is no prohibition at all. Prohibition which is no prohibition must be scrapped. If all these things are done, we can find enough money to to feed, clothe and house the people.

So, unless these things are done, I can't call this a people's budget. At the most, it is a jugglery of figures. It is not a budget at all; it is a budget which is imposed from above and not built up from below. A budget to be real in democracy should be built up from below.

I was referring last time to what is called "family planning" as not this family planning is generally understood but a sort of plan for every family. Such a plan was contemplated by the Government of India during the begining of the planning activities, but unfortunately the idea was given up and no attempt was made to prepare a plan for every house and on that basis to prepare a plan for a District and then the State and so on. So, I would suggest to the Government to try and see how it would took like. A plan for each family should be prepared and on the basis of that plan alone, the budget or the bigger plan should be prepared; otherwise, the budget will not be a peoples budget.

Then, unemployment is a problem which in terms of the Directive Principles of the Constitution of India is the paramount duty of the Government to remove. Unless employment is shown, how can people find money to feed themselves. So, first of all, the Government must aim at providing employment and then after employement is secured, they must try to reduce the level of prices. It is a horrible thing that almost every day the proces are going up and up and it is not know when these prices are going to come down. This, as you know, Sir, is due to may factors, including the cottage industry of preparation of counterfeit currency. Everywhere, outside this august House, people are freely talking that counterfeit currency is made a sort of cottage industry almost in every district. I do not know what the Government have done to check his malpractice which is contributing to the inflation. The rise in price are due to corruption–the greediness of the people–and something must be done to arrest this phenomenon and bring down the prices; otherwise the poor people are going to suffer.

Then, Sir, I was talking about backwardness. The backwardness which I am referring to is of two classes: one is backwardness of the area and the other backwardness of the community. I belong to both of them. Madakasera taluk is one of the most famine-stricken areas in the State. If you want to have a glimpse of what Bihar is, kindly go to Madakasera taluk and look at it. You will find something of Bihar there. Already, most of the people have migrated to other areas like Mysore and other places, because they are not able to find employment and feed themselves in that area. Added to this, there are what is called belt-area restrictions. I do not know why these belt-area restrictions have been imposed on the people. The result is that petty officials are harasing the people. While lorry loads of foodgrains are freely passing from our State into the Mysore State, people carrying petty head loads and cart loads of foodgrains for local consumtion are arrested, punished and harassed. Unless something is given as bribe, the persons are caught, as in the case of the prohibition offences. Small fellows are caught while big people are let off. This result in the staggering of movement of foodgrains. Naturally, in that area, where ragi is a staple food, we are not able to find ragi. Ragi costs Rs. 1.25 per kilo in a locality where ragi is grown as a staple food. As regards rice, there is no rice at all. Even wheat supply has been stopped and sugar is not availa-

ble and so much so people are suffering and actually starving. I have seen people eating horsegram for want of foodstuffs and all kinds of things. Last time also, I said this. If you want, you van verify them. There are large number of people who are eating only once a day or once in 2 days sometimes and that is because they are not able to find money and also foodgrains.

Coming to the backwardness of the community, Sir, I represent one of the most backward and depressed communities. I can't describe them. They are not only sharing the disabilities of other people but they have got other disabilities as well, social, economic, etc. What they want Is land, but no land is available. What they want is employment, but there is no employment. Added to that, there are social disabilities. Gandhiji fondly hoped that before long this untouchability will be removed, but untouchability is still surviving in different shapes and further more they have been subjected to political harassment especially on the eve of the elections. They were asked to vote for this man or that and if they did not do so they were harassed, made to drink and eat this or that thing. That is what is happening, Sir. Government have not done anything to remove all these disabilities of the people, especially, of the backward areas and the backward people. I am afraid, Sir, tdis will in course of time lead to large-scale dissatisfaction, discontent and conflagration.

About the administration, Sir, as an ex-member of the Services, I can say boldy without any fear of contradiction that within a few years all our administrative machinery is going to crumble down because the evil factors like corruption, ineffciency, laziness and added to that the the discontent among the Services due to rise in prices are all eating into the vitals of administration from prctically down upto the non-gazetted level. They are going to eat into the vitals at gazetted Officers, level as well. At this rate, our administration will crumble down. Nothing now is happening and nothing is being done without iilegal gratification. Added to this, Sir, political inteference also is eating into the vitals of administration. It is now the normal business of a M.L.A. or M.L.C. to go about and influence Officers and the Ministerial influence is too much. Every small things including the appointment or transfer of peons are being intefered with by the Ministers. There are certain M.L.As. who are bigger than ministers. They go on checking the Officers. As I am coming from the administration, I can say, at this rate, our whole administrarive machinery is going to crumble down.

Now, at this rate, without satisfying the people, without giving them the 3 basic needs, without a proper administration, without national character, without all these things, were are he marching. Now, I am remined of one thing. A friend of mine told me that during travel in a train he met some wesener who was coming from Hong Kong. They had some general discussion in the train and that gentleman told my friend "While all the contries in the world are marching progressively — some are marching at aeroplane speed and some are marching at bus speed — your country is marching backward and proceeding in a retrograde motion. At this rate, God only

knows where our country is marching. So, that is the observation made by a impartial gentleman of a foreign country. So, let us all ponder over these facts and try to do something and not simply speak about the small things which are not mentioned in the Budget which is not a budget for the people at all.

Thank you.

Mr. Deputy Speaker:— The House stands adjourned till 8-30 A. M. tomorrow.

The House then adjourned till Half-past-Eight of the Clock on Wednesday, the 28th June, 1967.